ఆంధ్రసచిత్రవారపత్రిక

16-02 ...
2-50



ఆహ్లాదకరమైన
అండమాన్ దీవులు

శ్రీముఖలింగేశ్వరుడు


గోగినేని ప్రసాద్ సమర్పించు
సాయికిరణ్ మూవీస్
SAIKIRAN MOVIES
ఖూని
మణివణ్ణన్ సూరపనేని భావన్నారాయణ ఇళయరాజా కె.సభాపతి



ఆధునికమైన
గాస్కెట్ విడుదల పద్ధతి ద్వారా
మెజెస్టిక్
భారత దేశపు 100% సురక్షిత
ప్రెషర్ కుక్కర్
అది మీ వంటచెఱుకును, డబ్బును మరియు సమయాన్ని ఆదా చేస్తుంది. ఆహారముయొక్క విటమిన్లు, రుచి మరియు సువాసనలనుకూడా ఉండేలా చేస్తుంది.
చుట్టు ఉంచిన వైర్‌స్టాండ్ మరియు సపరేటర్లతో అల్యూమినియం మరియు స్టేన్‌లెస్‌స్టీల్ కుక్కర్ మూడు లీటర్లనుండి 12.5 లీటర్లు గల ఎనిమిది సైజులలో లభిస్తుంది.
MAJESTIC
PRESSURE COOKER
G.R. System
మా ఇతర పేరెన్నికగల ఈలవేసే వంటింటి పరికరాలు తో.
IS 1660
19000
MAJESTIC
RICE-COOKER
IDLI-COOKER
Milk Boiler
రైస్ కుక్కర్
ఇడ్లీ కుక్కర్
మిల్క్ బాయిలర్
ప్రెషర్ పాన్
ఆంధ్ర ప్రదేశ్‌కు డిస్ట్రిబ్యూటర్లు
మహావీర్ ఎంటర్ ప్రైజెస్, కాంచన్‌జంగ కాంప్లెక్స్, కింగ్ కోఠి రోడ్, హైదరాబాద్-1
ఫోన్స్: 221198
34361

సీరియల్స్

ముఖచిత్రము జయప్రదతో వెలువడిన సంచికలో డాక్టర్ కె. రవీంద్రబాబుగారి శుశ్రుత నర్సింగ్ హోమ్ సిరియల్ చాల బాగుంది. వారము, వారము పత్రిక కొసము ఎదురు చూస్తున్నాము.

కె. వాసుదేవరావు, గణపవరము

★ ★ ★

జయప్రద ముఖచిత్రంతో వెలువడిన సంచిక చాల బాగుంది.

శుశ్రుత నర్సింగ్ హోమ్ సిరియల్ సూపర్ఫైన్. మిగతా సిరియల్స్ కూడ బాగానే ఉన్నాయి.

పి. మురళీధర్‌గౌడ్, మహబూబ్‌నగర్

చాలా బాగుంది

అనూరాధ ముఖచిత్రంతో వెలువడిన పత్రికలో "మమ్మీ! నేనేం పాపం చేసాను....?" అనే కథ చాలా బాగుంది. రచయిత్రి కృష్ణజకు మా ధన్యవాదాలు.

జి. జమున కుమారి, యోగీశ్వరరావు, ఇచ్ఛాపురం

కథలు


5,11, జూలై జయప్రద ముఖచిత్రంతో వెలువడిన ఆంధ్ర సచిత్ర వారపత్రికలో మన సమాజంలో అట్టడుగున వున్న వాళ్ళు ఎలాజీవిస్తున్నారో, వారి గురించి వ్రాసె రచయితలు, తాము వారి పట్ల ఎలా ప్రవర్తిస్తారో, "అసలు మనిషి" కథలో రచయిత శ్రీ కొచ్చెర్లకోట వెంకట సుబ్బారావు గారు చక్కగా వ్రాశారు.

జిట్టా రమణి, మోహన్, కడప

★ ★ ★

నటి అనూరాధ ముఖచిత్రం గల ఈ వారం పత్రిక 12–18 జూలై 85లో "మమ్మి, నేనేం పాపం చేశాను" కథ హృదయమును కదిలింప చేసనది. రచయిత్రి గారికి మా ధన్యవాదములు.

కొల్లుకూరి శ్యామలా వెంకటేశ్వరరావు, తాడెపల్లిగూడెం



న్యూఢిల్లీ లేఖ

ఈ వారం "న్యూఢిల్లీ లేఖ" శీర్షికలో డా. జయదుబాషి గారు "ఆధునికీకరణ ద్వారానే అభివృద్ధి సాధ్యమవుతుంది" అన్న వ్యాసంలో సాంకేతిక విజ్ఞానం గురించి బాగానే చెప్పారు,కాని తర తరాలుగా దోపిడి దార్ల చేతుల్లో నలిగిపోతున్న జనానికి, ఒక నూతన ప్రపంచాన్ని, నూతన విజ్ఞానాన్ని అందించాడు, కమ్యూనిజ స్థాపకుడు కామ్రేడ్ కారల్ మార్క్స్. అటువంటి మార్క్స్‌ను ఒప్పుకొను అన్న డా. జయదుబాషి గారు మరి ఎంతటి మేధావో, మేధావో నాకు అర్థం కావటం లేదు. ఇలాంటి వారిని "చరిత్ర" క్షమించదు. వీళ్ళ చరిత్ర అంతా పెంట గుమ్మలొకె.

బి. సింహాచలం, యూర్కెలా

★ ★ ★

శ్రీ జయదుబాషి గారి న్యూఢిల్లీ లేఖ కొసం నేను, నామిత్రులు ఎదురు చూస్తుంటాము.

నెహ్రూ కుటుంబీకులు మర్రి చెట్టుక్రింద (కొందరికి నీడ కల్పించ వచ్చు గాక కాని) మరో మొక్కని ఎదగ నీని చందాన–ఎలా దేశాన్ని భ్రష్టు పట్టించారో అప్పుడప్పుడు బాగా వివరిస్తున్నారు.

ఇంకాస్త వివరంగా తరచు ఈ మోసం వారు బట్టబయలు చేస్తారని ఆశిస్తూ.

యస్. పెంచల రెడ్డి, బుచ్చిరెడ్డిపాలెం □

ఆంధ్రసచిత్రవారపత్రిక

వ్యవస్థాపకులు :
దేశోద్ధారక కాశీనాధుని
నాగేశ్వరరావు పంతులుగారు

స్థాపితం : 1908

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు : (1938-1972)

శుక్రవారం : 16-22 ఆగస్టు, 1985
శ్రీ క్రోధన నామ సం. అధిక శ్రావణ. బ. అమావాశ్య.

సంపుటము 77 : సంచిక 50

సంపాదకుడు :
శివలెంక రాధాకృష్ణ

విడి ప్రతి వెల	రు. 2-50
పోస్టులో 6 నెలల చందా	రు. 71-50
పోస్టులో 12 నెలల చందా	రు. 143-00

ఆంధ్రపత్రిక కార్యాలయము,
గాంధీనగరం, విజయవాడ-520 003

విషయానుక్రమణిక

ముఖచిత్రం :
నటి రజని
(ఫోటో : ఏ. రవిచందర్)

కథలు :

సీరియల్ నవలలు:

వ్యాసాలు, శీర్షికలు :

ఆంధ్ర సచిత్ర వారపత్రిక

1985 దీపావళి కథల పోటీ

మొత్తం బహుమతులు రు. 6,600/-

ఎప్పటిమాదిరే ఈ సంవత్సరం కూడా దీపావళికి కథల పోటీ నిర్వహిస్తున్నాము. గత సంవత్సరంలాగే ఈసారి కూడా సంపాదకుని ఎన్నికలో ఉత్తమంగా వచ్చిన ఆరు కథలని ఆంధ్ర సచిత్ర వార పత్రిక దీపావళి సంచికలోనూ, ఆ తర్వాతి సంచికలోనూ ప్రచురిస్తాము. ఆటు తరువాత ఆ కథలపై **పాఠకుల బాలట్** నిర్వహిస్తాము.

ముగింపు తేది : 24 ఆగస్టు 1985

పోటీలో ఎన్నికైన ఆరు కథలకు ఒకొక్క దానికీ రు. 650 – చొప్పున బహుమతి లభిస్తుంది. ఆ తరువాత పాఠకుల బాలట్‌లో మొదటి, రెండవ, మూడవ స్థానాలలో వచ్చిన కథలకి వరుసగా రు. 700/–, రు. 600/–. రు. 500/–లు వంతున అదనపు బహుమతులు అందజేస్తాము. మిగతా మూడు కథలకీ ఒక్కొక్క దానికీ రు. 300/–లు చొప్పున ప్రత్యేక బహుమతిగా ఇస్తాము.

నిబంధనలు


1. కథా వస్తువు తెలుగువారి సామాజిక జీవితానికి సంబంధించినదై ఉండాలి.
2. కథ పన్నెండు అరఠావులకి మించి ఉండరాదు (అరఠావు అంటే ఎక్సర్‌సైజు పుస్తకం పేజీకి రెట్టింపు). కాగితానికి ఒక వైపే సిరాతో లేదా బాల్‌పెన్‌తో రాయాలి. కథ వ్రాతప్రతిపైన "1985 దీపావళి కథల పోటీకి" అని స్పష్టంగా రాయాలి.
3. అనువాదాలు, అనుసరణలు, కాపీ కథలు పంపరాదు. గతంలో ప్రచురింపబడిన, రేడియోలో ప్రసారం అయిన కథలని, ఇతర పత్రికల పరిశీలనలో ఉన్న వాటిని పంపకూడదు. ఈ మేరకి తమ కథల వ్రాత ప్రతులతో పాటు రచయిత(త్రు)లు హామీ రాసి సంతకం చేసి పంపాలి. హామీ పత్రంలేని రచనలు పరిశీలింపబడవు.
4. రచయిత(త్రు)లు కలం పేరు వాడినా తమ అసలు పేరు, పూర్తి చిరునామా స్పష్టంగా రాయాలి.
5. సంపాదకుని ఎన్నికలో బహుమతి పొందిన ఆరు కథలని ఆయా రచయిత(త్రు)ల పేర్లు లేకుండా ప్రచురిస్తాము. బాలట్ ఫలితాలతో పాటు వారి పరిచయాలు ఫోటోలతో సహా తరువాత ప్రచురిస్తాము.
6. పోటీలో గెలుపొందిన కథా రచయిత(త్రు)లు తమ ఫోటో, జీవిత విశేషాల ప్రచురణకి అంగీకరించాల్సి ఉంటుంది.
7. రచనలపై వచ్చే ఎటువంటి పేచీలకైనా ఆయా రచయిత(త్రు)లే బాధ్యత వహించవలసి ఉంటుంది.
8. పోటీకి పంపే కథలు 24 ఆగస్టు 1985 నాటికి కానీ, ఆలోగా కానీ మా కార్యాలయానికి చేరాలి. ఆ తేదీ తరువాత అందిన కథలని సాధారణ ప్రచురణకి వీలు వెంబడి పరిశీలించడం జరుగుతుంది.
9. పోటీకి పంపిన కథలని ఎటువంటి పరిస్థితులలోనూ తిప్పి పంపడం జరగదు. కాబట్టి రచయిత(త్రు)లు వాటితో పాటు తగినన్ని తపాలా బిళ్లలు అతికించిన స్వంత చిరునామా కల కవర్లని జత పరచి పంపనవసరంలేదు.
10. పోటీలో బహుమతి పొందని కథలలో కొన్నిటిని సాధారణ ప్రచురణకి స్వీకరించి వీలు వెంబడి వాటిని ప్రచురించడం జరుగుతుంది. ఆ విషయాన్ని ఉత్తరాల ద్వారా ఆయా రచయిత(త్రు)లకి తెలియజేస్తాము.
11. పోటీకి పంపే కథలని సంపాదకుడు, ఆంధ్ర సచిత్ర వార పత్రిక, గాంధీనగరం, విజయవాడ-520 003 అన్న చిరునామాకి పంపాలి. వ్యక్తుల పేర పంపరాదు. కవరు పైభాగంలో "1985 దీపావళి కథల పోటీకి" అని స్పష్టంగా రాయాలి.

రచయిత(త్రు)లందరూ ఉత్సాహంగా ఈ పోటీలో పాల్గొని దీనిని జయప్రదం చేయగలరని ఆశిస్తున్నాము.

–సంపాదకుడు

ఇది ఇలాగే కొనసాగితే....?

న్యూఢిల్లీ లేఖ



డా. జయదుబాషి

మరో పదేళ్ళ తర్వాత వార్తాపత్రికలలోని పతాక శీర్షికలలో "ప్రధానమంత్రి అత్యవసర పరిస్థితిని సమర్థించారు, గుజరాత్‌లో పదిమంది మృతి, మహారాష్ట్రలో భూమికి సంబంధించిన మరో కుంభకోణం, 349 మంది ప్రయాణీకులతో ఎయిర్ ఇండియా విమానం పతనం" లాంటి వార్తలు మళ్ళీ కనిపించినా నేనే మాత్రం ఆశ్చర్యపోను. పదేళ్ళ క్రితం కూడా ఇలాంటివే పతాక శీర్షికలలో కనిపించేవి. కాలం మారినా ఈ దేశంలో పరిస్థితులు ఇంకా మారినట్లు కనిపించడం లేదు. ఢిల్లీలో, ఇతర చోట్ల అధికారంలో ఎవరు ఉన్నా కాస్త అటూ ఇటూగా పరిస్థితి మాత్రం అలానే ఉందని చెప్పవచ్చు. ఢిల్లీలో మరొక పార్టీ అధికారంలోకి వచ్చినా, మహారాష్ట్రలాంటి ముఖ్యమైన రాష్ట్రాలలో వేరే అధికారాన్ని హస్తగతం చేసుకున్నా మనం ఇక్కడ అవినీతి, పేదరికం, హింస, అసమర్థత, స్తబ్దత వంటి సమస్యల చుట్టూ పరిభ్రమిస్తూనే ఉంటాము. పరిస్థితి ఇంకా దిగజారినా దిగజారవచ్చు. ప్రతి రెండు మూడేళ్ళకి ఒక భోపాల్, ప్రతి నెలా ఒక కనిష్క మనకి అనుభవానికి రావచ్చు. ఇప్పుడు దారిద్ర్య రేఖకి దిగువన ఉన్నవారి శాతం 50 అయితే అది అప్పటికి 60 శాతానికి పెరగవచ్చు.

మన సమస్యలపై దృష్టి సారించడానికి రెండే మార్గాలు ఉన్నాయి. ఒకటి, మన వ్యవస్థ లేదా వ్యవస్థలలో ఎలాంటి దోషం లేదనుకోవటం – స్వాతంత్ర్యం లభించినప్పటి నుంచి వాటిని అలా మనం వృద్ధి చేసుకొంటూ వచ్చాము కనుక. ఆ విధంగా మనం భావిస్తే వాటిని అభివృద్ధిపరచి, సామర్థ్యం పెంపొందేలా చూడాలి. రెండవది, పాతదైన ఆ వ్యవస్థని కట్టకట్టి అవతలపారేసి కొత్తది మరొక దానిని స్వీకరించాలి కొన్ని ఇతర దేశాలలాగా.

ప్రస్తుత వ్యవస్థనే తీసుకోండి. మన అనుభవం వల్ల మనందరికి తెలుసు ప్రభుత్వంలో అవినీతి, అసమర్థత పెరిగిపోయాయని. ప్రభుత్వం పనిచేసినా చెయ్యకపోయినా ప్రజలకి కావలసినవి అది సమకూర్చలేకపోతున్నదని కూడా తెలుసు. అలా జరుగుతున్నది ప్రభుత్వానికి అధికారం, హంగులేక కాదు. ఆ రెండూ దానికి పుష్కలంగా ఉన్నాయి. ఉన్నదాన్ని ఉన్నట్లు నడిపించడం తప్ప దానికి శక్తి లేనట్లుగా కనిపిస్తున్నది. గత 40 సంవత్సరాలుగా మొత్తం జాతీయ ఉత్పత్తి శాతం 3.5 దగ్గరే ఉండిపోయింది. అలాంటి ప్రభుత్వ వ్యవస్థని ఇప్పుడు మార్చాలా, వద్దా?

ప్రభుత్వరంగం సంస్థలనే తీసుకోండి. వాటిలో చాలా భాగం అవి ఎవరికీ చెందనట్లే నిర్వహించబడుతున్నాయి. 35 వేల కోట్ల రూపాయలు పెట్టుబడి ఉన్న ఈ సంస్థలన్నీ కలిపి మొత్తం మీద 15 వందల కోట్ల రూపాయల లాభం సంపాదించాయి. ఒక్క చమురు, సహజవాయువుల సంస్థది మాత్రమే 2 వేల కోట్ల రూపాయలు ఉన్నది. మిగతావి అన్నీ ప్రతి ఏడూ భారిగా నష్టాలు తెచ్చేవే. ప్రతి ఏడూ అవి మరింత సహాయం కోసం ప్రభుత్వాన్ని అడుగుతూనే ఉంటాయి. గత ముప్పయి ఏళ్ళుగా ఈ తతంగం అంతా మనకి తెలిసిందే. ఎన్నో సంఘాలు, అధ్యయన బృందాలు, నిపుణులు వాటి లోపాలని సరిదిద్దటానికి అనేక సూచనలని ఇచ్చారు. కానీ అవి ఏంతమాత్రం మెరుగుపడలేదు. పడవుకూడా. కాబట్టి వాటిని వదలివేసి మనకి పనికివచ్చే మరొక వ్యవస్థని ఎందుకు ఏర్పాటుచేసుకోకూడదు? ఆ ఆలోచనని రానీకండి!

మొన్న ఈ మధ్య ఈ సమస్యని గురించి చర్చించేందుకు బొంబాయిలో ఒక సెమినార్‌ని నిర్వహించాము. దానిని ఏర్పాటుచేసింది లెస్లీ సాహ్ని ఫౌండేషన్. దాని అధినేత మినూమసానీ. 80 ఏళ్ళ వయసులో కూడా ఆయన తమ ఉత్సాహాన్ని, పట్టుదలని కోల్పోలేదు. ప్రభుత్వరంగం సంస్థల గురించి, అవి ఎందువల్ల సరిగా పని చేయలేకపోతున్నాయన్న దానిని గురించి చర్చలు జరిపాము. జీవితభీమా సంస్థ, వ్యాపారంలో అది అనుసరించే పద్ధతులని గురించి చర్చించాము. జాతీయ బాంక్‌లని గురించి, సంఘసేవ పేర అవి మన డబ్బుని పెద్ద మొత్తాలలో మాయం చెయ్యడంపై చర్చించాము. చివరికి అధికార యంత్రాంగం, ప్రభుత్వాధికారుల గురించి కూడా చర్చలు నిర్వహించాము. కానీ అధికారులని అని లాభంలేదు, పొరపాట్లకి బాధ్యత మొదట ప్రభుత్వానిదే కదా.


ఈ సెమినార్‌లో ఆశ్చర్యకరమైన అంశం ఏమిటంటే అసలు ఈ ప్రభుత్వరంగం అన్నది ఉండాలా, అవసరం లేదా? అని ఎవరూ ప్రశ్నించలేదు. ప్రభుత్వరంగం సంస్థలని గురించి ధారాళంగా ప్రసంగించిన వ్యక్తి – పేరు నేను చెప్పను, మీరే ఊహించుకోగలరు – ఆ సంస్థల పని తీరు బాగుపడటానికి ఏవో కొన్ని చిన్న పద్ధతులు అవలంభిస్తే చాలని అన్నారు. అమెరికా సంయుక్త రాష్ట్రాలలో లాగా నిర్వహణకి ఒక బోర్డుని, పర్యవేక్షణకి ఒక బోర్డుని ఏర్పాటుచెయ్యాలన్నారు. అసలు అమెరికా సంయుక్త రాష్ట్రాలలో ప్రభుత్వరంగం సంస్థలు లేవన్న విషయం ఈ మేధావికి గుర్తులేదు. అక్కడ ఏ పరిశ్రమ అయినా సమర్థవంతంగా పనిచేయడానికి, ఇటువంటి బోర్డులకి సంబంధం లేదన్నది కూడా ఈయన మరచిపోయారు. బాంకింగ్, ఇన్స్యూరెన్స్ రంగాల గురించి మాట్లాడిన వారి ఆలోచనలు కూడా ఈ విధంగానే ఉన్నాయనిపించింది. వాళ్ళు చెప్పిన విషయాల సారాంశం ఏమిటంటే ప్రజలలోనించి కొందరు సభ్యులని బోర్డులోకి తీసుకుంటే అంతా చక్కబడుతుందని. ఆ సభ్యులు ఎవరై ఉంటారో మీకూ తెలుసు. ఇక ప్రభుత్వ అధికారుల గురించి సాధారణంగా అంతా చెప్పిన అభిప్రాయం ఏమంటే వాళ్ళు నిజంగా చాలా మంచివాళ్ళని, కాని అందరూ ఒకటైతే మాత్రం చెడ్డ పనులు చేస్తారని.

వాళ్ళు ఇలా ఎందుకు ప్రవర్తిస్తున్నారు? ప్రభుత్వం సరిగా పని చెయ్యడంలేదని, ప్రభుత్వ సంస్థలు దేశంలోని శక్తినంతా వృధా చేస్తున్నాయని, జీవితభీమా సంస్థ, జాతీయ బాంకులు సమయం దొరికితే ప్రజలని దోచేస్తున్నాయని, ప్రభుత్వాధికారులు పరిపాలనా నిర్వహణ కన్నా భూములని చౌకగా కొనుక్కోవటం, పిల్లల ఉద్యోగాల వంటి విషయాల్లో ఎక్కువ ఆసక్తి కనపరుస్తున్నారని అందరికీ బాగా తెలుసు. అయినా వాళ్ళని అలాగే కొనసాగనిస్తాము. ఎందువల్లనంటే వాళ్ళు అలాగే కొనసాగటం వల్ల మనకికూడా ఏదో ప్రయోజనం ఉంటుంది కాబట్టి. ఇది వాళ్ళ ధోరణి. ప్రభుత్వ సంస్థల మీద అనర్గళంగా మాట్లాడిన ఆ మేధావి గత కొన్ని సంవత్సరాలుగా వాటికి, ప్రభుత్వానికి


సలహాదారుగా ఉన్నారు. ఆయన ఆధ్వర్యంలో నడుస్తున్న సంస్థకి ఈ ప్రభుత్వరంగం పరిశ్రమల ద్వారా కొన్ని పనులు అప్పగించబడతాయి. వాటి వల్లనే ఆ సంస్థ, ఆయన మనగలుగుతున్నారు కాబట్టి ఆ సమస్య విషయంలో ఆవేశాన్ని తగ్గించుకోవాలనే ఆయన చెబుతారు. అంటే దాన్ని మనం అంతగా పట్టించుకోకూడదని అర్థం.

జీవితభీమా సంస్థ ఎప్పటిలాగే కొనసాగాలని ఒక ప్రముఖ ఆర్థిక శాస్త్రవేత్త వాదించారు ఆయన ఎన్నో ప్రభుత్వ సంఘాలలో, అధ్యయన బృందాలలో ఉన్నారు. సహజంగానే ఆయనకి వాటి మీద, స్వలాభాపేక్షతో కూడిన, ఆసక్తి ఉంటుంది. ప్రభుత్వాధికారుల పాత్ర గురించి చర్చించిన వ్యక్తికి కూడా వాళ్ల అండ లేనిదే గడవదు. ఇక్కడ డబ్బు ప్రధానమైన విషయం కాదు. ప్రభుత్వ సంస్థలపై నియమించబడిన నిపుణుడు పెద్దగా సంపాదించలేకపోవచ్చు. కానీ దానివల్ల ఒక అధికారం, ప్రాముఖ్యం లభించినట్లుగా అతను భావిస్తాడు. తాను ఆ సంస్థ లోపలి మనిషిగా ఉన్నానన్న భావం అతనిలో కలుగుతుంది. డబ్బుకి సంబంధించిన ఆసక్తి విస్మరించదగినది కాదు. కానీ అదంత ముఖ్యమైనది మాత్రం కాదు. వీళ్లందరూ తమకి ఇష్టం వున్నా లేకపోయినా ఆ సంస్థలో బందీలైపోయారు. అందువల్లనే సహజంగా తాము ప్రయాణం చేస్తున్న పడవని తామే ముంచివేయాలని వాళ్లు అనుకోరు. తెలివైనవాళ్లు కాబట్టి ఉన్న పరిస్థితిని సమర్థిస్తూ సంస్థకి అనుకూలంగానే మాట్లాడుతారు. భారతదేశంలో ఏ పార్టీ అధికారంలో ఉన్నా సంస్థ అలాగే ఉంటుంది. జనతాపార్టీ అధికారంలో ఉన్నప్పుడు కూడా ఈ వ్యక్తులే ఢిల్లీలో కనిపించేవారు. కమ్యూనిస్టులు అధికారంలోకి వచ్చినా వీళ్లందరూ ఒకే మాట మీద ఉంటారని చెప్పవచ్చు. సమస్యపై ఆవేశాన్ని తగ్గించడంలో వీరు ఇప్పటివరకూ విజయవంతంగా నెగ్గుకు వస్తున్నారు అది ఎంతవరకు వచ్చిందంటే – అది తప్పయినా ఒప్పయినా,, అబద్ధం అయినా నిజమైనా, నకిలీ అయినా అసలు అయినా వారిలో భావోద్రేకానికి చోటు లేనంతగా బండబారిపోయారు. మరమనుషులలాగా సంస్థకి అనుకూలంగా ప్రవర్తిస్తూ ఉంటారు. వ్యవస్థకి అక్కడక్కడ కొన్ని అతుకులు వేస్తూ ఎప్పటిలాగే అది కొనసాగేలా చూస్తుంటారు. అలా అది ఎప్పటిలాగానే కొనసాగితే గుజరాత్‌లో, ఇతర చోట్లా దొమ్మిలు, ఢిల్లీలో పట్టపగలే హత్యలు, ప్రభుత్వరంగం సంస్థలలో నష్టాలు, ఎయిర్ ఇండియా విమాన ప్రమాదాలు, భోపాల్‌లో మారణకాండ వంటివి జరుగుతూనే ఉంటాయి. ఎప్పటిలాగే వాళ్లు వ్యాపారస్తుల మాదిరిగా ఆ సంస్థలపైనే ఆధారపడి బతకటం ఒక మామూలు వ్యాపారంగా తయారవుతుంది. □

సీరియల్



ప్రతిభ



డాక్టర్ ముదిగొండ శివప్రసాద్

(గత సంచిక తరువాయి)

మర్నాడు నగరంలో తాను చూడదల్చుకున్న ప్రదేశాలు చూచాడు. పదిహేను అడుగుల ఎత్తైన బసవన్నగుడిలోని బసవేశ్వరుని విగ్రహం, పారిశ్రామిక విజ్ఞానాన్ని తెలియజేసే విశ్వేశ్వరయ్య మ్యూజియం, టిప్పు సుల్తాన్ మందిరం, కబ్బన్ పార్క్, లాల్‌బాగ్ యిలా సాయంత్రం దాకా అన్నీ తిరిగాడు. లాల్‌బాగ్ అనబడే బెంగుళూరు ఉద్యానవనానికి ముందు గేటు మీద కన్నడంలో 'ఇది చెట్ల కాశీక్షేత్రం (సస్యకాశి) వినమ్రంగా లోనికి రా' అని ఒక వాక్యం వ్రాసి ఉంది. భవభూతిని ఇది ఎంతో ఆకర్షించింది. సుదీర్ఘమైన గులాబీ తోటల సొంపుతో లాల్‌బాగ్ అరుణ రమణీయంగా శోభిస్తున్నది. అరుదైన అనేక వృక్షాలను భవభూతి అక్కడ దర్శించాడు.

సాయంత్రం కాగానే ఆయన కెంపెగౌడ నగర్‌కు బయలుదేరాడు. గవీపురం రోడ్డు వెళ్ళి 'కళామందిరం ఎక్కడ' అని అడిగాడు. తేలికగానే అడ్రసు దొరికింది. కళామందిరం ముందుకు వెళ్ళి తలుపు కొట్టాడు. లోపల నుండి ఒక వ్యక్తి వచ్చి తలుపు తీసాడు.

"నా పేరు భవభూతి నేను ప్రతిభను చూడాలని వచ్చాను."

"కూర్చోండి. ఇప్పుడే లోపలకు వెళ్ళి కనుక్కొని వస్తాను." అతడు లోపలికి వెళ్ళి కొద్ది క్షణాల్లోనే బయటకు వచ్చి, "రండి. మీ కోసమే అమ్మగారు ఎదురు చూస్తున్నారు" అని లోపలికి తీసుకుపోయాడు.

"భవభూతి కళామందిరంలోనికి ప్రవేశించాడు. అత్యంత ఆధునికంగా అక్కడ నాట్యశాల అలంకరింపబడి ఉంది. గోడకు అందమైన వాల్ పెయింటింగ్స్, సున్నితమైన తెరలు, నృత్య ప్రదర్శనకు కావలసిన వాద్య సామగ్రి, మద్దెల, ఘటవాద్యం, గజ్జెలు, కంజీరా, వేణువు, వీణా యిత్యాదులన్నీ ఉన్నాయి.

ప్రతిభ మధ్య హాలులోకి వచ్చింది. ఆమె భవభూతికి నమస్కరించింది

"రండి. మీ కోసమే ఎదురు చూస్తున్నాను." అన్నది.

"మీ కళామందిరం చాలా అందంగా ఉంది" అన్నాడు భవభూతి.

ప్రతిభ చిరునవ్వు నవ్వింది.

"నారాయణ! కాఫీ తీసుకురా" అని చెప్పి ప్రతిభ భవభూతిని నాట్యశాల నుండి పక్కనే ఉన్న డ్రాయింగు హాలులోనికి తీసుకుని వెళ్ళింది. డ్రాయింగు హాలుకు రెండు ద్వారాలున్నాయి. ఇటు నేరుగా వరండాలో నుండి లేదా నాట్యశాలలో నుండీ కూడా డ్రాయింగు హాలులోనికి పోవచ్చు.

"మిమ్మల్ని చూచే అవకాశం కలిగినందుకు నేను చాలా ఆనందపడుతున్నాను" అన్నాడు భవభూతి.

"లేదు. నేను మిమ్మల్ని నా స్వార్థంతోనే పిలిపించాను మీరు గొప్ప విమర్శకులు అనీ, రస స్వరూపం తెలిసిన వారనీ గ్రహించాను. మీరు హైదరాబాదులో నా నాట్యం చూచారు కాబట్టి అందులోని మంచి చెడ్డలు మీ నోటితో స్వయంగా వినాలని" అని నవ్వింది ప్రతిభ.

"మీరు నా మీద అనవసరంగా చాలా ఎక్కువ సదభిప్రాయాన్ని ఏర్పరుచుకున్నారు. నేను మీరనుకున్నంత గొప్పవాణ్ణి ఏమీ కాదు."

ప్రతిభ భవభూతిని ఓరగా పరిశీలించింది.

భవభూతి అందగాడా అంటే కాదని చెప్పాలి.

అనాకారుల్లోనికి వస్తాడా అంటే ఒక విధమైన అందం అతనిలో ఉందని అంగీకరించక తప్పదు. అందం అంటే అంగప్రత్యంగ శోభితమైన ఒకానొక లీలా విలాసంకాదు. శరీరంలో ఏ అవయవానికి ఆ అవయవం విడివిడిగా తీసి చూచినపుడు, పరిశీలించినపుడు అది సుందరతరమని చెప్పలేకపోవచ్చు. కాని ఆ అవయవములన్నీ ఆయా ప్రదేశములలో ఎట్టి వికృతీ లేకుండా ఉండటం వలన వీటన్నింటితో నూ కలిసి ఒకానొక సామూహిక సౌందర్యం ద్యోతకమవుతుంది.

భవభూతిలో అట్టి సౌందర్యముంది! భవభూతిది చామన ఛాయ. సుదీర్ఘమైన నాసిక, ఆరడుగుల పొడవైన శరీరం. బక్కపలచని శరీరం. భవభూతి ఆనాడు దేశీయమైన దుస్తుల్ని ధరించాడు. ఏంజలు పోసి కట్టిన అతని పంచె అంచులు గాలికి రెపరెపలాడుతున్నాయి. అతని నుదురులో పసి పిల్లల అమాయకత్వమూ, ప్రతిభావంతుల తీక్షణత దోబూచులాడుతున్నాయి. అతని కన్నులు విశాలమైనవి. అతని కనుబొమ్మలు ధనురాకృతిలో నేత్రసుందరికి పెట్టని కాపుల వలె ఉన్నాయి. భవభూతి నటుడు కాదు కాని అతడు మాట్లాడేటప్పుడు అతని కనుబొమ్మలు నాట్యమాడతాయి. అతడు తన భావముల నన్నిటినీ శబ్దములతోనే వ్యక్తీకరించడు. కొన్ని ఉచ్ఛ్వాస నిశ్వాసల ద్వారా, కొన్ని కనబొమ్మల కదలికల ద్వారా, ఇంకొన్ని కనీనికల ద్వారా

జరిగిన కథ –1: ప్రతిభ హైదరాబాదులోని రవీంద్రభారతిలో నృత్యప్రదర్శన యిచ్చింది. ఆమె నృత్యం చూసిన భవభూతి ఆమెకు తన అభినందనలు తెలిపాడు. బెంగుళూరులోని రవీంద్ర కళాక్షేత్రంలో జరిగిన సమావేశంలో ప్రసంగించిన భవభూతిని తమ కళామందిరానికి రమ్మని ప్రతిభ ఆహ్వానించింది.

వ్యక్తమవుతాయి.

ప్రతిభ అతనితో మాట్లాడుతూనే అతనిని శ్రద్ధగా పరిశీలించటం మొదలు పెట్టింది.

భవభూతి ప్రతిభను పరిశీలనా దృష్టితో చూడలేదు. ఆ మాట ఈ మాటా మాట్లాడుతూ ఆమె వైపు దృష్టిని సారించాడు. ప్రతిభలోని విశేషమంతా ఆమె కన్నులలో ఉంది. అవి కన్నులు కావు భరత నందికేశ్వర నాట్యశాస్త్ర భాష్యభూమికలు' ఎంతటి కష్టమైన సాత్వికాభినయాన్నయినా ఆమె తన కన్నులతోనే పలికించగలదు. అభినయ సంబంధమైన అడుగులు, ముద్రలు ఆమెకు కరతలామలకాలే కాని, వాటన్నిటినీ మించిన ఒకానొక సాత్విక విలక్షణత ఆమె కనుపాపలలో ఉంది. సంధ్యా కాలంలో రాకాశశిరాకలతో వికసించిన నల్ల కలువ పూవు నుండి పైకి ఝుం ఝుమ్మంటూ విజృంభించిన బంభరాలు వలె ఆమె కనుచూపులు దశదిశలనూ వ్యాపించి సమస్త నాట్యశాస్త్ర రహస్య సారభూతమై రసజ్ఞ సహృదయ పరివ్యాప్తమై ఇట్టిదట్టిని చెప్పరాని ఒకానొక మహానుభూతిని సృష్టిస్తుంటాయి. అందుకే లోకం ప్రతిభకు నివాళులు సమర్పిస్తుంది.

ప్రతిభ గొప్ప నర్తకి!

అంటే ఆమె నేత్రాభినయం అసాధారణమైనదని తాత్పర్యం. భవభూతి ప్రతిభలో ఈ విశేషాన్ని గమనించాడు. అంతేకాదు! అతనికి మరొక రహస్యం కూడా తెలిసిపోయింది. ప్రతిభ ప్రేక్షకులకు ఆటోగ్రాఫులు ఇస్తున్నప్పుడు, తన అభిమానుల ప్రశంసలు స్వీకరిస్తున్నపుడు ఆమెలో ఒక గర్వరేఖ గోచరమైంది. అయితే, ఆ గర్వం, ఆ అహంకారం ఆమె జీవ లక్షణం కాదేమోనని భవభూతి అనుమానించాడు. ఇప్పుడు ప్రతిభ తనతో మాట్లాడుతున్నపుడు పలుకులో గాని ప్రవర్తనలో గాని, కదలికలో గాని ఎక్కడా స్వాతిశయం కనపడలేదు.

అది ఆమె స్వభావసిద్ధమైన గుణమా! లేక భవభూతి తన కన్నా గొప్పవాడని తన హృదయాంతరాలలో ప్రవర్ధమానం కావడం వల్ల అయన ముందు ఆమె అలా ప్రవర్తిస్తున్నాదా! రవీంద్రభారతిలో భవభూతి తనను చూడడానికి వచ్చినపుడు అతడెవరో ఆమెకు తెలియదు. అందువల్ల అనేక మంది అభిమానులలో అతనూ ఒక ప్రేక్షకునిగా ఆమె భావించి ఉండవచ్చు. కాని రవీంద్ర కళాక్షేత్రంలో ప్రసంగించిన భవభూతి ఒక మహా విద్వాంసుడని రూఢి అయింది.

విద్వాంసుడంటే కేవలం పుస్తకానికీ మస్తకానికీ పరిమితమైన పాండిత్యాన్ని వల్లె వేసిన వాడు కాదు. శాస్త్ర రహస్యముల అంతర్యాలను అంతర్ముఖీనుడై అవలోడనం చేసుకున్న యోగాచార్య సదృశుడనీ ప్రతిభ ఊహించింది.

ఈ లోపల ప్రతిభ కాఫీ తెప్పించింది.

భవభూతి హైదరాబాదులో తన నాటకం కంపెనీ, పుస్తకం ప్రచురణ సంస్థ గురించీ ఆమెకు చెప్పాడు.

ప్రతిభ కూడా తన కళామందిరాన్ని గూర్చి, తాను వివిధ ప్రాంతాలలో ఇచ్చిన ప్రదర్శనలను గూర్చి, అనుభవాలను గూర్చి ఇష్టాగోష్టిగా కొంతసేపు మాట్లాడింది.

అంతా అయిన తర్వాత ఆమె మళ్ళా మొదటికి వచ్చింది.

"రవీంద్ర భారతిలో జరిగిన నా ప్రదర్శన గూర్చి మీరు మీ విమర్శకాభిప్రాయాన్ని వ్యక్తీకరించారు కాదు – ?"

"చెప్పాను కదా బాగుంది అని"

"బాగుందంటే ఏమిటి?"

"జనరంజకంగా ఉందని"


"నేను సామాన్య జనుల గురించి మాట్లాడటం లేదు. శాస్త్ర రహస్యాలు తెలిసిన మీ అభిప్రాయ మేమిటి? అది మిమ్మల్ని రంజింప చేసింది. లేకుంటే, అందులో ఏమయినా లోపాలు ఉంటే చెప్పండి."

"చూడండి ప్రతిభ గారూ ఇలా మీరు నన్నడగటం కేవలం మీ సౌజన్యాన్ని సూచిస్తుందే కాని మరేమీ కాదు. మీరు అగ్రశ్రేణి నర్తకీ మణులు. మీ నర్తనం



చూచి వేలాది ప్రేక్షకులు తన్మయీభూతులు అవుతున్నారు. వారిలో అన్ని తరగతుల సంస్కారాలు గలవారూ ఉన్నారు. కళకు ప్రయోజనం అదే? ఏదో ఒక తరగతికి చెందిన వారినే రంజింప చేయడం దాని లక్ష్యం కాకూడదు. అందుకే మీరు అగ్రశ్రేణి కళాకారులని నా భావన.

ఇకపోతే కళ ఇంద్రియాలను బహిర్ముఖం చేయకూడదు. కళాకారునికీ, కళారాధకునికీ కూడా ఇంద్రియాలు అంతర్ముఖం కావాలి. తత్ఫలితంగా అనంతమైన సాధనలో ఒకానొక దివ్య ముహూర్తంలో ఆత్మ సాక్షాత్కారం జరగాలి. మీరు అన్నమయ్య పదాలు, క్షేత్రయ్య పదాలు అభినయించారు. మీ కప్పుడు ఎలాంటి అనుభూతులు కలిగాయో మీరే జ్ఞప్తికి తెచ్చుకోండి. మీ



ప్రతిభ

అనుభూతులు, భావనలు, ప్రేక్షకుల హృదయ క్షేత్రాలలో బీజములుగా ప్రవర్తిల్లి రసప్లావితమవుతాయి."

ఇలా చెప్పి భవభూతి ఊరుకున్నాడు.

భవభూతి తనను పొగిడాడో విమర్శించాడో ప్రతిభకు తెలియలేదు. అతడు చమత్కారంగా ఒక కళా సిద్ధాంతాన్ని చెప్పినట్టుగా చెప్పి ఊరుకున్నాడు. అందలి శాస్త్రీయ విశ్లేషణను తనకు తాను అన్వయింప చేసుకుని తాను ఇందులో ఏ తరహాకు చెందుతుందో నిర్ణయించుకోవలసిన బాధ్యత ప్రతిభ మీదనే ఉంది. అందుకే ఆమె మళ్ళీ మారుమాట్లాడలేకపోయింది.

ఇంతలో నట్టువాంగం నారాయణ డ్రాయింగు రూము దగ్గరకు వచ్చాడు.

"పిల్లలు వస్తున్నారు" అని చెప్పాడు.

ప్రతిభ వద్ద కెంపెగౌడ నగర్‌లోని కొందరు విద్యార్థినులు నృత్యం అభ్యసిస్తున్నారు. వారు సాయంకాలం సాధన చేసే వేళ అయిందన్న మాట.

"మీ అమూల్యమైన సమయాన్ని నేను చాలా సేపు వినియోగించుకున్నాను. నేనిక సెలవు తీసుకుంటాను" అన్నాడు భవభూతి.

"ఎంతమాట! అనుకోకుండా మీరిక్కడకు రావడం నా అదృష్టంగా భావిస్తున్నాను. మీ కభ్యంతరం లేకపోతే మీరు బెంగుళూరుకు తరచూ వచ్చి నాట్యశాస్త్ర విషయంలో నన్ను విజ్ఞానవంతురాల్ని చేస్తే బాగుంటుంది."

భవభూతి నవ్వాడు.

"నేను యింత శ్రమ పడి ఈ బెంగుళూరు వచ్చాననుకోండి. అప్పుడు మీరు ఏ సింగపూరులోనో ఉంటారు. కాబట్టి నాదొక సలహా. మీరు శాశ్వతంగా హైదరాబాదులో నే మకాం పెట్టండి. తెలుగు వారి ఆడబిడ్డ తన కళను, తెలుగు వారి రాజధానిలో ప్రదర్శిస్తే తెలుగు వారి గొప్పదనం మిగిలిన అందరూ గుర్తిస్తారు–"

"కాని తెలుగు వారు మాత్రం గుర్తించరు" అని నవ్వింది ప్రతిభ.

"అయినా నేను తెలుగు వారి ఆడబిడ్డనని మీకెవరు చెప్పారు. స్పష్టమైన నా భాషోచ్చారణనను బట్టి మీరలా ఊహించి ఉంటారు. కాని మా తల్లి తూర్పు గోదావరి జిల్లాకు చెందిన ద్రాక్షారామంలోని ఒక నర్తకి. మా తండ్రి మాత్రం కన్నడిగుడు. అందువల్లనే మా అమ్మగారు పోయిన తర్వాత నేను బెంగుళూరు వచ్చేసాను. ఇక్కడే నా నాట్య శిక్షణ, సంగీతాభ్యాసమూ జరిగాయి. అయినా మీరన్నట్టు ఎప్పుడు ఏమవుతుందో"

ఇంతలో సుధారాణి వచ్చింది.

పిల్లలు వస్తున్నారు అని చెప్పింది.

"మీ అభినయ అభ్యాసానికి వేళ అయినట్టుంది. నేనిక సెలవు తీసుకుంటాను."

"మీకు అత్యవసరమైన పని ఏమీ లేనట్టయితే మా విద్యార్థుల శిక్షణా తరగతులు మీరొక సారి చూస్తే బాగుంటుంది."

"చూడ్డానికి నా కభ్యంతర మేమీ లేదు. కాకుంటే, మీరు సాధన చేసేటప్పుడు చూడకూడదేమోననే ఉద్దేశంతో నేను వెళ్ళటానికి ఉన్ముఖుణ్ణయినాను" అని చిరునవ్వు నవ్వాడు భవభూతి.

సుధారాణికి భవభూతిని పరిచయం చేసింది ప్రతిభ.

ఈమె పేరు సుధారాణి. నాకు మిత్రురాలు. శిష్యురాలు. ఈ కళామందిరం నడపటంలోనూ, నేను ప్రోగ్రాములు ఇవ్వటంలోనూ నాకీమె సహాయం చేస్తుంది. నేను వేషం మార్చుకునే లోపల ఈమె మధ్యలో ఒక నృత్య ప్రదర్శన నిచ్చి ప్రేక్షకులకు విసువు కలగకుండా చూస్తుంది.

భవభూతి సుధారాణి వైపు చూచి, పలకరింపుగా కనుబొమ్మలతో నవ్వి పెదవులు కదిలించాడు. నర్తకీమణులు సామాన్యంగా కొంతసేపు నర్తించేసరికి అలసిపోతారు. అందువల్ల వాళ్ళకు కొంత విశ్రాంతి కలిగే నిమిత్తం, వారి సహాయకులూ, శిష్యురాండ్రు నడుమ ప్రదర్శనలు ఇస్తూంటారు.

కాని, ప్రతిభ ఎప్పుడూ వేదిక మీద అలసి పోదనీ, ఆమెకు నర్తించటమే ఒక విశ్రాంతి అని భవభూతికి తెలియదు.

విద్యార్థినులు వచ్చి ప్రతిభకు పాదాభివందనం చేసారు. ఆమె గురు స్థానంలో కూర్చున్నది.

నట్టువాంగం నారాయణ కర్రను చేతిలో పట్టుకుని పిల్లల అడుగుల కదలికకు అనుగుణంగా కొయ్య మీద తాళం వేస్తున్నాడు. భవభూతి విశ్రాంతిగా ఒక మూల కూర్చుని చూస్తున్నాడు.

శ్రీకృష్ణ వేగరారా! అనే అర్థం వచ్చే ఒక కన్నడ గీతాన్ని వారు సాధన చేస్తున్నారు.

ముందుగా విద్యార్థినులకు అడుగులు ఎలా వేయాలో నేర్పుతారు. వీటిని 'స్టెప్స్' అంటారు. తరవాత 'జతులు', ఆ తర్వాత క్రమంగా 'అయిటమ్స్' లోకి వస్తారు. మామూలుగా విద్యార్థులు కొన్ని డజన్ల అయిటమ్స్ నేర్చుకుంటారు. పెద్ద పెద్ద నర్తకీమణులు కొన్ని వందల అయిటమ్స్ అవలీలగా చేయగలరు. ప్రతిభకు కొన్ని వేల అయిటమ్స్ వచ్చు. అన్నమాచార్య కీర్తనలు, క్షేత్రయ్య పదాలు, జావళీలు వంటి దేశీయ, సంప్రదాయ నృత్యాలతో పాటు ఎన్నో ప్రాచీన నృత్యాలు, జానపద నృత్యాలు కూడా ఆమె అభినయించగలదు. ఆధునికులలో చాలా మందికి అలాంటి నృత్యాలు ఉన్నాయనే విజ్ఞానం కూడా లేదు. సుధారాణి కింది తరగతి విద్యార్థినులను లోనికి తీసికుని వెళ్ళి అడుగులు వేయడం నేర్పిస్తుంటుంది. ఈ విషయంలో ఆమె భరతుని శాస్త్రాన్ని నందికేశుని అభినయ దర్పణాన్ని ఆధారం చేసుకుంటున్నది.


భవభూతి ఇది చాలా శ్రద్ధగా గమనించాడు.

కొంచెం సేపయిన తర్వాత సుధారాణి భవభూతిని చూచి ఎలా ఉన్నారు

కొత్తగా మెరుగుపరచబడిన

జాస్మిన్

పూలపరిమళాలతో ప్రతిసారీ స్నానం...



ఇప్పుడు మీరు మెచ్చిన టాయిలెట్
సోప్ మునుపెన్నడూ లేనంత
మెరుగయింది—మీ మనసుకు
మరింత దగ్గరయే ఘుమఘుమలతో.

జాస్మిన్–హాయిగా, ఉద్యానవన
విహారం చేసిన తాజా అనుభూతికి,
స్నానం చేసాక చాలా సేపటిదాకా
మీ శరీరమంతా మిలమిలలాడేందుకు.



జాస్మిన్

లగ్జరీ సోప్

బొంబే సోప్ ఫ్యాక్టరీ బొంబాయి 400 008.

1804 నాటి నుంచి నాణ్యమైన, సబ్బులను తయారుచేస్తున్న వారు.

Sai-J-1 Tel.



ప్రతిభ

మా విద్యార్థినులు? అని ప్రశ్నించింది.

"చాలా బాగున్నారు. నందికేశుడు తెలుగువాడు. ఇది చాలా మందికి తెలియదు. నందికేశుని గ్రంథం ఎక్కువగా తెలుగుదేశంలోనే దొరకటానికిదే కారణం. ఈ పిల్లలందరిలోనూ నేను తెలుగు వెలుగును చూస్తున్నాను." అన్నాడు భవభూతి.

సుధారాణి సంతోషపడింది.

కొంచెం సేపటికి విద్యార్థినులంతా వెళ్ళిపోయారు.

ఇక అక్కగారు సాధన మొదలు పెడతారు. సుధారాణి, ప్రతిభ తోబుట్టువులు కాదు. కాని, ఆమె ప్రతిభను 'అక్కా' అని పిలుస్తుంది.

భవభూతి లేవడానికి ఉన్ముఖుడై అటూ యిటూ చూస్తున్నాడు. సుధారాణి అది గమనించి భవభూతి వెళ్ళి పోతున్నాడని చెప్పడానికి ప్రతిభ వద్దకు వెళ్ళింది. కాని అప్పటికే ప్రతిభ కాలికి గజ్జెలు కట్టుకుంది. నటరాజస్వామికి వందనం ఆచరించింది. నట్టువాంగం నారాయణ కర్రపలక వద్ద సిద్ధంగా కూర్చున్నాడు. ప్రతిభ ఒక అన్నమయ్య కీర్తనను అభినయించింది.

పల్లవి :

తెలియ చీకటికి దీప మెత్తక పెద్ద
వెలుగులో పలికి వెలుగేలా.

చరణాలు :

అరయ ఆపన్నునికి అభయమీవలెగాక
ఇరవైన సుఖిని కావనేలా
వరత పోయెడి వాని వడి తీయవలె గాక
దరివార దివియంగ తావేలా.

ఘన కర్మారంభుని కట్టు వదవలె గాక
యెనసి ముక్తుని కావనేలా
అనయము దుర్బలుని కన్న మిద వలె గాక
తనిసిన వానికి తానేలా.

మితిలేని పాప కర్మికి తావలె గాక
హిత వెరుగు పుణ్యునికి తానేలా
ధృతిహీను కృపజూచి తిరువేంకటేశ్వరుడు
తతిగాకుండిన తానేలా.

దీనికి అర్థయుక ంగా అభినయం పట్టింది ప్రతిభ.

సామాన్యంగా కొందరు నర్తకిమణులు ఒక స్థాయికి వచ్చిన తరవాత సాధన చేయరు. వారికి తరచు వచ్చే ప్రదర్శనలే రిహార్సలుగా ఉపయోగపడుతుంటాయి.

కాని ప్రతిభ అలా కాదు.

"మా అక్క ప్రతిదినం నాలుగు గంటలు తగ్గకుండా సాధన చేస్తుంది. ఇంత పరిణతి చెందాక అలా చేయనవసరం లేదు. కాని, అలా చేయకుంటే ఆమెకు విశ్రాంతి లేదు" అన్నది మెల్లగా సుధారాణి, భవభూతితో.

విద్యార్థినులకే కాదు, అధ్యాపకులకు కూడా సాధన, వ్యాయామం, తైలమర్దన మూడు కావాలట. సాధనలో ప్రతిభా వ్యుత్పత్తులు అభ్యాసంలో ఉంటాయి. వ్యాయామం వల్ల శరీరంలోని అంగప్రత్యంగాలు స్వాధీనంలో ఉంటుంది. తైలమర్దనం వల్ల శరీరం నిగారింపుతో శోభిస్తూ దర్శనీయంగా ఉంటుంది.

ప్రతిభ తెలుగు వారి కూచిపూడి సంప్రదాయానికి ప్రత్యేక లక్షణమైన పళ్ళెం నృత్యాన్ని ఒక గంట సేపు సాధన చేసింది. అలా సాధనం చేస్తూ ఆమె నృత్యంలో తాదాత్మ్యం చెందిపోయింది.

"ఇందిరా మందిరా భక్త
సుందరా వదనారవిందా"

ఈ చరణం మళ్ళా మళ్ళా ఆవృత్తమవుతున్నది. నట్టువాంగం నారాయణ నృత్యానికి అనుగుణంగా సంగీతాన్ని, తాళాన్ని కూడా ఉన్నత స్థాయిలోనికి తీసుకు వెళ్ళాడు.

ప్రతిభ యిప్పుడు పరవశంతో నాట్యం చేస్తున్నది. ఆమె దాదాపు బాహ్య స్పృహను పూర్తిగా కోల్పోయిందని భవభూతి గుర్తించాడు. నృత్యం నిరవధికంగా సాగిపోతున్నది. నట్టువాంగం నారాయణ అలసిపోయాడు. అతడు కర్రతాళం ఆపి వేసాడు. పాట కూడా ఆపి వేసి కేవలం పెదవులు కదిలిస్తున్నాడు. ఇందిరా మందిరా భక్త, సుందరా వదనారవిందా అని తనలో తాను గొణుక్కుంటున్నాడు. కొంత సేపటికి అలా గొణగటం పెదవులు కదపటం కూడా ఆపి వేశాడు. తానూ ఒక ప్రేక్షకుని వలె ఆమె వైపు చూస్తూ ఉండిపోయాడు.

ప్రతిభ నర్తిస్తోంది.

అది కేవలం నర్తనం కాదు.

నటరాజ మహాద్భుత దరహాసం!

శివ జటాఝూట వినిర్గత గాంగేయ ప్రళయ ఝంఝు!!

రుద్ర సర్ప ఫూత్కార ప్రజ్వలిత విస్ఫులింగ చ్ఛట!!!

ఇప్పుడు రాగం లేదు. తాళం లేదు.

వాద్య సహకారం లేదు.

నటనకు కాలావధిలేదు.

పాంచ భౌతిక స్పృహను కోల్పోయి త్రికాలాబాధితమైన నృత్యాన్ని ఆమె ప్రదర్శిస్తున్నది.

భవభూతి నిర్ఘాంతపోయాడు.

"ఏమిటిది?" సుధారాణిని ప్రశ్నించాడు.

"అవును! అక్క ఒక్కొక్కప్పుడు యిలా నర్తించేటప్పుడు ఒకానొక అలౌకిక స్థితిలోనికి వెళ్ళి పోతుంది. ఆమెకు పట్టరాని భావావేశం కలిగినప్పుడు సంతోషమో, సంతాపమో విజృంభించినప్పుడు ఒక్కొక్కప్పుడిలా జరుగుతుంటుంది. వరద వెల్లువ గోదారిలా ఆమె పాదాలు చరిస్తుంటాయి! ఉప్పెన వచ్చిన సముద్రంలా ఆమె మనస్సు సుడులు తిరుగుతూ పరవశిస్తుంది!"

"నేడు అలాటి సంఘటన ఏమయినా జరిగిందా?" భవభూతి ప్రశ్నించాడు.

"ఏమో చెప్పలేము. ఒక వేళ మిమ్మల్ని చూసేసరికి ఆమె సుషుప్తమైన ఏదో భావావేశం ఇలా కట్టలు తెగి ప్రవహిస్తున్నదేమో చెప్పలేము."

"ఇలా ఎంత సేపు యీమె నర్తిస్తుంది?"

"అది కూడా చెప్పలేము. అర్ధరాత్రి దాటవచ్చు. తెల్లవారు జాము అయినా ఆశ్చర్య పడనక్కరలేదు."


"అప్పటి వరకు......"

"ఇలా మేము కాపలా కాస్తూ కూర్చుంటాము. నాట్యమాగాక ఆమె సొమ్మసిల్లి పడిపోతుంది. ఆ తరవాత ఎప్పుడో తెలివి వస్తుంది."

(ఇంకా ఉంది)



అదే శాండక్ లోని అందం!




రాజేష్ 18
బెయిజ్ టి.పి.
సైజ్ : 5-10
రూ.29.95

అనుభవం వున్న కాళ్ళకి తెలుస్తుంది
శాండక్ తొడుక్కుంటే ఎలా వుంటుందో.
కొత్త పి.వి.సి. కాంపౌండ్స్‌తో మరి ఏ ఇతర
పి.వి.సి. జోళ్ళకి లేని మృదుత్వం.
శాండక్ ఇస్తాయి.
దానికి తోడు మీ డబ్బుకి సరయిన విలువను
అందించే బాటావారి ఏళ్ళ సేవని కలవండి.
అప్పుడు తెలుస్తుంది మా మాటలకి అర్ధం
మీకు.

Sandak

గోరింటాకు

ఎం. రవిప్రసాద్



ఆకాశంలో చందమామ మబ్బులతో దోబూచులాడుతోంది. అషాఢమాసపు చివరి రోజులు. అక్కడక్కడ నల్లని మేఘాలు హడావుడిగా వెళ్ళిపోతూ అభిసారికలను గుర్తు చేస్తుంటే అందందు కన్పించే తెలిమబ్బులు నూత్నవధువుల సోయగంతో మందగమనలై చరిస్తున్నాయి.

చేతులకు పెట్టుకొన్న గోరింటాకు ఆరటం కొసం ఆరుబయట వేసిన పెద్ద మంచం మీద పడుకొని ఆకాశంలోకి చూస్తూ ఆలోచనల్లో పడింది మధులలిత. అరవిచ్చిన పరువం మనసులో ఏవో తెలియని ఊహలు రేపుతోంది చల్లని చిరుగాలి శరీరాన్ని తాకుతూ గిలిగింతలు పెట్టి అల్లరి చేస్తోంది. వేగంగా వచ్చిన గాలికి పైట ప్రక్కకు పోతుంటే చేతి గోరింటాకు పోకుండా ముంజేతితో నే పైట సరి చేసుకుంటూ ప్రక్కకు తిరిగి మధూకి ఎదురుగా కూర్చొని సన్నజాజుల్ని మాల కడుతున్న ప్రవీణ కన్పించింది.

'ఈ రోజు బావ వస్తాడు కాబోలు' అనుకున్నది తనలో తానే ఆ మాటలు వినబడినట్లున్నాయి. ఒక్కసారి తల పైకెత్తి చూసి మళ్ళీ మామూలుగా తన పనిలో మునిగిపోయింది ప్రవీణ. పెళ్ళయిన దగ్గర్నుంచి ఏదో ఆలోచనల్లో ఉంటూ ఒంటరిగా ఆనందాన్ని అనుభవిస్తున్న ప్రవీణను చూస్తే నవ్వు వచ్చింది మధూకి. తనలో తానే నవ్వుకుంది. అందుకే అంటారు ఆడపిల్ల అంటే ఆడ పిల్లని. పెళ్ళంటే సిగ్గుతో ముడుచుకు పోయే ప్రవీణ ఇప్పుడు బావ వస్తాడంటే చాలు చక్కగా స్నానం చేసి, కళ్ళ నిండా కాటుక పెట్టుకొని, తెల్ల చీర కట్టుకొని ముస్తాబవుతుంది. ఇంట్లో పనంతా కలుపుకొని చేస్తున్నట్లు నటిస్తుంది. కాని చెవులు మాత్రం బస్సు మ్రోత మీద, వీధి గేటు మీద ఉంచేస్తుంది.

ఎస్సైన్మెంటు పూర్తి చేసుకోవాలని గొడవ చేసినా వినకుండా రెండు చేతుల నిండా ఇంత గోరింటాకు పట్టించి, ఆషాఢ మాసం, ఐదవతనం అంటూ ఏదో కబుర్లు చెప్పి తనను కూడ ఇబ్బంది పెట్టేసింది. అయినా ఈ పెళ్ళిళ్ళేమిటో, ఈ ఎదురు చూడటాలు ఏమిటో? ఈ తెల్లచీరలు ఏమిటో అంతా అదో రకం పిచ్చి.


'ఏమిటో నీలో నువ్వే నవ్వుకుంటున్నావు ఎవరు గుర్తొచ్చారు' మాలను తలలో పెడుతూ

నర్సింగ్‌హోమ్‌లో మా క్లాస్‌మేట్ రఘుకు జ్వరం వచ్చి పడివున్నాడు. అందువల్ల నేను వెళ్ళి చూడాలి రవికి జ్వరం వచ్చిన సంగతి సావిత్రమ్మగారికి తెలియనియకు. ఈ స్థితిలో ఆమె ఏమాత్రం ఆందోళనపడ్డా ప్రమాదం' అంది.

"అయ్యో! అదేమిటే! రవిక ఇప్పుడే జ్వరం రావాలా! సరే! కానియ్! అవసరం వచ్చినప్పుడు ధైర్యంగా నిలబడాలి" తల్లి మాటలు పూర్తి కాకుండానే వాకిట్లోకి వెళ్ళి రిక్షా ఎక్కింది మంజు.

తీరా రిక్షా ఎక్కాక 'సరోజ ఇంకా ఫోను చేతిలో పెట్టుకుని నిలబడి వుంటుంది ఆమెకు నేను ఏమి సమాధానం చెప్పలేదు" అనుకొని పోనీ రిక్షా ఆపి దిగివెళ్ళి ఆమెకు ఇన్‌స్ట్రక్షన్స్ ఇద్దామా అనుకుంది. "ఎందుకు' రెండు నిముషాలలో ఎటుదిరిగి నర్సింగ్‌హోమ్‌లో వుంటాను, అనుకొని-

"ఆస్పత్రికి పోనీవయ్యా' అని రిక్షావాడితో అన్నది.



శుశ్రుత నర్సింగ్‌హోమ్

మంజ నర్సింగ్‌హోమ్ దగ్గరకు వెళ్ళేసరికి అందరూ హడావిడిపడుతున్నారు. ఫోను చేతిలో పట్టుకున్న సరోజ మిగిలిన నర్సులతో ఏదో చెబుతున్నది.

రఘు తల్లి నరసమ్మగారు వొకటే ఏడుస్తున్నది.

మంజ సరోజతో "డాక్టరు రవిగారికి జ్వరం వచ్చింది. బహుశ యీ పూట ఆయన నర్సింగ్‌హోమ్‌కి రాలేరు. ఫోన్ పెట్టేసెయ్" అంది.

"అయ్యో ఇప్పుడు ఎలాగా? రవిబాబుకుకూడా బాగా లేదట" అని నర్సమ్మగారు అంటుంటే

"డాక్టరు మంజగారొచ్చారు గదా! ధైర్యంగా వుండమ్మా" అని ఆమెకు చెబుతూ రఘు వున్న గదిలోకి దారితీసింది సరోజ.

రఘు స్పృహ లేకుండా వున్నాడు. ఉచ్ఛ్వాసనిశ్వాసాల జోరు హెచ్చుగా వున్నది. అతని చుట్టు నర్సింగ్‌హోమ్‌లో రోగుల తాలూకు మనుష్యులు గుమికూడి వున్నారు.

మంజ గదిలోకి రాగానే ఆయా వాళ్ళందరను బయటకు పంపింది. రఘును పరీక్ష చేసి చూసి జ్వరం తగ్గటానికి ఇంజక్షన్ చేయించి టిపిడ్ స్పంజింగ్ చేయించింది మంజ. అరగంటసేపు అలా తంటాలు పడ్డాక మరలా జ్వరం చూస్తే 99 డిగ్రీలున్నది. రఘు వూపిరి మరలా మామూలుగా పీల్చుకుంటున్నాడు. నాడి మామూలుగా కొట్టుకుంటున్నది. 'అమ్మయ్య' అనుకుని వచ్చి కన్సల్టింగ్ రూమ్‌లో కూర్చుంది మంజ.

ఆయా నర్సమ్మగారితో "డాక్టరు బాబు జ్వరంతో పడకేసారు! అమెరికా డాక్టరమ్మగారు వచ్చి రఘుబాబుని చూచి మందివ్వగానే జ్వరం తగ్గిపోయింది" అని చెబుతూండటం విని చిన్నగా నవ్వుకుంది మంజ.

నరసమ్మగారు వచ్చి రెండు చేతులు జోడించి నమస్కరించి నిల్చుంది మంజ ఎదురుగా.

"ఆంటీ! నన్ను మర్చిపోయావా! నేను, రఘు, రవి, క్లాస్‌మేట్స్. మి ఇంటికోసారి వచ్చాను"! అంది మంజ.

నెత్తిమీద ముసుగు సరిచేసుకుంటూ జ్ఞాపకాల పొరలను తిరగవేసి వెతుక్కోసాగింది నరసమ్మగారు. తటాలున ఆమెకు కొన్ని సంవత్సరాల క్రితం జరిగిన విషయం గుర్తొచ్చింది.

"రఘు వున్నాడండీ!" కడిగిన ముత్యంలాంటి పిల్ల వాకిట్లో నిలబడి ప్రశ్నించింది. చక్కటి గొంతు యీ అమ్మాయిది అనుకొంటూ ఎగాదిగా చూడసాగింది.

"రఘూ!" ఈసారి ఆ అమ్మాయి బిగ్గరగా పిలిచింది.

"నిద్రపోతున్నాడమ్మా! వాడొకపట్టాన లేవడు!"

"అరె! ఎలా! నా రికార్డు అతని దగ్గర వుండిపోయింది. ఇవాళ రికార్డు సబ్మిట్ చేయడానికి ఆఖరి రోజు."

"అలాగా! వుండు నిద్రలేపుతాను! అందాకా కూర్చోమ్మా!"

వరండాలో కుర్చీలు లేవు! ఎక్కడ కూర్చోవాలో తెలియలేదు ఆ అమ్మాయికి.

లోపలకు వెళ్ళి మళ్ళీ అంతలోనే తిరిగివచ్చి "మీది ఏ శాఖమ్మా?"

నిర్ఘాంతపోయి చూచిందా అమ్మాయి. సగం ఆమె మాట అర్థం కాక, సగం ఆ ప్రశ్న వేసిన తీరుకు! ఇంతవరకు ఎవరూ ఆ అమ్మాయిని అలా అడగలేదు!


నోరు తెరచుకు చూస్తున్న ఆ అమ్మాయిని క్షణంసేపు చూచింది నరసమ్మ.


'మనవాళ్ళు కాదు' అనిపించిందామెకు. లోపలకు వచ్చి కూర్చోమంటానికి నోరు రాలేదు.

అప్పటికే ఆ అమ్మాయి ముఖం కందగడ్డలా మారిపోయింది! నరసమ్మగారికి తప్పుచేస్తున్నానేమో అని జీవితంలో మొదటిసారిగా అనిపించింది. కాని తరతరాలుగా వస్తున్న ఆచారాలను కాదనగలదా! ఆ ధైర్యమూ లేదు!

ఏం చెయ్యడానికీ తోచక లోపలకు వెళ్ళి రఘును తట్టి లేపి "వొరేయ్! నీ కోసం ఎవరో అమ్మాయి వచ్చిందిరా!" అంది.

"ఆ! మంజ వచ్చి వుంటుంది. ఆమే రికార్డు ఇవ్వాలి!" అంటూ





పరిగెత్తుకుంటూ వాకిట్లోకి వెళ్ళాడు రఘు.

"రా మంజూ! అలా నిలబడి వున్నావేం? లోపలకు రా!" అంటూ ఆమెను లోపల హాలులో తను పడుకొనే మంచం వాల్చి కూర్చోపెట్టాడు.

"అయ్యో! ఈ పిల్ల ఎవరో? ఏమిటో? తెలియకుండా నా మంచం మీద కూర్చోపెట్టాడు" అని అనుకుంటుంటే-

"మంజూ! ఎంత సేపయింది నువ్వు వచ్చి? నిద్రపోవటంలో నేను కుంభకర్ణుడి వారసుడిని" అని-

"అమ్మా! ఇంటికి నా స్నేహితులొస్తే ఇలాగేనా మర్యాద చేసేది? మంజుని వరండాలోనే నిలబెట్టావు! ఈమె నా క్లాస్‌మేట్ మంజుభాషిణి! చాలా తెలివైన అమ్మాయి" అంటూ పరిచయం చేశాడు.

రెండు చేతులూ జోడించి నమస్కరించిందా అమ్మాయి. ప్రతి నమస్కారం చేస్తుంటే-

"ఏమిటే అలా చూస్తూ నిలబడ్డావు? ఇంటికి వచ్చిన అతిథులకు కాఫీ ఇవ్వాలని తెలియదూ?" అన్నాడు రఘు.

లోపలకు వెళ్ళి కాఫీ తయారుచేసి స్టీలు గ్లాసులో రఘుకు, వంట గది బయట గూట్లో వున్న గాజు గ్లాసులో మంజుకు కాఫీ పోసి తీసుకుని వచ్చింది తను.

తను వెళ్ళేసరికి నవ్వుతూ కబుర్లు చెప్పుకుంటూ వున్నారు రఘు, మంజు. తన చేతుల్లోని గ్లాసులు చూడగానే రఘు మొఖం మాడిపోయింది!

తను కాఫీ గ్లాసులు కింద వుంచి లోపలకు వెళ్ళిపోయింది. కాసేపున్నాక ఎందుకో అప్రయత్నంగా వారి వంక చూచింది గుమ్మంలోంచి.

రఘు చేతిలో గాజు గ్లాసు, మంజు చేతిలో స్టీలు గ్లాసు చూడగానే తన గుండె గుభేలుమన్నది! అయిదు నిముషాలున్నాక మంజు వెళ్ళిపోయింది.

నిప్పు తొక్కిన కోతిలా మండిపడుతూ ఇల్లు పీకి పందిరి వేశాడు రఘు.

"వెధవ ఆచారాలు నువ్వూ! నా పరువు తీస్తున్నావే! ఆ అమ్మాయి ఏమనుకొంటుంది? ఇక జన్మలో మన ఇంటికి వస్తుందా? ఈ విషయం తెలిస్తే నా స్నేహితులు నన్ను అల్లరిచేసి వదుల్తారు. ఇక్ష్వాకుల కాలంలో పుట్టాల్సిన దానివే నువ్వు" అంటూ గోల చేసాడు.

ఎంత బతిమిలాడినా వినకుండా వెళ్ళిపోయాడు. భోజనం చేయకుండా వాడలా వెళ్ళిపోతే ఏదోలావున్నా "పిచ్చి సన్నాసి! పెద్దలు ఏర్పరచిన ఆచారాలు కాదంటానికి మనమెవరం?" అనుకుంటూ పట్టుకారుతో మంజు కాఫీ తాగిన స్టీలుగ్లాసు పట్టుకువెళ్ళి కణకణ మండే పొయ్యిలో పడవేసింది. అగ్నిదేవుడు శుద్ధి చేసాడనుకున్నాక గ్లాసు తీసి లోపల పెట్టింది.

పని మనిషిని పిలిచి మంజు కూర్చున్న మంచం నవ్వారు వూడదీయించి చాకలికి వేయించింది. ఆ గదినిండా పసుపు నీళ్ళు చిలకరించింది. అప్పటికిగాని తన మనసు కుదుటపడలేదు.

సాయంత్రం కాలేజీనుండి వచ్చిన రఘు తనను తిట్టని తిట్టు తిట్టకుండా గంటసేపు తిట్టాడు.

"ఆ అమ్మాయి మంచిది కాబట్టి సరిపోయింది. వేరే ఎవరయినా అయితే యీపాటికి కాలేజిఅంతా టాంటాం చేసి వుండేవాళ్ళు!" అన్నాడు.

ఆ తర్వాత రఘు తనతో చాలా రోజులు సరిగా మాట్లాడలేదు. చీటికిమాటికి ఆ సంగతి ఎత్తి దెప్పి పొడిచేవాడు. వాడెన్నన్నా తనకు కోపం రాలేదు. నిజానికి తను చేసిన పనికి తనకే సిగ్గు వేసింది కూడాను!

"ఎవరైతేనేం? పిల్ల కుందనపుబొమ్మలా వుంది! చిదిమి దీపం పెట్టుకోవచ్చు! ఆ అమ్మాయి నేను చేసిన పనికి ఎంత నొచ్చుకున్నదో?" అనుకుంది తను. సంవత్సరాలనాటి జ్ఞాపకాలు గుర్తొచ్చి నరసమ్మగారి కళ్ళవెంట నీళ్ళు తిరిగాయి.

ఆరోజు తాను ఇంట్లోకి రమ్మని ఆహ్వానించటానికి సందేహించిన మంజు ఇప్పుడు పెద్ద డాక్టరమ్మ! తన కొడుకు రఘు చావు బ్రతుకులమీదవుంటే శక్తి యుక్తులు ధారపోసి బ్రతికించను ప్రయత్నం చేస్తున్నది.

"అంటీ! నువ్వేం దిగులుపడవద్దు! రవికి జ్వరం వచ్చి ఇంటి దగ్గర వుండిపోయాడు. రఘుకు ఏ ప్రమాదం జరుగకుండా నేను చూస్తాను" అంటూ కన్సల్టింగ్ రూమ్‌లోకి వస్తున్న అవుట్‌పేషెంట్లను ఒక్కొక్కరిని చూడసాగింది.

కొంచెంసేపున్నాక సరోజ వచ్చి "డాక్టర్ రఘుగారికి గురకగా వుందమ్మా" అంది.


వెళ్ళి చూసింది మంజు. వూపిరితిత్తులనిండా కఫం పేరుకున్నది. నోటి వెంట నురగలా వస్తున్నది. వెంటనే అతన్ని బోర్లా పడుకోబెట్టించి మంచం కాళ్ళవేపు ఎత్తుగా పెట్టించింది. రఘు వూపిరితిత్తులలో పేరుకున్న నురగద్రవం వెలికి వచ్చింది. కొంతసేపు ఆగి మరలా అలాగే నురగ రాసాగింది. టెంపరేచర్ చూచింది మంజు. నార్మల్ వున్నది. మూత్రం బాగా జారీ అవటానికి మానిటాల్ డ్రిప్ పెట్టి సప్యురెసిమైడ్ ఇంజక్షన్ చేయించింది. ఇన్‌డ్వెల్లింగ్ కాథెటర్ నుండి నిముషాలలో మూత్రం కలెక్టింగ్ బాటిల్‌లోకి రాసాగింది. రఘు వూపిరితిత్తులలో నుండి నురగద్రవం రావడం ఆగిపోయింది! ·

రఘు పరిస్థితిలో మార్పు రాగానే మంజు మరలా కన్సల్టింగ్ రూమ్‌కు వచ్చి రోగులను చూడసాగింది.

వో.పి రోగులను చూడడం అయాక ఇన్‌పేషెంట్లనందరనూ చూచి వచ్చింది మంజు! రవికి జ్వరం వచ్చింది. అతనికి మందులు తీసుకొని వెళ్లాలి అనే గుర్తు వచ్చింది.

అందరకూ వైద్యం చేసే రవికి ఇవాళ వైద్యం అవసరం అయింది!

ధర్మపథం



కార్యసాధనకు అనువైన మార్గం

ఇతరుల వల్ల మనం మన కార్యాన్ని నెరవేర్చుకొనుటకు కాఠిన్యంగాని, బెదరింపులు గాని పనికి రావు. వారికి నచ్చిన మంచి మాటల వల్లనే ఆ పనిని సాధించవచ్చును. ఆ మాటల వల్ల వారికి ఇష్టంలేని పనిని కూడా వారి చేతనే చేయించవచ్చును.

గురుపత్నికై తాను తెస్తున్న కుండలాలను తక్షకుడు అపహరించగా, వాటిని తిరిగి స్వాధీనం చేసుకొనుటకు ఉదంకుడు ఎంతో శ్రమ పడవలసి వచ్చింది. తానెంత ప్ర నేయపడినా, సర్పరాజులు విని ంచుకోలేదు. అతనికి తక్షకునిపై పగ సాధించాలనే సంకల్పం కలిగింది. ఆ ఉదంకుడు జనమే జయమహారాజు వద్దకు వెళ్ళి "రాజోత్తమా! మీ తండ్రియైన పరీక్షిత్తును నిష్కారణంగా తక్షకుడు కరచి చంపాడు. నీవు అతణ్ణి విడువకూడదు. అతనితో పాటు నాగులనందరినీ నశింపజేయడానికి సర్పయాగం చెయ్యడం నీ విధి. దీనివల్ల నీ జనకునికి మనశ్శాంతి కలుగుతుంది" అని సర్పయాగానికి ఆ రాజును ప్రోత్సహించాడు. జనమేజయుడు ఆ యాగానికి తగిన సన్నాహాలు చేసి, మంత్రవేత్తలగు ఋత్విక్కులను యాగానికి నియమించాడు. ఎందరో సదస్యులను ఆహ్వానించాడు. మంత్రాలు చదివి సర్పాలను ఆహ్వానిస్తూ ఉంటే అవి వచ్చి యాగాగ్నిలో పడి హ తమయి పోతున్నాయి. నాగకులమే నశించేస్థితి వచ్చింది. వారు జరత్కారువు వద్దకు పోయి "అమ్మా! నీవు మాత్రమే మమ్ము రక్షింపగలవు. నీ కుమారుడు ఆస్తీకుడు మహాతపశ్శాలి. సర్వ సమర్థుడు. అతడు జనమేజయుని సర్పయాగాన్ని నిలిపి వేయగలడు. నీవు ఆ పని చెయ్య-వలెనని అతనితో గట్టిగా చెప్పు. తల్లి ఆనతిని అతడు ఎంత మాత్రమూ తిరస్కరించడు" అని ఆమెను ప్రార్థించారు. ఆమె "సరే" అని ఆస్తీకునికి ఆ విషయం తెలిపి, నాగులను రక్షించగోరినది.

ఆస్తీకుడు తల్లి యానతి ననుసరించి కొందరు విప్రులతో యాగశాలకు పోయి జనమేజయుని దీవించి సత్కరింపబడెను. 'యాగము నిలుపు' మని అన్నచో ప్రయోజనము లేదని అతడు గ్రహించి, ఆ రాజును, అతని పూర్వీకులను మిక్కిలి ప్రశంసించెను. జనమేజయుని యాగము దేవతలు, పూర్వులు ఒనరించిన యాగము నెంత మాత్రము తీసిపోదని పొగడెను. ఈ ప్రశంసలకు ఆ రాజు పరమానంద భరితుడై "ఏమి కావలెనో కోరుకో" మ్మని అడిగెను. అప్పుడు ఆస్తీకుడు "ఎవడో ఒక్కడు మీ తండ్రి మృతికి కారణమయ్యెనని, అతని వంశమునే నిర్మూల మొనర్చుట తగదు. నీవీ సర్పయాగము నిలిపి వేయవలెనన్నదే నా కోరిక" అనెను. సభ్యులందరును అట్లే పలికిరి. తన వాగ్దానము ననుసరించి జనమేజయుడు సర్పయాగమును నిలిపి వేసెను. నష్టశేషములగు నాగములకు ఊరట కలిగెను.

-బులుసు వేంకట రమణయ్య

శుశ్రుత నర్సింగ్‌హోమ్

బయల్దేరుతుంటే నరసమ్మగారు బిక్కమొహం వేసుకుని వచ్చింది.

"మీరు వెళ్తుంటే నాకు భయంగా వుంది" అందామె.

"లేదమ్మా! ఇప్పుడే వస్తాను! అక్కడ రవికి, వాళ్ళ అమ్మమ్మకి ఇద్దరికీ సుస్తీగా వున్నది. వెళ్ళి వాళ్ళిద్దరి సంగతీ చూచి మళ్ళీ వస్తాను" అని ధైర్యం చెప్పి రవి వాళ్ళింటికి వెళ్ళింది.

సావిత్రమ్మగారు కళ్ళు తెరుచుకుని చూస్తున్నారు. ఆమె బి. పి. మామూలుగా వున్నది. ఆమెకు చేయవలసిన ఇంజక్షన్లు చేసి రవి గదిలోకి వెళ్ళింది.

రవి మంచంమీద మూసిన కన్ను తెరవకుండా అస్తవ్యస్తంగా పడివున్నాడు. టెంపరేచర్ నూటమూడు డిగ్రీ లున్నది.

"రవీ! ఎలా వుంది నీకు" అని అడిగింది. సమాధానంగా "వూ" అని మూలిగాడతను.

కాప్సూలు, టాబ్లెట్ అతనిచేత మింగించి "కొంచెం కాఫీ తాగుతావా?" అని అడిగింది.

వద్దు అన్నట్లు తలూపాడు.

గ్లూకోజు నీళ్లు తెచ్చి అతనిచేత బలవంతంగా తాగించింది మంజు.

"మంజూ! స్నానం చేసిరా! నీకు, గీతకు అన్నం వడ్డిస్తాను" అని భూదేవి కేక వేస్తే వెళ్ళి స్నానం చేసి వచ్చింది.

గీత, మంజు డైనింగ్ టేబిల్ ముందు కూర్చున్నారు. భూదేవి వాళ్ళిద్దరకూ అన్నం, కూరలూ వడ్డించింది. ఇంతలో ఫోన్ మోగుతుంటే వెళ్ళింది మంజు.

(ఇంకా వుంది)

హోదా

— సి.హెచ్.రామమూర్తి

ఆ రోజు రాజీని అత్తగారింటికి తీసుకెళుతున్నారు. ఎంతగా ఆపుకుందామన్నా ఆమె వల్ల కావటంలేదు. కళ్ళ నిండా నీళ్ళు సుళ్ళు తిరుగుతున్నాయి. అప్పుడప్పుడు పమిట చెంగుతో కళ్ళు తుడుచుకుంటోంది. పెళ్ళైన ప్రతి ఆడపిల్లకు సహజంగా కలిగే దుఃఖమే అది. వాళ్ళ వూరికి బస్సు రాదు. వూరికి ఒక మైలు దూరం నడిచి మెయిన్ రోడ్డుకు వచ్చి బస్సెక్కాలి. ఆ బస్సైనా రెండు గంటలకొకటి ఉంది.

రోడ్డు పక్కన వున్న వేపచెట్టు నీడన ట్రంకు పెట్టి మీద కూర్చుని వుంది రాజీ. ఆమె భర్త శేషగిరి అల్లంత దూరంలో సిగరెట్ తాగుతూ బస్సు వచ్చే వైపు దృష్టి సారించి చూస్తూ నిల్చుని వున్నాడు. రాజీ తండ్రి రాఘవయ్య, రాజీకి ఎదురుగా నిల్చుని ఆమెను సముదాయించాలని విఫల ప్రయత్నం చేస్తున్నాడు.

ఇరవై సంవత్సరాల అనుబంధం ఒక్కసారి తెంచేసుకొని వెడుతోంది రాజీ. ఇకముందు తానా వూరికి పరాయిది.

"రాజీ! ఇది ప్రతి ఆడపిల్లకు తప్పనిసరైన దిగులు తల్లీ! కొన్నాళ్ళిలా అనిపించినా, తర్వాత నీకే తెల్సి వస్తుంది. ఈ సంబంధంలోని తీయదనం. పెళ్ళికాని ఆడపిల్లలు పడుతున్న మనోవేదనలు నీకు తెలియనిదా?" అనునయంగా అన్నాడు రాఘవయ్య.

"నాన్నా నా దిగులుకు కారణం నిజంగా నీకు తెలియదా?"

రాజీ ప్రశ్నకు అదిరిపడ్డాడు రాఘవయ్య. ఏం ప్రమాదం జరుగుతుందోనని, ఒకసారి అల్లుడికేసి చూచాడు. అతను వీళ్ళ సంభాషణ విన్నట్లు లేదు.

"రాజీ! ఇది సమయంకాదు. లేనిపోని ఆలోచనలతో నీ జీవితం చేజేతులా నాశనం చేసుకోకు". మందలింపుగా అన్నాడు రాఘవయ్య తన స్వర స్థాయిని తగ్గించి.

"లేదు నాన్నా! నా గొంతు నొక్కి నాకు అన్యాయం చేశావు. నేను ఏమీ చేయలేని ఆడదాన్నైనందు వల్ల నా మనసు చంపుకొన్నాను."

"రాజీ! స్మృతి మించుతున్నావు. నేను నా బిడ్డ శ్రేయస్సు కోరే తండ్రినే గానీ, కిరాతకుణ్ణి కాదు. కొన్ని కొన్ని పరిస్థితులు మొదట చేదుగా, బాధగా వున్నా, పోను పోను వాటి విలువ ఉపయోగం తెల్సి వస్తుంది. నీకు పుణ్యముంటుంది. అనవసరమైన ఆలోచనలతో పండంటి జీవితాన్ని పాడుచేసుకోకు." తీవ్రంగా హెచ్చరించాడు రాఘవయ్య.

"ఏమిటి మామగారూ!" వాళ్ళ సంభాషణ అస్పష్టంగా వినిపించడంతో వాళ్ళిద్దరి వైపు వచ్చాడు శేషగిరి.

"ఏమీ లేదు. అమ్మాయి మమ్మల్ని వదిలి వెళ్ళడానికి దిగులుపడుతూంది." సర్ది చెప్పాడు రాఘవయ్య.

"పోనీ ఆమెకు దిగులు తీరే వరకు కొన్నాళ్ళు ఇక్కడే వుంచుకోండి. నేను వారం, పది రోజుల తర్వాత వస్తాను" శేషగిరి అన్నాడు.

"అదేంటి బాబూ!" ఏనాటికైనా నీ వెంట రావలసిందేగా..."

"అది కాదు. ఆమె అంతలా దిగులుపడుతూంటే తీసుకెళ్ళను నా మనసు అంగీకరించడం లేదు"

"ఇదంతా లోకసహజమే బాబు! ... రాజీ! అల్లుడిగారి మంచితనం చూచావా? ఇకనైనా ఏడుపు మానవే తల్లీ!" విసుగ్గా అన్నాడు రాఘవయ్య.

ఇంతలో బస్సు వచ్చి వాళ్ళ ముందు ఆగింది. రాఘవయ్య బలవంతం మీద రాజీ బస్సులోకి ఎక్కింది. ట్రంకుపెట్టి ఆమెకందించాడు రాఘవయ్య. ఆమె వెనుకనే శేషగిరి బస్సెక్కాడు.

"జాగ్రత్తగా వెళ్ళి రండి" రాఘవయ్య గొంతు బొంగురుపోయింది.

బస్సు బయలుదేరింది.

బస్సు కనుమరుగయ్యే వరకు అలాగే చూస్తూ నిల్చున్నాడు రాఘవయ్య. కొన్ని నిముషాలు మనసు వికలమైంది. తన కూతురు మనసు నొప్పిస్తున్నానేమో అన్న ఆలోచన తొలిసారి మెదిలింది రాఘవయ్యకు. ఆ వేపచెట్టు నీడన కొన్ని నిమిషాలు అలాగే కూర్చుండిపోయాడు.

రాజీ తన కొక్కగానొక్క కూతురు. యుక్త వయస్సులో ఆమెకు కలిగిన కోరికను కాదన్నాడు. అందుకు కారణం "సాంప్రదాయం". రాఘవయ్య పక్కింటిలో వున్న శ్రీధర్‌ను రాజీ ప్రేమించింది. అతను అన్ని విధములా రాజీకి తగినవాడే. కానీ అతని కులం వేరు. ఆ వూరి ఆచారం ప్రకారం కులంగాని వాడిని పెళ్ళిచేసుకొంటే, వూళ్ళోవాళ్ళు వెలివేస్తారు. ఆ భయంవల్లనే రాఘవయ్య రాజీ కోరికను కాదన్నాడు. పరిస్థితి విషమించకుండా వుండేందుకు ఆమెకు వేరే సంబంధం చూచి పెళ్ళి చేశాడు. ఈ రోజు ఆమె అత్తగారింటికెడుతూంది. అక్కడికెళ్ళి తన మనసు మార్చుకోలేక ఏం అఘాయిత్యం చేస్తుందోనని దిగులుపడుతున్నాడు రాఘవయ్య. కొంత తడవుకు కానున్నది కాకమానదులెమ్మని సరిపెట్టుకొని వూరి వైపు సాగిపోయాడు.

అత్తగారింట అడుపెట్టిన రాజీకి ఓ భయంకర గుహలోకి ప్రవేశించినట్లుంది. ఇష్టంలేని మనువు. భర్త ఎంతగా ఆదరించినా, ఆప్యాయతతో చూచినా, ఆమె మనసు తన వూరి వైపు, తన వారి వైపు లాగుతూంది. ఆడపిల్ల మనసులో తొలిసారి ఏర్పడిన ఆ ముద్ర అంత ఘాఢమైనది కాబోలు. ఎదుట నిల్చున్నది భర్తే అయినా, ఆమెకు అతని స్థానంలో శ్రీధర్ కనిపిస్తున్నాడు. ఎంత మరిచిపోదామనుకున్నా ఆమె మర్చిపోలేకుంది. వివాహ వ్యవస్థతో ముడిపడిపోయిన ఆమె జీవితం మరొక రకంగా మల్చుకోవడం ఇక సాధ్యంకానిది. సాంప్రదాయాన్ని ధిక్కరించి ఈ బంధం తెంచుకొని వెళ్ళిపోయిన నాడు ఆమెను కులట, పతిత అని నిందిస్తుంది ఈ లోకం. శ్రీధర్‌తో జీవితం పంచుకోవాలన్న ఒకే ఒక కోరిక వల్ల ఆమె వైవాహిక బంధంలోని విలువను గుర్తించలేకపోతున్నది.

వారం రోజులు గడిచాయి.

రాజీ భర్త శేషగిరి ఆమెను ఎంతో అన్యోన్యంగా చూచుకుంటున్నాడు. కొత్తగా కాపురానికొచ్చిన ఆడపిల్ల మనసు నొచ్చుకోకూడదని, ఎంతో జాగ్రత్తగా వ్యవహరిస్తున్నాడు. అయినా ఆమెలో మార్పులేదు ... ఎప్పుడూ స్తబ్దుగా ముభావంగా వుంటూంది. భర్త కౌగిలి ఆమెకు ధృతరాష్ట్ర కౌగిలిలా వుంది. అతని అనురాగపూరిత మాటలు, ఆమెకు అతనొక వాజమ్మ అనిపిస్తున్నాయి. ఇతరులకు ఎంతో ప్రశాంతంగా నందనవనంలా తోచే శేషగిరి విశాలమైన ఇల్లు ఆమెకు తలుపులు వేయని జైలులా, అశాంతి నిలయంలా వుంది.

ఆ రోజు రాత్రి – ఆమె చాలా తీవ్రంగా ఆలోచించింది. తను ఈ నరకం భరించలేదు. ఈ బంగారు పంజరంలో ఇమడలేదు. లోకం ఏమనుకున్నా, తన భవితవ్యమేమై పోయినా, తను శ్రీధర్ వద్దకెళ్ళి పోవాలి. అతనితోటి ఈ విశాల ప్రపంచంలో ఎక్కడికైనా వెళ్ళిపోవాలి. అతనితోటి ఆనందం పంచుకోవాలి. తను లేకపోతే శ్రీధర్ బ్రతుకలేడు. శ్రీధర్ లేకుండా తను జీవించలేదు. రేపు ఏదొక కారణంగా తను పుట్టింటికని వెళ్ళిపోవాలి." ఆలోచిస్తూంది రాజీ.

"రాజీ! నీకింకా పుట్టింటి మమకారం తీరినట్లు లేదు. రేపు వెళ్ళి వారం రోజులపాటు అక్కడ వుండిరా. నేనే దిగబెట్టి వస్తాను". పక్కన పడుకున్న శేషగిరి అన్నాడు.

మనసెరిగి మసలుకొనే మగని మమకారం

అర్ధంకాలే దామెకు తన కొరిక తీరడానిక భగవంతుడు శేషగిరి నోట ఈ మాట చెప్పించా డనుకుంది

రాజి మళ్ళి పుట్టింటికి బయలుదేరింది తను మెట్టినింటికి ఇక తాను తిరిగిరాదు ఆ విషయం ఆ ఇంట్లో ఎవ్వరికి తెలియదు భర్త కొన్నాళ్ళు బాధపడవచ్చు కానీ అతను మళ్ళి పెళ్ళిచేసు కుంటాడు. హాయిగా వుంటాడు అనుకుంది

అత్తవారింటికెళ్ళిన వారం రోజులకే గుమ్మంలో అడుగుపెట్టిన కూతుర్ని చూచిన రాఘవయ్యకు గుండె గతుక్కుమంది రాజి తల్లి జానకి కళ్ళు పెద్దవిచేసి చూచింది

"రాజి బాగా దిగులుపడింది మామయ్యా' వారం రోజులపాటు ఇక్కడ వుంచి వెళ్ళాలని వచ్చాను. వాళ్ళ ప్రశ్నను వూహించుకున్న శేషగిరి, వాళ్ళు అడగక ముందే అన్నాడు

"రా బాబు! కూర్చో' రాఘవయ్య అనునయంగా అన్నాడు

శేషగిరి వచ్చి కుర్చిలో కూర్చున్నాడు

జానకి వెళ్ళి మంచినీళ్ళు తెచ్చి అతని కందించింది

"బాబు' పశు పక్ష్యాదులలో సైతం ఈ కన్న మమకారం వుంటుంది. కాని భర్త అనే అనుబంధం ఏర్పడ్డాక, ఆ బంధం ముందు కన్న మమకారం లెక్కకు రాదు. ఏ తల్లిదండ్రులైనా తమ బిడ్డకు ఓ మంచి భర్త దొరకాలని అతనితో ఆమె జీవితం హాయిగా ఆనందంగా గడిచిపోవాలని కోరుకుంటారే గాని ఆమె ఎప్పుడూ ఓ చిన్న పిల్లగా తమ కళ్ళముందు వుండాలని కోరుకోరు. కొన్నాళ్ళు బాధనిపించినా కాలక్రమేణా ఆమె తన సంసారం, తన బాంధవ్యం అనే బంధాలపై మోజు పెరిగి ఒక గృహిణిగా మారిపోతుంది. కొత్త దంపతులు ఎప్పుడూ ఒకరికొకరు దూరంగా వుండకూడదు ఈ రోజుకు ఇద్దరూ ఇక్కడ వుండి, రేపు బయలుదేరి మి ఇంటికెళ్ళిపొండి' – రాఘవయ్య అన్నాడు.

"ఫర్వాలేదు మామయ్యా' ఒక్క వారం రోజులు ఆమెను ఇక్కడే వుండనివ్వండి మనసు కుదుట పడ్డాక, నన్ను చూడాలన్న కోరిక కలిగాకనే ఆమెను తీసుకెడతాను ఆమె దిగులుగా ముడుచుకుని కూర్చుని వుంటె నే చూడలేను." సర్ది చెప్పాడు శేషగిరి

ఆ రోజు సాయంత్రమే ఆయన తిరిగి వెళ్ళి పోయాడు.

ఆ రాత్రి రాజి ఏం తప్పటడుగు వేస్తుందోనని భయపడ్డాడు రాఘవయ్య. ఆ రాత్రి అతను మెళుకువగా గడిపాడు రాఘవయ్య వూహించినట్లే రాజి ఒక వేళప్పుడు మంచం మిద నుండి లేచింది శబ్దం కాకుండా వీధి తలుపు తెరుచుకొని, వీధి మలుపులో వున్న రామాలయం వైపు నడిచింది. ఆ చీకటిలోనే రాఘవయ్య ఆమెను అనుసరించాడు.

రామాలయం ప్రాంగణంలో వున్న పొన్నచెట్టు



నడన కూర్చుని వున్నాడు శ్రీధర్ ధైర్యంగా, దొరవగా అతని పద్దకెళ్ళింది రాజి శ్రీధర్ చటుక్కున పైకి లేచి నిల్చున్నాడు

'రాజి' అగు వెనక్కు జరిగాడు శ్రీధర్ చూచినదె తడవుగా తనను ఘాఢ పరిష్వంగనలోకి తీసుకుంటాడనుకున్న రాజి హతాసురాలైంది

పరావకాశది ...యియంగాదు నెను నీ కొసమే



వచ్చాను. నాకున్న భార్య అనే హోదాను కూడా పరిత్యజించడానికి సిద్ధంగా వున్నాను. నన్ను నీ వెంట ఎక్కడికయినా తీసుకెళ్ళు. కులాలు. మతాలు అనే కుశ్చిత బావుకులు లేని, మనది అంటూ మరో ప్రపంచం ఏర్పరుచు కుందాము." ఆవేశంగా అంది రాజీ.

"రాజీ ... మధ్యాహ్నం నీవు నన్నిక్కడ కల్సుకొనమని సంకేతం పంపినప్పుడు, నిన్ను కల్సుకొనడానికి వచ్చింది. నీ కోరిక తీర్చడానికి కాదు ... నా మనస్సు చెప్పడానికి ..."

హోదా...

"శ్రీధర్!" అదిరిపడింది రాజీ.

"అవును రాజీ! మనసా, వాఛా, కర్మణా నిన్ను ప్రేమించినది వాస్తవమే. ఈ సమాజంలో ని కులమత భేదాలనే సాంప్రదాయపు అడ్డు గోడలను ఛేదించుకొని వచ్చి, నిన్ను పెళ్ళి చేసుకొనడం నాకు పెద్ద పనికాదు. కానీ ఆర్థికంగా నేను చాలా బలహీనుడను. లేమితో జీవించడం, అచరణ సాధ్యంకాదు. నీకు ఓ కలిగినింటి సంబంధం వచ్చిందని తెల్సుకున్న తర్వాత, నేను నిన్ను ప్రేమించింది నిజమే అయితే, ఏ ఆటంకము లేకుండా శేషగిరితో నీ పెళ్ళి జరిగిపోవాలనుకున్నాను. పైగా ఇంతకాలం నిన్ను పెంచి పోషించిన తల్లిదండ్రులకు నీ మనసు తెలిసి ప్రవర్తించాలనిపించలేదు. అలాలంటప్పుడు నేను పక్కకు తప్పుకోవడమే మంచిదనిపించింది. రాజీ! అదృష్టవశాత్తు నీవు అపవిత్రురాలివి కాలేదు. నీవు అన్ని యోగ్యతలున్న గృహిణివి. నీకున్న ఆ హోదాను నీవు కాలదన్నుకొని నా వెంట వచ్చి ఏమి సాధించలేవు. మనస్సు ఒక గాజు పాత్ర వంటిది. అందులో ఏభావం నింపుకుంటే, ఆ భావమే మెదులుతుంది. నీవు నన్ను మర్చిపో. నీ పెళ్ళైన రోజుతోనే మన మధ్య వున్న మానసిక అనుబంధం తీరిపోయింది. అందుకే నేనూ పెళ్ళిచేసుకున్నాను ... అనూరాధా!'..." పిలిచాడు శ్రీధర్.

చెట్టు చాటు నుండి ఓ స్త్రీ మూర్తి వాళ్ళ ముందుకొచ్చింది.

"ఈమె నా భార్య. పేరు అనూరాధ. నేను నిన్ను మర్చిపోడానికే ఈ పెళ్ళి ' చేసుకొన్నాను. ఆ చేసుకోవడంలో కూడా ఓ ప్రత్యేకత చూపించాలనుకున్నాను. ఈ అనూరాధ వితంతువు. రెండేళ్ళ క్రితం పెళ్ళైన ఈమె భర్త నెల రోజుల క్రితం చనిపోయాడు. ఆమె బ్రతుకు బఢబాగ్నిపాలు కాకూడదన్న సత్సంకల్పంతో నేనామెను పునర్వివాహం చేసుకున్నాను ..."

"ఛీ ... ఛీ ... విధవను పెళ్ళాడావా?" చీదరింపుగా అంది రాజీ.

"రాజీ! భర్తను వదిలివచ్చిన నీకంటే భర్తను పోగొట్టుకున్న ఈమె హీనురాలు కాదు ..."

రాజీకి చెంప చెళ్ళమనిపించినట్లనిపించింది.

కొద్ది క్షణాలు మౌనం తర్వాత –

"రాజీ! నీకు భర్త వున్నాడు. నీకంటూ ఓ సంసారం ఏర్పడింది. ఆ సంసారం చక్కదిద్దకుంటూ ఆదర్శ గృహిణివనిపించుకో. వయసుకు తగిన కోరికలు మనలో చెలరేగవచ్చు. అవి అదుపుతప్పకుండా కళ్ళాలు వేసి సరైన మార్గాన నడుపుకోవాలి. నీవు ఇలా నన్ను కల్సుకున్నావని ఎవరికైనా తెలిస్తే, నీ జీవితానికి మాయని మచ్చ ఏర్పడుతుంది. నీ భర్త నిన్ను శంకించి నిన్ను పరిత్యజించిననాడు, నీవు సమాజంలో పతితగా మిగిలిపోతావు. వెళ్ళు భార్య అనే పవిత్రమైన హోదాను కాపాడుకో!" అంటూ శ్రీధర్ అనూరాధ చేయి పట్టుకొని చీకట్లో ముందుకు సాగిపోయాడు.

దిమ్మెదరిగిపోయిన రాజీ కోలుకొనేసరికి రెండు నిమిషాలు పట్టింది. ఆమె భుజం మీద వాత్సల్య పూరితమైన చేయి పడింది.


"రాజీ ... పద ..." అని ఆమెను ఇంటికి నడిపించాడు రాఘవయ్య.

ఆ మరు రోజే రాజీ అత్తగారింటికి బయలు దేరింది. □


ప్రెస్టీజ్

ప్రెషర్ పాన్


దీనితో వండిన భోజనం తింటే ఎంత సంతృప్తికలుగుతుందో దీనితో వండడం కూడా అంత సంతృప్తికరంగాను వుంటుంది!




వేపుడు




హెచ్చు వేపుడు



సాచ్



ప్రెషర్ కుక్



బిర్యానీని చాకచక్యంతో వండండి. లేదా గ్రుడ్డును వేగంగా వేపండి. లేదా పూరీని చక్కగా పొంగించండి. మరి కూరను చకచక తయారుచేయండి. అన్నీ నిమిషాలమీద. ప్రెస్టీజ్ ప్రెషర్ పాన్ అంతటి బహుళ ప్రయోజనకారి అన్నమాట. అది అంత వాటంగా, వసతిగా వుంటుంది. దీనిలో మీరు వేపుడు, హెచ్చు వేపుడు, దోరవేపుడు మరియు ప్రెషర్ కుకింగ్ చేయవచ్చు:

ఒక్క ప్రెస్టీజ్ ప్రెషర్ పాన్ మాత్రమే నూటికి నూరు పాళ్ళ భద్రతను సమకూర్చగల అద్వితీయమైన గాస్కెట్ రిలీజ్ సిస్టంను కలిగియున్నది.

ఇప్పటికే ప్రెస్టీజ్ ప్రెషర్ కుక్కర్ మీవద్ద వుండివుంటే, మూత లేకుండా దీనిని కొని ఎక్కువగా సొమ్ము ఆదాచేసుకోండి. లేదా సొంత మూత కలదానిని కొనండి. ఈ ప్రెషర్ పాన్ మీకోసమే మరి.

Prestige PRESSURE PAN ©

ttk తయారీ.

MAA (S) PP1B TEL 84

వ్యక్తిగతం



డెన్ని మెక్ క్రారీ వయసు 38 సంవత్సరాలు, బరువు 814 పౌన్లు (370 కి. గ్రా.), ఎత్తు ఆరు అడుగులు. అమెరికాకి చెందిన ఈయన బరువు ఎక్కువ ఉన్నవారు దానిని తగ్గించుకోడానికి కొన్ని వ్యాయామాలని సూచిస్తూ ఒక పుస్తకాన్ని రాస్తున్నారట. ఆ పుస్తకంలో తాము సూచించిన ఒక వ్యాయామం గురించి చెబుతూ దాన్ని చేయడం ఎలాగో ప్రదర్శిస్తున్న దృశ్యాన్ని బొమ్మలో చూడవచ్చు. కవలలతో ప్రపంచంలో అతి బరువైన వ్యక్తిగా ఈయన పేరు గిన్నీస్ బుక్‌లోకి ఎక్కింది ... □



లూసియానాకి చెందిన రోమన్‌కాథలిక్ మతాచార్యుడు గిల్‌బర్ట్‌గాతె (40)ని ముక్కు పచ్చలారని 35 మంది బాలురపై లైంగిక అత్యాచారాలు చేసినందుకు కారాగారంలో పెట్టారు. "టైమ్స్ఆఫ్ అకాడియానా"లో జేసన్‌బెర్రి ఇలాంటి సంఘటనలే మరికొన్ని చోట్ల కూడా జరిగాయని రాశారు. పవిత్రతకి మారుపేరైన మతాచార్యులు, మత బోధకులు ఇలాంటి అకృత్యాలకి, అత్యాచారాలకి పాల్పడితే ఇక ఈ మానవ సమాజానికి నిష్కృతి లేదనిపిస్తున్నది. గాతేలా ప్రవర్తించిన మరికొందరి వివరాలని "ది నేషనల్ కాథలిక్ రిపోర్టర్" పేర్కొన్నది. ఫాదర్ మెక్‌బల్ట్ జెల్ అనే ఆయనకి 15 ఏళ్ల బాలునిపై అత్యాచారం చేసినందుకు 7 సం. జైలుశిక్ష విధించారట. వైట్‌లేక్‌కి చెందిన ఫాదర్ డేవిడ్ బోయియాపై ముగ్గురు పిల్లలమీద అత్యాచారం చేసినందుకు విచారణ జరుగుతూ ఉన్నది. రోడే దీవిలో మతాచార్యుడు హెన్రీలీచ్ మీదకూడా ఇలాంటివే 8 కేసులు ఉన్నాయట. మరొక మతబోధకుడైన విలియం కానెల్‌పై 24 కేసులు విచారణ జరుగుతున్నాయట! తమ పిల్లలపై ఈ విధంగా అత్యాచారాలు జరిపే మతబోధకులపై తలిదండ్రుల దావాలు నానాటికి పెరుగుతున్నాయని 'రిపోర్టర్' సంపాదకుడు థామస్ ఫాక్స్ తీవ్రమైన విచారాన్ని వెలిబుచ్చారు.... □

వారఫలం

16-8-1985 శుక్రవారం మొదలు 22-8-1985 గురువారం వరకు

★ **మేషం :** గ్రహ మండలిలోని మార్పులు ఈ వారం మీకు అనుకూలదాయకాలు. బాగా పరిచితుల వలన ఏదో ఉపకృతి పొందనున్నారు. వృత్తి బాగా భాసింపగలదని గ్రహించాలి. వారాంతం సర్వ రంగాలలో శుభదాయకం. స్త్రీలకు : సర్వవిధాలా మేలైన వారం, గమనించండి.

★ **వృషభం :** "వారం వారం" ఇదేనా ఫలం? అనుకోరాదు. జరిగిన కొన్ని వారాలకన్నా విజయప్రదమైన వారమే. ధన సంపాదనకు అనుకూల సమయం. వ్యవహార పరిష్కారానికి గ్రహానుకూలత గలదు. "జాయింటు" వ్యాపారం చేసే వారైతే అతి జాగ్రత్తగా ప్రవర్తించాలి. స్త్రీలకు : ధనలబ్ధి, వృత్తియందు వృద్ధి, నూతనాంశాలు గ్రహింప గలుగుతారు.

★ **మిథునం :** ఉద్యోగంలో చెప్పదగిన అనుకూలత ఏర్పడుతుంది. చాల మందికి దూర దేశ ప్రయాణాలుంటాయి. విద్యా ప్రమాణం అభివృద్ధి నందగల అవకాశాలున్నాయి. ఎంతో కాలంగా యత్నించి విఫలులైనారుగా వాహన విషయం? ఈ వారంలో నెరవేరటం గమనించగలరు. స్త్రీలకు : ధనలబ్ధి, కృషియందభివృద్ధి.

★ **కర్కాటకం :** సులభంగా అన్ని వ్యవహారాలు నెరవేరుతాయి. రాజకీయంగా మీ అభిమతం నెరవేరుతుంది. వైజ్ఞానికంగా మీకు పెంపు, కళా ప్రావీణ్యత వికాసవంతం కావటం గమనించగలుగుతారు. అప్రయత్నంగా ఆదాయముంటుంది. స్త్రీలకు : బంధువుల రాకపోకలతో వారం గడచిపోతుంది. శుభ చర్చలతో కాలం గడుపుతారు.

★ **సింహం :** ఇటీవల ఒకటి రెండు మార్లు యత్నించి ఒకానొక విషయంలో విఫలులైనారుగా! మీలో నిరుత్సాహత కూడా కలిగింది. అనవసరమైన ఉద్రేకతకు లోనైనారు. ఈ వారం ఓర్మితో సంచరించి నాలుగు పనులు చక్కబెట్టుకోండి. స్త్రీలకు : ఇతరుల చేతినుండి రావలసిన సైకం అందటం గమనిస్తారు. అధిక వ్యయానికి గురికావలసి ఉంటుంది.

★ **కన్య :** గ్రహానుకూల్యత గల దినం. ఉత్తమ ఫలదాయకం. రచనా విధానానగాని, సంగీత పరంగా గాని పేరు తెచ్చుకొంటారు. శ్రద్ధతో వ్యాపారం చేసి చక్కని లాభాలు గడించ గలుగుతారు. వారంలోనే తరచు ప్రయాణం చేయవలసిన అగత్యముంటుంది. స్త్రీలకు : శుభకార్యాల నిమిత్తం ప్రయాణించటం. ఉద్యోగాభివృద్ధికై పాటు పడటంతో వారం గడచి పోతుంది.

★ **తుల :** విశేషంగా వ్యయాన్ని సూచించే వారం. అందుకు తోడు బంధుమిత్రుల తాకిడి అధికం. అధికారుల వలన జరుగవలసిన పనులు సాంగంగా నెరవేర గలవు. కాని మీరు అధిక శ్రమకు గురికానున్నారు. స్త్రీలకు : సాహితీరంగాన కొందరకు ధనాదాయ మున్నది. నూతనాంశాలు గ్రహించే అవకాశ మున్నది.

★ **వృశ్చికం :** రాజకీయంగా పరిభ్రమించే వారికి తలచిన కార్యాలు చిటికెలో నెరవేరగలవు. ప్రభుత్వపరంగా నెరవేరవలసిన కార్యాలున్నా అంతే. సభా గౌరవం, పత్రికా గౌరవం అనుభవించగలరు. ఆదాయాన్ని మించిన ఖర్చు ఉండనే ఉన్నది. స్త్రీలకు : అధికరాబడి అంతకు అంత వ్యయం, ఉద్యోగముందు పెంపు చేకూరగల వారం.

★ **ధనుస్సు :** మీ అభీష్టం నెరవేరుతుంది. వ్యవహారం "కోర్టు" మూలంగా గాక, మధ్యవర్తిత్వం ద్వారా నెరవేరగలదు. ఎంతో కాలంగా అందని ద్రవ్యం, వారాంతాన అనాయాసంగా అందటం మీకు ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది. స్త్రీలకు : వృత్తియందు రాణింపు, హితుల వలన పెంపు, నూత్నమార్గాన రాణింపు గలవారం.

★ **మకరం :** గత కొన్ని వారాలకన్నా మిన్నగా ధనాదాయం చేకూరుతుంది. నటకులకు, గాయకులకు, చిత్రరంగ నిర్మాతలకు, భారీ వ్యాపారం చేసే వారికి అనుకూలత చేకూరగలదు. ఆదాయ మెలా ఉన్నా అధిక శ్రమకు గురికానున్నారు. కొందరకు విద్యావిషయంగా పెంపు. స్త్రీలకు : ఉద్యోగమందు పెంపు.

★ **కుంభం :** ఎంతకాలంగానో ఆశించిన వస్తు సేకరణ, ధనాదాయం ఈ వారం లభ్యం కానున్నది. విలువగల వస్తువులు సేకరించుకో గలుగుతారు కూడ. గనులందు, కార్ఖానాలందు శ్రమించేవారికి ఉత్తమ రోజులు. స్త్రీలకు : వృత్తియందు మార్పు రాగలదు. కొందరకు గృహమార్పు కూడ చెప్పదగిన అంశం.

★ **మీనం :** వ్యవహారరీత్యా ఉత్తమకాలం. మాట చెలామణికి, రాబడికి, ఆనందానికి, వస్తు విక్రయ రూపాన లాభం గడించుటకు అనుకూల కాలంగా గుర్తించి, శ్రమించండి. స్త్రీలకు : చాల మందికి వ్యవహారరీత్యా విజయ సూచన, కొందరకు ఆరోగ్యభంగం కాగలదేమో జాగ్రత్త! చుట్టు ప్రక్కల వారితో గొడవలు రాకుండా చూచుకోవలసిన అగత్యమున్నది.

—విద్వాన్ కోట సత్య రంగయ్య శాస్త్రి

అసలైన తెలుపు ఏమిటో... ప్రపంచానికి చూపండి



ఉత్తమం... ఉత్తమం... తెలుపులో సర్వోత్తమం!

డెట్ మీకు అందిస్తుంది ఎంతో ఎక్కువ. దీని క్రొత్త రేపర్ ఎంతో అందమైనది. ఆకర్షణీయమైనది. తీసి చూడండి, లోపల మరో ఆశ్చర్యం — ఉల్లాసకరమైన మనమోహక పరిమళం. అంతేకాదు, డెట్‌లో నిండి వున్నది ఎంతో ఎక్కువ తెలుపు శక్తి. మరి రండి, డెట్ ప్రపంచంలో అడుగిడండి. స్వయంగా చూడండి, అందరికీ చూపండి. డెట్ తెలుపు...అసలైన తెలుపు!

Shilpi DM 9A/84 Tel.

కాళ్ళకింద నిచ్చెనలు

కెప్టెన్ షేక్ మౌలాలీ

పదో తరగతి అరడజనుసార్లు తప్పిన సుబ్బారావు ఇంటిలో యిమడక వీధిన పడ్డాడు. ఏ పని చేతకాక, ఆకలికి అలమటిస్తూ, దిక్కు తోచని సమయంలో "కుళాయి గుర్తుకే మీ ఓటు ముద్ర!" అంటూ ఓ గుంపు ఎదురైంది. అంతే! సుబ్బారావు వారి వెంట నడిచాడు. రోజుకు రెండు పూటలు భోజనం, కాఫీ టిఫిన్లతో పాటు కొంత కూలి కూడ గిట్టుబాటయింది.

సుబ్బారావు అదృష్టం 'బీడులో' పడిన 'ఆబోతు' లాగ అయింది. ఎలక్షను మీటింగుల్లో ఎప్పుడైనా, ఎక్కడైనా నాయకులు సమయానికి రాకపోతే తనే నాయకుడిగ చలామణి అయి, అప్పుచెప్పిన ఉపన్యాసాన్ని ధారాళంగ మైకు ముందు ఏమాత్రం బిడియం లేకుండా దంచేసేవాడు. అవినీతిని, అరాచకత్వాన్ని అణచి వేయవలసిన అవసరముందని నొక్కి చెప్పేవాడు. పంచాయితీబోర్డు సభ్యుడు నుండి మంత్రివర్యుల వర కు అతని విమర్శకు గురికాక తప్పింది కాదు.

ఎలక్షన్లు అయిపోయాయి. గొంతు చించుకొని సుబ్బారావు సంపాయించుకుంది కాస్త కరిగిపోయింది. తిరిగి వీధులే శరణ్యమయినాయి.... చదువు లేదు... ఒళ్ళు వంచి పని చేయ లేడు.. కడుపులో ప్రేవులు గొడవ పెడ్తున్నయి. ఆలోచించ సాగాడు. తనలాంటి వాళ్ళకు రాజకీయాల్లో తప్ప మరెక్కడా భవిష్యత్తు లేదని నిర్ధారించుకున్నాడు.

అలా ఆలోచిస్తూ నడుస్తుండగా తను బురదలో ఉన్నట్లు తెలుసుకొని క్రింద చూశాడు. నిజమే ... వీధికి అడ్డంగ మురికినీరు ప్రవహిస్తుంది. వెంటనే, పది రోజుల నాడు తను చేసిన ఎలక్షను ఉపన్యాసము జ్ఞప్తికి వచ్చింది –"మహాశయులారా! మా పార్టీ అధికారానికి వస్తే ఎక్కడా మట్టి లేకుండ చేస్తాం... అంటే, అన్ని వీధులలో సిమెంటు రోడ్లు వేస్తాం. మురికివాడలను నిర్మూలించి వాని స్థానంలో అందరికి ఆధునిక సౌకర్యాలతో కొత్తగా బిల్డింగులు కట్టించి యిస్తాం. అంతేకాదు... ఇంటికొక ఎ. సి. పెట్టిస్తామంటే నమ్మండి! ఈ నాడు వీధికొక నీళ్ళ కుళాయి కూడలేదు. మేము గెలిస్తే ప్రతి యింటికి ఉచితంగా నీళ్ళ పంపు బిగిస్తాం. ఇక మీదట పాల ప్యాకెట్ల కొసరం మీరు క్యూలో నిలబడవలసిన అవసరముండదు. ఉత్పత్తిని పెంచి మీ యిళ్ళకే సరాసరి పాలు వచ్చేలా చేస్తాం.... అంటే పాల గొట్టాలు ప్రతి యింటికి ఏర్పరుస్తాము. కనుక ఎవరికి కావలసినన్ని పాలు వారు పట్టుకొనవచ్చును. అంతేకాదు... పాశ్చాత్య దేశాలలో లాగ గొట్టముల ద్వారా వంటగ్యాసు సప్లయి చేస్తాం! అయితే గ్యాసుకు

ఏమీ డబ్బు చెల్లించనక్కరలేదు. ఈ విషయంలో మీకు కొంత ఆశ్చర్యం కలుగవచ్చు... గ్యాసు ప్రకృతి యిచ్చిన వరం, సహజ సిద్ధంగ లభించే సంపద. దానిని అమ్మటం నేరం! క్రొత్తగా కర్మాగారాలు నెలకొల్పి (ఏ కర్మాగారాలో ఎవరికీ తెలియదు) యింటికొక ఉద్యోగం యిస్తాం... కొన్ని దేశాల్లో పాచకులు కార్లల్లో తిరుగుతున్నారని వినికిడి ... మేము గెలిస్తే అధమ పక్షం స్కూటర్లు కొని యిస్తాం!"

సుబ్బారావు నవ్వుకున్నాడు.. నలుగుర్ని చేర్చాడు. మురికినీరు వీధిలో ప్రవహించినందు వలన వచ్చే అనర్థాలు ... ఈగలు, దోమలు చేరటం, బోదకాలు, టి. బి. యింకా వివిధ అంటువ్యాధులు ప్రబలటం గురించి వివరంగా చెప్పాడు. వారందరినీ తీసుకొని మునిసిపాలిటీ ఆఫీసుకు వెళ్ళాడు.

చుట్టు పట్ల గ్రామాల నుండి పనులు వెతుక్కుంటూ వచ్చి నగరం చుట్టూ ప్రజలు చేరిన కారణంగా మురికివాడలు పెరుగుతున్నాయనీ, వీటిని బాగు పర్చటానికి తాము శక్తివంచన లేకుండా ప్రయత్నాలు చేస్తూనే ఉన్నామనీ, నీటి సరఫరా, స్కూలు, వైద్య సౌకర్యాలు వారికి అందుబాటులో ఉన్నాయనీ, సదరు సుబ్బారావు గారి

డిమాండ్లు అన్నీ తీర్చాలంటే ఉన్న నిధులు చాలవని, నిధుల కొసరం పన్నుల భారం పెంచితే నగర ప్రజలలో అలజడి ప్రారంభమవుతుందనీ, గ్రామీణులు తమ ఊరు వదలి నగరములకు వలస రాకుండా సుబ్బారావు లాంటి నాయకులు వారికి అక్కడే జీవనోపాధి పథకాలు చూపించటం మంచిదని ... విన్నవించుకున్నారు. మునిసిపాలిటీ వారు.

కాని లాభం లేకపోయింది. ఆఫీసుకు ఎదురుగా ఒక షామియానా వేయాలని ఆదేశించాడు సుబ్బారావు. తలా ఒక పావలా చందా వేసుకొని షామియానా నిలబెట్టి, మిగిలిన డబ్బులతో ఒక దండ కొనుక్కు వచ్చి అతని మెడలో అలంకరించారు. మధ్యాహ్నం రెండు మసాలా దోసెలు, మూడు సార్లు 'టీ', ఒక కూల్‌డ్రింకు, ఒక కొబ్బరిబోండా గిట్టుబాటయాయి సుబ్బారావుకు. సాయంకాలం కాగానే ఎవరి యింటికి వారు వెళ్ళారు.

'రాత్రికి భోజనము చేయాలా వద్దా!' అని ఆలోచిస్తూ నడుస్తున్న సుబ్బారావు ప్రక్కన కారు వచ్చి ఆగి, తలుపు తెరుచుకుంది. "ఎక్కండి సుబ్బారావుగారు!" అన్నదో గొంతు అందులోంచి: తన అదృష్టాన్ని తనే నమ్మలేకపోయాడు. తన జన్మలో కారు ఎక్కటం అదే ప్రథమం. పైగా 'గారూ!' అనే సంబోధన.

"చూడండి సుబ్బారావుగారూ! మా గొడవలతో ముందే సతమతమౌతున్నాము. ఇంకా మీ దుమారం ఎందుకు? ప్రతిపక్షం వారు అవిశ్వాస తీర్మానానికి ప్రయత్నం చేస్తున్నారు. ఇలాంటి సమయాల్లో మీలాంటి వారు మాకు సహకరించాలి!" అంటూ ఆ అవ్యక్త వ్యక్తి జేబులో ఒక కవరు దురిమాడు.

కారులోంచి దిగి కవరు తీసి చూచాడు సుబ్బారావు... పది వంద రూపాయిలు నోట్లు. అంటే ఆ రోజు తన సంపాదన ...వెయ్యి రూపాయిలు... తన తెలివికి, అదృష్టానికి మురిసిపోయాడు.

మరురోజు ఉదయం కూడ గూడెంవారు ఎవరూ పనికి పోలేదు. అంతా షామియానా క్రింద కూర్చున్నారు. కడుపు నిండా అల్పాహారం సేవించి వచ్చిన సుబ్బారావు మెడలో పూలహారం ఒకటి పడింది.

రెండు గంటల అనంతరం ఆఫీసులోకి వెళ్ళాడు సుబ్బారావు. అరగంట తర్వాత తిరిగి వచ్చాడు. అందర్నీ చేరబిలిచి –"ఛైర్మన్ గారు నిన్న ఉన్నంత కటువుగా లేరు. వచ్చే వారం కౌన్సిలులో మన విషయం ప్రవేశపెట్టి పని పూర్తి చేస్తామన్నారు. మనం కూడ తెగేదాక లాగ కూడదు. తను పది రోజులన్నాడు కదా! ఒకనెల చూద్దాం! ఈ లోపల పని పూర్తి కాకపోతే అప్పుడు తప్పక భరతం పడదాము... అంటే నిరాహారదీక్షలు, పికెటింగ్ వగయిరాలు!" అన్నాడు.

"అదేదో మాకు తెల్వదు బాబూ! నిన్నటి నుండి పనికి పోకుండ నీయంటబడున్నాం. నువ్వేం చెప్తే అదే సేత్తాం." అన్నారు గూడెంవారు.

"అయితే మనమంతా ఒక పని చేయాలి!మునిసిపాలిటీ వారు మొదలు పెట్టే వరకు వేచి ఉండకుండ మనమంతా శ్రమదానం చేయాలి. అంటే అక్కడున్న మట్టినే సరిచేసి నీరు పోయేలా

చేయాలి!" అన్నాడు సుబ్బారావు.

సరేనంటే సరేనని తలా ఓ పారా పలుగు పుచ్చుకొని మురుగునీరు పోయే మార్గం చేశారు.

"చూశారా విచిత్రం! మీలో శక్తి, అంటే బలం ఉంది. కాని చైతన్యం లేదు. ఆలోచనా జ్ఞానం శూన్యం. దాన్ని ఆసరాగా తీసుకొని సమాజంలో కొందరు మిమ్మల్ని దోచుకుంటున్నారు. పొద్దు పొడవక ముందే పనిలోకి వెళ్తారు. చీకటి పడ్డాక కాని తిరిగి రారు. కాని మీ జీవన విధానంలో మార్పు లేదు. ఈ పూరి పాకల్లో, ఏ సౌకర్యము లేని అనాగరిక జీవనం సాగిస్తున్నారు. కడుపు నిండ తిండి, ఒంటి నిండ బట్టకు కూడ నోచుకోలేక పోతున్నారు!" ఆవేశంగా పల్కిస్తున్నాడు సుబ్బారావు.


గూడెం వారికి అతను చెప్పేదేమిటో అర్థంకాక ఒకరి ముఖాలొకరు చూచుకున్నారు. అది గమనించిన సుబ్బారావు "నేను చెప్పేది పూర్తిగ అర్థంకావాలంటే మీరు కొంత ఎదగాలి. అప్పటి వరకు నేను మీతోనే అంటే గూడెంలోనే ఉంటాను." అన్నాడు.


గూడెం మధ్యలో ఒకపాక వెలిసింది. దానికి 'చైతన్యశాల' అని పేరు పెట్టాడు సుబ్బారావు. అంతా కలిసి దాన్ని శుభ్రంగ అలికారు. అందులో నాలుగు చాపలు పరిచారు. కొన్ని పత్రికలు, మరికొన్ని ఏవేవో పుస్తకాలు అందులో వెలిశాయి. వాటిల్లో విషయాలు చదివి వారందరికి వివరించటం మొదలు పెట్టాడు– చైతన్యరావు. (సుబ్బారావు చైతన్యరావుగా పేరు మార్చుకున్నాడు.)- హక్కులు-వానిరకాలు, వానిని ఎలా కాపాడుకోవాలి....మున్నగు విషయాల మీద ధారాళంగ ఉపన్యసించేవాడు.

'చైతన్యశాల' నిర్వహణకు 'చైతన్యరావు' బత్తిమునకు కలిసి ప్రతి కుటుంబము వారు నెలకు ఐదు రూపాయల చొప్పున రుసుము చెల్లించసాగారు. దానికి 'చైతన్య ఫండు' అని పేరు పెట్టారు.

ఒకరోజు తనకారు డ్రైవరు, టాంకు నుండి పెట్రోలు దొంగిలించినందుకు గట్టిగా మందలించాడు యజమాని. అది తెలిసిన చైతన్యరావు దానిని ఘోర అవమానంగ భావించి 'చైతన్య సేన'ను (గూడెం వారిని) తీసుకొని కారు యజమానిపై విరుచుకు పడ్డాడు–" ఏదైనా నష్టం జరిగిన పక్షంలో కోర్టులో కేసుపెట్టాల గాని, సాటిమానవుడ్ని అవమానించటం హింస, దురహంకారం, దౌర్జన్యం, దోపిడి!" అని ఏదేదో ఉద్ఘాటించాడు. చివరకు యజమాని చేత డ్రైవరుకు క్షమాపణ చెప్పించి గాని వదలలేదు.

క్రమంగా చైతన్యరావు ఖ్యాతి పట్టణ పరిధి దాటి రాష్ట్రంలో నలుదిశల వ్యాపించింది. చైతన్యశాలలో ఫోనుకూడాపెట్టించాడు. ఎక్కడ 'ఏధర్నా' జరిగినా, ఊరేగింపుల్లో జనం కావలన్నా, మీటింగులకు వాలంటీర్లు అవసరమున్నా–చైతన్యరావుకు ఫోను





డి. ఆర్– రాజంపేట

లెప్రాసీ అంటువ్యాధి కాదా? దీనికి మంచి వైద్యము మరియు పరిశోధన గల కేంద్రములు ఎక్కడ వున్నాయో తెలియజేయండి.

● లెప్రాసీ అంటు రోగమే అయినా, ఈ రోగం "అంటు" కోవటానికి చాలా ఏళ్ళు పడుతుంది. అదిగాకుండా లెప్రాసీతో బాధ పడే వారందరి దగ్గర నుంచి ఈ రోగం ఇతరులకి "అంట"దు. లెప్రోమేటస్ లెప్రాసీ అనే రకంతో బాధపడే వారి వద్ద నుంచి ఈ రోగం వచ్చే అవకాశం ఎక్కువ. అయితే కుష్ఠు రోగులలో ఈ రకం వారి శాతం 15 మాత్రమే! ఈ రోగం ఎలా "అంటేది" ఇంతవరకూ తెలియదు.

మనదేశంలో కుష్ఠురోగ చికిత్సకి లెప్రాసీ కంట్రోలు యూనిట్లు ఉన్నాయి. మీ ప్రాంతంలో కూడా ఒకటి ఉండే ఉంటుంది. చెంగల్పట్టులోని సి. ఎల్. టి. ఆర్. అయి. మొదలయినవి ఈ రోగానికి గాను ఎన్నో పునఃపరిశీలనా, చికిత్సా కార్యక్రమాలను నిర్వహిస్తున్నది.

ఎం.యస్. యన్– తాడేపల్లిగూడెం

నా వయసు 19 సంవత్సరములు. నాకు అప్పుడప్పుడు గుండెలో నొప్పి వచ్చుచున్నది. గుండె వేగంగా కొట్టుకుంటుంది. డాక్టర్ వద్దకు వెడితే అన్ని పరీక్షలు చేసి, ఇ. సి. జి. తీసి గుండెకు ఎటువంటి జబ్బు లేదని చెప్పారు. నాకు ఈమధ్య సైకిల్ స్పీడుగా తొక్కుతుంటే ఆయాసము వస్తుంది. ఈ విషయం డాక్టరుగారికి చెప్తే గుండె నీరసముగా వుండటం వలన వస్తున్నదని అన్నారు.

● ఆహారం క్రమబద్ధంగా తీసుకుంటూ, దానికి తగిన వ్యాయామంచెయ్యటం వల్ల ఇటువంటి లక్షణాలు రాకుండా చూసుకోవచ్చును. గుండె నీరసపడి పోవటం అంటూ ప్రత్యేకంగా ఏమీ లేదు. హృద్రోగాలు ఏవీ లేవని నిర్ధారించుకొంటే చాలు.

ఎ. వి. బి. ఆర్– కాకినాడ

మా బంధువుల అమ్మాయి వయసు 17 సంవత్సరములు. ఆమె విపరీతమైన అరికాళ్ల మంటతో బాధపడుతున్నది. ఎన్ని ఎక్స్‌రేలు తీయించి మందులు వాడినా లాభము లేకపోయింది.

● అరికాళ్ల మంటకి కారణాలు ఎక్స్‌రే తీస్తే కనబడవు!

రక్తంలోని గ్లూకోజు ప్రమాణం ఎంత ఉన్నది, మూత్రంలో గ్లూకోజు ఉన్నది లేనిది పరీక్షింప చేసుకోవాలి. వీటి వల్ల మధుమేహం ఉన్నదీ లేనిదీ తెలుస్తుంది. ఉంటే దానికి తగిన చికిత్స వైద్యులు పర్యవేక్షణలో జరగాలి.

విటమిన్ "బి– కాంప్లెక్స్" అందులోనూ ముఖ్యంగా విటమిన్ బి, లోపం వల్ల అరికాళ్ల మంటలు వచ్చే అవకాశం ఉంటుంది.

కొందరికి మాత్రం ఏ కారణమూ లేకుండానే మానసిక బలహీనత వల్ల కూడా ఇలా "మంటలు" రావచ్చును.

ఎస్. యమ్. బి– గుంటూరు

నా వయస్సు 46 సంవత్సరములు. నేను 12 సంవత్సరముల క్రితం ఆపరేషన్ చేయించుకున్నాను. అప్పటి నుంచి ఒళ్లంతా నొప్పులతో బాధపడుతున్నాను. చాలమంది డాక్టర్ల దగ్గర మందులు తీసుకున్నాను కానీ తగ్గలేదు.

● ఇలా కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేయించుకున్న వారు మానసిక బలహీనత వల్ల, తర్వాత వచ్చిన రోగాలన్నీ అందువల్లే వచ్చినట్లు అనుకోవటం జరుగుతున్నది. ఇది అపోహ మాత్రమే! ఆపరేషన్‌కి ఈ నెప్పులకి సంబంధం లేదు. వైద్యుల చేత పరీక్షింప చేసుకొని తగిన మందులు వాడండి.

డి. వి. ఆర్– ఖుర్దారోడ్

నాకు నోరు, కాళ్ళు, చేతులు వంకర అయిపోయినవి. వాటి కోసం చాలా మందులు వాడాను. కానీ తగ్గలేదు. ఆ జబ్బు ఏమిటో, నివారణ ఏమిటో వ్రాయవలెను.

● దీనిని హెమిప్లీజియా అని అంటారు. మీరు కుడి చేతివాటం ఉన్న వారు గనుక ఎడమవైపు మెదడులో రక్త సరఫరా కుంటుపడినప్పుడు ఇలా చేతులు, కాళ్ళు స్వాధీనం తప్పటం, మాటపడిపోయి నోరు ఒక వైపుకి వంకర పోవటం జరుగుతుంది.

ఇలా జరిగిన వెనువెంటనే ఆస్పత్రులలో చికిత్స చేయించుకొంటే చాలా మటుకు ఈ లక్షణాలు తగ్గే అవకాశం ఉంటుంది.

శరీర వ్యాయామం చేయటం వల్ల పరిస్థితి మెరుగవుతుంది. □

వచ్చేది. అంతే చైతన్యసేన విరుచుకు పడేది. అందరికీ ఏదో కొంత 'కూలి' గిట్టుబాటయేది. దీని వలన కొందరు తమ వృత్తులు కూడ మానివేసి, 'ఎప్పుడు ఎక్కడ తమకు డిమాండ్ వస్తుందా!' అని చూడసాగారు. గూడెంపేరు 'చైతన్యపురి' అని మార్చారు.

మూడు సంవత్సరాలు గడిచాయి. ఆ పట్టణ ముఖ్యకూడలిలో వేయి గజాల స్థలంలో మూడంతస్తుల భవనం లేచింది. ఆ భవనం ఎంత డబ్బు మింగిందో దాని యజమాని చైతన్యరావుకు, దగ్గరుండి కట్టించిన ఇంజినీరుకు మాత్రమే తెలుసు.

ప్లాను గియటం నుండి భవన నిర్మాణం వరకు చక్కగా తీర్చిదిద్దిన ఇంజినీరును అభినందించాడు

కాళ్ళక్రింద నిచ్చెనలు

చైతన్యరావు.

"మీరేమి అనుకొనకపోతే ఓ మాట అడగమంటారా!" అన్నాడు ఇంజినీరు.

"ఒక్కటేమిటి! వెయ్యి అడగండి, చెబుతాను!" అన్నాడు చైతన్యరావు నవ్వుతూ.

"ఈ కట్టేయిల్లు గూడేంలో, అంటే 'చైతన్యపురి'లో కట్టిఉంటే మీ కార్యక్రమాలకు బావుండేది." అన్నాడు ఇంజినీరు.

"ఆ! ఆ! అర్థమయింది ఆపండి!" అని మధ్యలో నే అందుకొని, అటూ యిటూ చూచి " చూడండి ఇంజినీరుగారు! మానవుడన్న తర్వాత బ్రతుకు తెరువు తప్పదు.... ఈ గూడేల వారిని మహా మహా నాయకులే మార్చలేక పోయారు.... ఇక నాస్థాయి ఎంత? నిజం చెప్పాలంటే సూర్యుడు వెన్నెలను, చంద్రుడు ఎండను కురిపించ వచ్చునేమో కాని, ఈ అట్టడుగు సమాజాన్ని మాత్రం మార్చలేము.... అయితే వారిని ఉపయోగించుకోవటం చేతకావాలి. వారి అజ్ఞానాన్ని ఆసరాగా తీసుకొని, నాబోటి వాళ్ళు బాగుపడవచ్చు!

వాళ్ళు ఎదగరు.... ఎదగకూడదు కూడ! మనం నిచ్చెన మీద ఒక్కొమెట్టు ఎక్కి పైకి పోవాలి కాని, నిచ్చెనపై జాలి, మమకారం చూపెట్టరాదు. అయితే అప్పుడప్పుడూ అది బలంగ ఉందో లేదో , మనలను మోయగలదా! అనే విషయాలు గమనించాలి! గూడెం జనంకూడ అంతే! మనకాళ్ళక్రింద నిచ్చెనలు! అందుకే వారికి దూరంగ యిల్లు కట్టుకున్నాను. మెల్లగ సమయం చూచి మకాం మారుస్తాను!" గొంతు తగ్గించి చెప్పాడు చైతన్యరావు. □

పెరిగే పిల్లలకి కావాలి కాంప్లాన్



కేవలం కాంప్లాన్ లోనే వాళ్ళకు ప్రతి రోజూ అవసరమయ్యే 23 కీలక ఆహార పదార్థాలున్నాయి.

పిల్లల పెరుగుదల సామాన్యంగా, వాళ్ళకి 15, 16 ఏళ్ళొచ్చేసరికి రమారమి పూర్తవుతుంది.

ప్రొటీన్లు, పెరుగుదలకు నేరుగా తోడ్పడే పోషక పదార్థాలు. అందుకే, మీ పిల్లలకు అవసరం, కాంప్లాన్—యిప్పుడు. కాంప్లాన్‌లో అత్యుత్తమమైన ప్రొటీన్లు–పాల ప్రొటీన్లు (20%) ఉన్నాయి. దాంతోబాటే దాన్లో 22 యితర కీలక ఆహారపదార్థాలు ఉన్నాయి.

కాంప్లాన్ రుచికరమైన సువాసనల్లో దొరుకుతుంది.



23

కీలక ఆహార పదార్థాలు ఆరోగ్యబద్ధమైన పాళ్ళలో

ప్రొటీన్	రిబోఫ్లావిన్
కొవ్వు పదార్థాలు	నికొటినమైడ్
కార్బోహైడ్రేట్	కాల్షియమ్
కెల్షియమ్	పాంటొథెనేట్
ఫాస్పరస్	కోలిన్
సోడియం, క్లోరైడ్	పైరిడాక్సిన్ (బి6)
(సెలైన్ రూపంలో)	విటమిన్ బి12
పొటాషియమ్	ఫోలిక్ ఏసిడ్
ఐరన్	విటమిన్ సి
అయోడిన్	విటమిన్ డి
విటమిన్ ఎ	విటమిన్ ఇ
విటమిన్ బి1	విటమిన్ కె

పాలు కలపనవసరం లేదు.



కాంప్లాన్® – సంపూర్ణంగా ఆరోగ్యబద్ధమైన ఆహారం

B84.GLC.120 Tg




నాకు నచ్చిన నా కార్టూన్

సరిగ్గా ఇరవయ్యేళ్ల క్రితం ఆంధ్ర పత్రిక నా మొదటి కార్టూన్‌ను ప్రచురించింది. నన్ను ప్రోత్సాహించింది. ఆ తరువాత సముచితోత్సాహంతో ఎన్నో వ్యంగ్య చిత్రాలు వేశాను. సాహిత్య రంగంలో కృషి చేస్తున్నా, అప్పుడప్పుడు చెయ్యి వ్యంగ్య చిత్రాల వైపు మరలుతూనే ఉంటుంది. వ్యంగ్యచిత్రం లక్ష్యం కేవలం నవ్వు తెప్పించడమే కాగూడదని ముందు నుంచీ నా అభిప్రాయం. వంతో పాటు ఉపదేశం కూడా ఉండాలి. బొమ్మకు అధిక ప్రాధాన్యం ఇస్తే పాఠకుని దృష్టి చిత్ర కళ వైపు మొగ్గుతుందే గాని, వ్యంగ్యచిత్రంలోని సందేశం హృదయానికి తాకదు అని నా అభిప్రాయం.

ధూమపానానికి సురాపానానికి నేను వ్యతిరేకిని. కుటుంబనియంత్రణం మనదేశానికి అత్యవసరం అనుకుంటాను.

నేను వేసిన, నాకు నచ్చిన ఈ కార్టూను కుటుంబ నియంత్రణ ప్రాముఖ్యం తెలియ చేస్తుంది. ఇందులో రెండు కుటుంబాలున్నాయి. రెండూ పేదవే! కానీ అధిక సంతానవంతుని ముఖం మీద విచార రేఖ ఉన్నది. ఇద్దరు పిల్లలున్న కుటుంబం ఎంతో సంతోషంగా ఉన్నది. అధిక సంతానవంతుని చేతిలో 'ఆయుధం' ఆనందాన్ని ఇవ్వలేదు. ఇద్దరు పిల్లలున్న వాని చేతిలో ఆయుధం ఆనంద ప్రదం. కారణం అది తరగ వేసిన త్రికోణం. కుటుంబనియంత్రణం గుర్తు. అది రొమ్ము ఊడిచే ఆయుధం కావన్ను! సంతోషానికి కదపలేదు. ఈ బొమ్మలో వ్యంగ్యం వారి చేతుల్లోని ఆయుధాల్లో ఉంది. సంభాషణ లేకుండా సందేశం అందుతుంది. 16 జనవరి 1972 శంకర్స్ వీక్లీలో ఈ కార్టూను ప్రచురింపబడింది.

—పులిచెర్ల సాంబశివరావు.





BACHI

HKI/GB/ 6



సినిమా విశేషాలు

– జి.వి.జి.

కృష్ణంరాజు - అభిమాన సంఘాల ప్రజాహిత కార్యక్రమాలు

నట జీవితంలో ఎన్నో ప్రయోగాలు చేసి విజయాలనే చవిచూసిన పాలిష్డ్ హీరో కృష్ణంరాజు – ఎన్ని చిత్రాలలో నటించడం కాదు; ఎన్ని మంచి చిత్రాలలో నటించడమన్నదే ఆయనకు అమిత తృప్తి. అందుకే ఆయన ఇంతవరకు 130 చిత్రాలు మించి నటించకపోయినా చక్కని పాత్రల ద్వారా అసంఖ్యాక ప్రేక్షకుల హృదయాలలో చెరగని ముద్ర వేసుకున్నారు. ఇటుపైన కూడా విలక్షణమైన కథలో విభిన్నమైన పాత్ర ఉంటేనేగాని అంగీకరించకూడదనే నిర్ణయానికి వచ్చారు. బాక్సాఫీస్ మసాలాలకే ప్రాముఖ్యతనిచ్చే చిత్రాలలో నటించడం ఆయనకు మొదట్నించీ ఇష్టంలేదు.

"మన తెలుగు సంస్కృతిని వెలుగులోకి తీసుకు రావడానికి, ఖండ ఖండాంతరాలలో మన తెలుగు వెలుగు వెల్లడవడానికి వచ్చే ఏడు నుంచి కనీసం వందమందినైనా ప్రతినిధులను పంపించాలి. విదేశీయానమంటే అధిక వ్యయంతో కూడుకున్న విషయం. వెళ్ళడానికి స్తోమత లేని వారిని పంపించగలిగే స్తోమత ఉన్నవారు ముందుకు రావాలి." అన్నారు లాస్ఏంజెలెస్‌లో జరిగే తెలుగు మహాసభలకు స్వంత ఖర్చులతో కవులు, రచయితలు, జర్నలిస్టులు ఉన్న ప్రతినిధివర్గాన్ని తన ఫాన్స్ అసోసియేషన్ పంపిస్తున్న సందర్భంలో హీరో కృష్ణంరాజు.

"ఆరడుగుల ఆజానుబాహుడైన కృష్ణంరాజు డబ్బును అందంగా ఖర్చుపెడతారు. ఆయన గొప్ప సంస్కారానికి తగ్గట్టే ఆయన అభిమాన సంఘం తీసుకున్న నిర్ణయం అత్యున్నత మానవతా విలువలతో కూడుకుని ఉన్నది" అని గొల్లపూడి మారుతీరావు "ఇది ఎంతో మార్గదర్శకమయినది." అని నాటి విడ్కోలు సభకు అధ్యక్షత వహించిన ఆరుద్ర ప్రశంసించారు.

కృష్ణంరాజు దొడ్డ మనస్సుకు తగ్గట్టే ఆయన అభిమాన సంఘాలవారు ఇలాంటి పలు ప్రజాహిత, సంఘ ప్రయోజన కార్యక్రమాలను చేపట్టినందుకు కృష్ణంరాజు ఫాన్స్ నా 'వాధ్యక్షులు, ప్రముఖ పత్రికాకర్త కె. బసవపున్నయ్య ఎంతైనా అభినందనీయులు.


''శివన్య'' లో
మాధవి




కొత్త లిరిల్
ఇది తాజాదనపు సరికొత్త అనుభూతి!
లిరిల్ కొత్తదిగా మారింది!
నిలిచి గుబాళించే కొత్త సువాసనతో...
ఆకర్షణీయమైన కొత్త ప్యాక్‌లో!
NEW
Liril
THE FRESHNESS SOAP
Liril
కొత్త
లిరిల్
తాజాదనపు సబ్బు
మిమ్మల్ని నవనారిగా రూపొందిస్తుంది



రాష్ట్రపతి నుండి అవార్డునందుకుంటున్న "సితార" నిర్మాత ఏడిద నాగేశ్వరరావు



"ఛలో ఢిల్లీ"లో ఆనంద్, శిల్ప, దర్శకుడు కృష్ణారావ్‌కేశవ్

శోభన్ ద్విపాత్రాభినయంతో "బంధం" ఎ. వి. ఎం. ప్రొడక్షన్స్ మరో చిత్రం

"అరవై ఏళ్ల వృద్ధుడికి, అరవై నెలల పాపకు మధ్య విచిత్రమైన ప్రేమాయణమే ఈ అనురాగ బంధం. ఆగస్ట్ 27 నుండి అక్టోబర్ 10 వరకు జరిగే షెడ్యూల్‌తో షూటింగ్ పూర్తవుతుంది," అన్నారు రాజాచంద్ర. ఈయన స్క్రీన్‌ప్లే, దర్శకత్వంలో ఎ. వి. ఎం. కుమరన్, షణ్ముగం నిర్మించే చిత్రానికి జులై 4 న పూజ జరిగింది. శోభన్‌బాబు ద్విపాత్రధారి. రాధిక, నూతన్‌ప్రసాద్, శ్రీధర్, కె. విజయ, రమాప్రభ, బేబీ శాలిని తక్కిన నటవర్గం. పూసల సంభాషణలు, చక్రవర్తి సంగీతం, డి. డి. ప్రసాద్ ఛాయ, డి. రాజగోపాల్ కూర్పు నిర్వహిస్తున్నారు.

పి. చంద్రశేఖరరెడ్డి దర్శకత్వంలో "ఖైదీ నాగమ్మ"

"మాధవి నటజీవితంలో మరపురాని మహోన్నతమైన పాత్ర నాగమ్మ. సబ్జెక్ట్ మీదే ఏడాది పాటు కృషి చేసి అన్ని తరగతుల ప్రేక్షకులనూ ఆకట్టుకునే విధంగా నూతన పంథాలో మలచాం," అన్నారు పి. చంద్రశేఖర రెడ్డి. ఈయన స్క్రీన్‌ప్లే, దర్శకత్వ బాధ్యతలు వహించే విజయ రాఘవేంద్ర మూవీస్ "ఖైదీ నాగమ్మ" చిత్రంలో మాధవి, అర్జున్ సర్జా, సంగీత, 'సువర్ణ సుందరి' జయశ్రీ, జానకి, జయవిజయ, పి. ఎల్. నారాయణ, వేలు, సిలోన్ మనోహర్, సిద్ధార్థ ప్రభృతులతో పాటు పాము, ఎద్దు, కోతి కూడా పాల్గొనడం విశేషాకర్షణ. శ్రీమతి రాధికారావు కథకు దాసం వెంకట్రావు చిత్రకథ తయారు చేశారు. పూసల సంభాషణలకర్త. వేటూరి గీతాలు వ్రాశారు. ఎన్. ఎస్. రాజు ఛాయ, కృష్ణకిశోర్ రెడ్డి సహదర్శకత్వం, శివసుబ్రహ్మణ్యం – తార నృత్య దర్శకత్వం, వేమూరి రవి కూర్పుతో ధ్రువకుమార్, పొన్నతోట రఘురాం ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్‌లు. "ఆగస్ట్ 5 నుండి 15, సెప్టెంబర్ 1 నుండి 20 వరకు జరిగే రెండు షెడ్యూల్స్‌తో షూటింగ్ పూర్తవుతుంది," అన్నారు నిర్మాత సహదేవ వెంకటేశ్వరరావు. ఈయన లోగడ "భామా రుక్మిణి, కోడలు దిద్దిన కాపురం, శివభక్తి – నాగశక్తి" వగైరా డబ్బింగ్ చిత్రాలను నిర్మించి, పంపిణీదారుడుగా, ఎగ్జిబిటర్‌గా, పలు చిత్ర పరిశ్రమ అనుబంధ సంస్థల అధిపతిగా విశేషానుభవం గలవారు.

"తిండి సీను పెడితే అంతే! అతను పూర్తిగా తినే వరకు మనం రెండో సీను తీయటానికి వీల్లేదు!"



"ప్రేమించు పెళ్ళాడు"లో ఎత్తుకుపై ఎత్తు

రిటైరయిన సంస్కృత పాఠశాల ప్రిన్సిపాలు అవతారం. సంప్రదాయం, చాదస్తం, నిష్టాగరిష్టలు, ఆచారాలు కలబోసుకు పుట్టిన చండశాసనుడు. వేదసారాలన్నీ ఔపోసన పట్టాడు. చురుకైన మనిషి, చురుకైన ఆలోచనలు, అతి చురుకైన సలహాలు ఆయన సొత్తు. ఆయనకు సేవలు చేయడానికి నర్సుగా ఇంట్లో చేరింది రాధ. ఆయనకో ఆశయాల మనుమడున్నాడు – రాంబాబు. రాధ మీద రాబాబు మోజు పెంచుకున్నాడని తెలిసి, వాళ్ళిద్దర్నీ విడదీసి, రాంబాబుకు తను ఎంపిక చేసిన పిల్ల సరసును అంటగట్టి, రాధను బయటకు నెట్టాలని బ్రహ్మాండమైన పథకం వేశాడు అవతారం. వర్జంలో శోభన ముహూర్తం పెట్టి, రాధతో మోజు తీర్చేసుకోమని చెప్పాడు. మర్నాడు రిజల్ట్ కోసం

"పెళ్ళి - పెళ్ళి - పెళ్ళి"లో పూర్ణిమ



ఎదురు చూస్తూ వసారాలో కూర్చొనుండగా రాంబాబు "గుడ్‌మార్నింగ్ తాతయ్యా!" అంటూ దగ్గరికి వచ్చాడు.

"నిజంగా గుడ్‌మార్నింగేనా? అదే – రాత్రి గుడ్‌నైటేనా అని?" అవతారం అడిగాడు.

రాంబాబు సిగ్గుపడుతూ ఏదో నసిగాడు. ఇంతలో బాత్‌రూమ్‌లోంచి ఎవరో వాంతులు చేసుకుంటున్నట్లు వినిపించింది. "ఎవర్రా అది?" అడిగాడు అవతారం.

"ఇంకెవరూ ... రాధ" తాపీగా అన్నాడు రాంబాబు.

అవతారం ఉలిక్కిపడ్డాడు.

ఇంతలో రాధ హాల్లోకి రానే వచ్చింది. "రాంబాబూ! బజారెళ్ళి ఒక పచ్చి మామిడికాయ...." అర్ధోక్తిలో ఆపింది.

"ఏమయిందే నీకు?" ఆత్రంగా అడిగాడు అవతారం.

"మీరు ముత్తాత కాబోతున్నారు. మీ ముని మనుమడి పెళ్ళి కూడా మీ చేతుల మీదుగానే చేయాలి!" అంటూ వెళ్ళిపోయింది రాధ.

అవతారం నెత్తి బాదుకున్నాడు. "ఏమిట్రా ఇది?"

"కాదు, తాతయ్యా! నిన్న నువ్వు అన్నప్పుడు నీతో చెప్పడానికి సిగ్గుపడ్డాను. మూడ్నెల్ల క్రితమే అయిపోయింది ముహూర్తం. ఆఁ ... దాంతోనే మా ప్రేమ మొదలైంది కూడా. అసలు మోజు తీరిపోతుందన్నావు గాని, రోజు రోజుకీ ఎక్కువవుతోంది .. అవునూ – ఇలాంటప్పుడు పచ్చి మామిడికాయ బావుంటుందా, చింతకాయ బావుంటుందా?" సగర్వంగా అడిగాడు రాంబాబు.


"నా శ్రాద్ధం బావుంటుంది. నా పిండా కూడు బావుంటుంది. నువ్వు బయటకు పో ముందు!" రాంబాబు నవ్వుకుంటూ వెళ్ళిపోయాడు.

కూర్మావతారం ఎత్తులకు రాధ పై ఎత్తులు సంభ్రమాశ్చర్యాలు కలిగిస్తాయి. ఉషాకిరణ్ మూవీస్ "ప్రేమించు పెళ్ళాడు" హాస్య చిత్రంలో. వంశీ దర్శకత్వంలో రామోజీరావు నిర్మాత.



"కొండ పిడుగు"లో జక్కా సుధాకర్, జక్కా సత్యం

"సూపర్ బాయ్" 3–డి చిత్రంలో మాష్టర్ కరి, సుజాత




Prem
Prem
Wt. when packed 100 gms. TFM. 76% Min.
Max. Price Rs. 2.50 (Local Taxes Extra)
Mfd. by Jayalakshmi Oil And Chemical
Industries Ltd.

త్వరలో విడుదలయ్యే "ఉదయం"

"సమాజాన్ని విప్లవ పంథాలో మార్చాలని ఒకరి ఆశయం. శాంతియుత మార్గాన్ని అవలంభించడం మంచిదని మరొకరి మతం. వీరిద్దరి లక్ష్యాలు ఒక్కటే అయినా ధోరణులు వేరు. వీటిలో ఉన్న బలహీనతలను ఆసరాగా చేసుకుని వీరిని అణగదొక్కాలని అధికారవర్గం పన్నాగం.... విప్లవ శక్తి ముందు ఏ దుష్టశక్తి నిలబడలేదు. విప్లవవాదిగా భానుచందర్, శాంతి కాముకురాలిగా శారద మహాద్భుతంగా నటించారు. పాలకొల్లులో పతాక సన్నివేశాలను రెండురోజులపాటు చిత్రీకరించడంతో షూటింగ్ అంతా పూర్తయిపోయింది. మా సహకార దర్శకుడు బందెల ఈశ్వరరావును గీత రచయితగా పరిచయం చేస్తున్నాం," అన్నారు కోడి రామకృష్ణ. ఈయన స్క్రీన్‌ప్లే, దర్శకత్వంలో ద్వారంపూడి నరసారెడ్డి నిర్మించిన రవికిరణ్ మూవీస్ "ఉదయం" చిత్రంలో భానుచందర్, శరత్‌బాబు, సుధాకర్, రాజేంద్రప్రసాద్, వీరభద్రరావు, శ్యామలరావు, శారద, రజని, దేవి, అనూరాధ నటించారు. నగ్నముని కథకు ఎం. వి. ఎస్. హరనాథరావు సంభాషణలు రాశారు. సి. నారాయణరెడ్డి, బందెల ఈశ్వరరావు గీతాలకు చంద్రశేఖర్ స్వరకర్త. విజయ్ ఛాయ, బాబు సాహసాలు, శివసుబ్రహ్మణ్యం నృత్యాలతో టి. గోవిందరెడ్డి సమర్పించే ఈ చిత్రానికి హెచ్. ఎం. రెడ్డి ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్.




మద్రాసులోని ప్రముఖ సాంస్కృతిక సంస్థ "కళాసాగర్" ఇటీవల ఏర్పాటు చేసిన "కల్పనా కళా నికేతన్" నరసరావుపేట వారి "మధ్య తరగతి మందహాసం" నాటకానంతరం తిరుపతి శ్రీ వేంకటేశ్వర యూనివర్సిటీ నుండి గౌ. కళాప్రపూర్ణ బిరుదు పొందిన డా. ఆరుద్రను కళాసాగర్ తరపున సత్కరిస్తున్న సంస్థ అధ్యక్షులు శ్రీ ఎం. ఎస్. రెడ్డి.



"భయం - భయం"లో బాలాజీ, విజ్జి

పి. త్రినాధరావు దర్శకత్వంలో "ప్రళయ తాండవం"

"హీరోయిన్ ఓరియంటెడ్ చిత్రం. జూలై 15 నుండి పదిహేను రోజులపాటు మొదటి షెడ్యూల్ జరుగుతుంది. ఆగస్టు 20 నుండి రెండవ షెడ్యూల్ ప్లాన్ చేశాం," అన్నారు పి. త్రినాథరావు. ఈయన లోగడ "వలమోహనరంగ, రాధా మై డార్లింగ్, చదరంగం" చిత్రాలు నిర్మించారు. ఈయన తొలిసారిగా దర్శకత్వం చేసే విజయకళామందిర్ వారి "ప్రళయ తాండవం" చిత్రంలో నళిని, మనోచిత్ర, స్మిత, రమాప్రభ, గోమతి, శరత్‌బాబు, రాజేష్, ప్రభాకరరెడ్డి, బాలాజీ, సారథి, రాళ్ళపల్లి, అప్పారావు, నాయుడు, విజయకృష్ణ, ఆనంద్‌బాబు, గండి సత్యనారాయణ, హరిసత్యం పాత్రధారులు. విజయకృష్ణ రచయిత. సత్యం సంగీతం, జయకృష్ణ ఛాయ, వెంకటేశ్వరరావు కూర్పు. సి. రవీంద్రగోపాల్ సహకార దర్శకత్వం. రామసుందర్ ప్రొడక్షన్‌తో నర్సీపట్నం వాస్తవ్యులు శ్రీ రమణరావు సమర్పించే ఈ చిత్రానికి పి. వి. రమణమూర్తి నిర్మాత. □



హైదరాబాద్ హోటల్ సరోవర్‌లో జరిగిన "అమెరికా అల్లుడు" అభినందన సభలో శ్రీ కాట్రగడ్డ శ్రీనివాసరావు, ఉషా ఫిలిమ్స్ సత్యనారాయణ, శ్రీమతి ఆనందరామం, చిత్ర నిర్మాత శ్రీమతి కుమారి శ్రీలత గార్లని చిత్రంలో చూడవచ్చు.

ప్రశ్నావళి

కె. రామలక్ష్మి

సి.హెచ్.సి. ఎమ్. దగదర్తి

★ నాకు 25 సం. వుంటాయి. మంచి అందం, గుణం, పర్సనాలిటీగల అమ్మాయిని ప్రేమించి పెళ్లి చేసుకోవాలని వుంది. కాని అసలు ప్రేమించడం ఎలా?

● మీకు వయస్సు పెరిగిందేగాని బుద్ధి పెరగలేదని మీ ప్రశ్న చెప్తోంది..... సినిమాలు చూడరా, సీరియల్ నవలలు చదవరా?... లేక మీరు కోరుకుంటున్నవన్నీ– మీకు లేవా?!

ఎస్.కె.జె. నెల్లూరు

★ మగవాడు పెళ్ళయ్యేదాకా ప్రేమ ప్రేమ అని వల్లిస్తారు. కాని ప్రేమించిన ఆమెనే పెళ్ళాడితే– ప్రేమమాట ఎందుకని?

● బాగా చెప్పారు– పెళ్ళాన్ని ప్రేమించడం ఏమిటి! అందుకే– ఆధునిక యువకులు– కట్నానికొకతెని, జీతం కోసం ఒకతెని– ప్రేమించడానికి వేరొకతెని వెతుక్కుంటున్నారు!

ఎస్. ఎం. ఆర్. హైద్రాబాదు

★ నేను ఒక అమ్మాయిని ప్రేమించాను. ఆ అమ్మాయి కూడా నన్ను ప్రేమించింది. ఇప్పుడు పరీక్షలు అయిపోయాయి. అమ్మాయి ఎడ్రసు తెలియదు. తికమక పడుతున్నాను.

● మంచిదయ్యా– విరహం ప్రేమకంటే గొప్పది.

ఎస్. హెచ్. తిప్పనాపల్లి

★ మేధావులు కవులు గెడ్డాలు పెంచుతూ వుంటారు. షేవింగుకి టైము లేకనా? ఫాషన్ కోసమా?

● ఎందుకు పెంచుకున్నా తప్పుకాదు– చక్కగా ట్రిమ్ చేయించుకుంటే మరి బైరాగాళ్ల గెడ్డాల్లాగా వుంటేనా– మేధావిగానూ తోచరు– ఫాషను గానూ తోచరు. బైరాగిగానూ తోచరు!

వి. జి. మదనపల్లి

★ అత్తా కోడళ్ల మనస్పర్థల మధ్య కొడుకు– నలిగిపోతూంటే– కొడుకును తప్పించేందుకు తల్లిగా మీరైతే ఏం చేస్తారు?

● నేనే కొడుకు తల్లినైతే– పెళ్లికి ముందే కూతుర్ని పంపినట్టు కోడల్ని కొడుకుని– వేరుగా వుండ మంటాను. అలా అయితే స్నేహమేనా మిగులుతుంది– ఇద్దరిలో.

సి. ఎస్. బొంబాయి

★ స్త్రీలు సమాన హక్కులు కావాలంటూనే (1) భర్త పేరు తోకలా తగుల్చుకుంటారు. (2) స్వతంత్రంగా ఆలోచించరు. (3) ఒక్కరూ ఎక్కడికీ వెళ్లరు. ఇందులో ఎక్కడ వుంది తిరకాసు?

● చుట్టూ వున్న సమాజంలో. పెళ్లి కాగానే భర్తపేరు తగుల్చుకోకపోతేనూ– ఎద్దేవా చేస్తారు. స్వతంత్రంగా ఆలోచిస్తే– తెగించిందంటారు. ఒక్కర్తే వెడితే– రక్షణ లేదు.– యింకా ఏం తిరకాసు కావాలి మీకు?!

సిహెచ్. ఎన్. ఆర్. సత్తెనపల్లి

★ మీకు ప్రశ్నలు రాసేవారిలో ఆడవాళ్లు ఎక్కువ వుంటారా? మగవాళ్లా?

● మగవాళ్లే!

★ మహమద్ బిన్ తుగ్లక్ పరిపాలనపై– మీ అభిప్రాయం?

● కాలానికి ముందు పరుగెట్టి– పాపం పిచ్చి తుగ్లక్ అనిపించుకున్నాడు.

★ 24 గంటలు ఆగక నాట్యం చేసిన సరళపై మీ అభిప్రాయం.

● పోటీ పడి చేస్తే– యింకా బాగుండేది! తనకు తానై 24 గంటలు చేసింది. ఇప్పుడు 36 గంటలు చేసిన నాట్యాచార్యులొచ్చారు– దానికేమందాం?

★ అమృతం అంటే ఏమిటి?

● దైనందిన రుచులలో దొరకని దేదో అయివుండాలి!

★ హైదరాబాదు నగరం దేనికి ప్రసిద్ధి?

● రచయితలకు.

సి. హెచ్. ఎన్. కరీంనగరు

★ "కె" అంటే కెంపులు గుమ్మరించగల, "రా" అంటే రాకెట్లా దూసుకుపోకల, "మ" అంటే మట్టి కరిపించగల, "ల" అంటే లలితమైన పదాలల్లకం, "క్ష్మి" అంటే మీరు చెప్పండి.

● క్ష్మి– అంటే పాపం శమించుగాక? ప్రజలు రక్షింప బడుదురుగాక! రైటేనా?!

పి. ఎస్. ఆర్. సి. ఎమ్. గుంటూరు

★ మీరు రాసిన నవల బాగా లేదని మీ ముందే అంటే?

● సంతోషిస్తాను–అలా చెప్పేవాళ్ళు తక్కువ. ముఖస్తుతి చేయడం–వెనక అవాకులూ చవాకులూ వాడడం ఎక్కువైన యీరోజుల్లో– ఈలా చెప్పడమే చాలా అరుదు. (అయినా మనలో మాట–రాసిన ప్రతీది ప్రతి ఒక్కరికి నచ్చడం అన్నది –అసంభవం)

వెంకట్, ఉరవకొండ


★ ప్రేమకు పరిధి ఎక్కడ? జీవితానికి సరిహద్దు ఎక్కడ?

● ప్రేమకు పెళ్లి–జీవితానికి మృత్యువు, కాదా?!

ఎం. ఏ., విశాఖ

★ చేయాలంటే ప్రతి స్త్రీ తన కొడుకుని ఒక మహాత్ముని, కూతుర్ని ఒక ఝాన్సీని చెయ్యకలదు. కాని ప్రతి ఆడది తన యిల్లు తన పరిధి–తన పిల్లల భవిష్యత్తేగాని దూరం చూడదు..... మగవారిని మీరెంత ఆడిపోసుకున్నా– యీ విషయంలో అతను ఉన్నతుడే.

● అంతె కద–పోల్చిచూస్తే! స్వార్థంలేని తల్లిని మీరంతా ఏమంటారు?! స్వార్థాన్ని మించిన శక్తి లేదిసమాజంలో. అందుకే మహాత్ములు రారు– మహానాయకులు వస్తున్నారు.... వారి దేశాన్నే తమ స్వంతంగా చూడగల–విశాలదృక్పథం– కలవాళ్ళు! □



సీరియల్

మల్లిక

యర్రగడ్డ కెవిరార



(గత సంచిక తరువాయి)

మల్లిక డైరెక్షన్స్ చెబుతుంటే కార్లో అయిదు నిమిషాల్లో మల్లికా వాళ్ళ అపార్ట్‌మెంట్ చేరుకున్నారు.

మల్లిక గబగబా వెదికి బాంక్ బుక్కులు బైటికి తీసింది. రెండు బాంకుల్లో అకౌంట్ వుంది. ఒక బాంక్‌లో ఆరు వేలు, ఒక బాంక్‌లో ఎనిమిది వేలు వున్నాయి.

వెరానికా బుక్కులు తెరిచి చూసింది. "ఇవి చూస్తే మా ఫ్రెండ్‌కి తప్పకుండా నమ్మకం కలుగుతుంది. ఫోన్ చేసి అడుగుతాను."

ప్రక్కనే వున్న ఫోన్ డయల్ చేసింది.

"జేమ్స్! నా రెండవ ఫ్రెండ్ మల్లిక అని చెప్పానే, ఆమె ఇంట్లో వున్నామిప్పుడు. తన దగ్గర రెండు బాంక్ బుక్కులున్నాయి. ఒకదాన్లో ఎనిమిది, ఒకదాన్లో ఆరు వున్నాయి. ఆ బుక్కులు తీసుకొచ్చి నీకు చూపిస్తే సరిపోతుందా?" అని అడిగింది.

జేమ్స్ అనే అతను ఏం చెప్పాడో మరి, "ఓ, అలాగా? అయితే మల్లికతో మాట్లాడు" అని రిసీవర్ మల్లిక చేతికిచ్చింది.

"హలో" అంది మల్లిక.

"హల్లో మల్లికా! నా పేరు జేమ్స్: వెరానికా అంతా చెప్పింది. నువ్వు స్వంతంగా డబ్బు హేండిల్ చెయ్యగలవని నమ్మకం కలగాలంటే రెండు బాంకులకూ వెళ్ళి ఒక బాంక్ నుండి ఆరువేలు, ఇంకొక బాంక్ నుండి నాలుగు వేలు, క్యాష్ రూపంలో బైటికి తీసి నా దగ్గరకి తీసికొచ్చి చూపించు. మళ్ళీ వెంటనే బాంక్‌లో వేసెయ్యవచ్చు. సరేనా?" అన్నాడు జేమ్స్.

క్షణం ఆలోచించింది మల్లిక. అంత డబ్బు భార్గవ్‌కి తెలియకుండా బైటికి తియ్యడం మాటలా? భార్గవ్ ఏమంటాడో! కానీ తటపటాయిస్తే డబ్బు చెయ్యి జారిపోతుంది. పదివేలు పూరికే వస్తున్నప్పుడు ఈ మాత్రం చెయ్యకపోతే ఎలా?

"సరే. అలాగే చేస్తాను."

ఫోన్ పెట్టేశాడు జేమ్స్.

మల్లిక తమ సంభాషణను గురించి ఇద్దరితో నూ చెప్పింది.

"నా కార్లోనే రెండు బాంక్‌లకి తీసికెళ్తాను. తొందరగా అయిపోతుంది. మళ్ళీ మేం కారు కూడా కొనుక్కోవాలి." అంది గ్లోరియా.

మొదటి బాంక్ దగ్గరికి వెళ్ళినాక గ్లోరియా అంది, "బాంక్‌వాళ్ళు ఇంత డబ్బెందుకని అడిగితే, కారు కొనుక్కోవటానికని చెప్పు వెళ్ళి త్వరగా రా. మేం కారులో కూర్చుంటాం."

కారు దిగి బాంక్‌లోకి వెళ్ళింది మల్లిక. విత్‌డ్రాయల్ ఫాం పూర్తి చేసి టెల్లర్‌కిచ్చింది డబ్బు మొత్తం ఎక్కువ గనక ఆఫీసర్ సంతకం కావాలంది టెల్లర్.

అవతలి ప్రక్కగా కూర్చున్న ఆఫీసర్ దగ్గర కెళ్ళి సంతకం చెయ్యమంది మల్లిక

"క్యాషా? డ్రాఫ్టా?" అడిగాడు ఆఫీసర్

"క్యాష్."

"ఇంత డబ్బు క్యాష్ రూపంలో అయితే ప్రమాదం. డ్రాఫ్టుగా ఎందుకు తీసుకోకూడదు?"

"నాకు క్యాషే కావాలి." అంది మల్లిక. మారు మాట్లాడకుండా సంతకం చేశాడు ఆఫీసర్.

టెల్లర్ దగ్గర నుండి ఆరు వేలూ తీసుకుంటుంటే చెయ్యి వణికింది మల్లికకి. ఆమె ధైర్యానికి ఆమెకే ఆశ్చర్యమేసింది. భార్గవ్‌కి తెలియకుండా ఏ పనీ చెయ్యలేదింతవరకూ.

బైటికి వచ్చింది మల్లిక. గ్లోరియా, వెరానికా కార్లో ఎదురు చూస్తూ కూర్చుని వున్నారు. గబగబా వెళ్ళి కార్లో కూర్చుంది మల్లిక.

"డబ్బు తెచ్చావా?" అడిగింది గ్లోరియా.

"యా."

"ఇంత డబ్బెందుకని అడిగారా?" అన్నది వెరానికా.

"లేదు. పని తేలిగ్గానే అయిపోయింది."

ఇంకొక బాంక్ వైపుకి బైలుదేరింది కారు.

"డబ్బు వెరానికా చేతికివ్వు మల్లికా! నువ్వు ఇంకొక బాంక్‌కి వెళ్ళి వచ్చే వరకూ తను జాగ్రత్తగా పట్టుకుంటుంది. డబ్బు పర్స్‌లో పెట్టుకుని తిరగటం మంచిది కాదు." అంది గ్లోరియా.

"ఎందుకూ? నేనే పట్టుకుంటాను." అంది మల్లిక మామూలుగానే

"ఏం నా మీద నమ్మకం లేదా?" వెరానికా అందుకుంది.

"నమ్మకం లేక కాదు. అయినా ఎవరి దగ్గరుంటే ఏమిటి?" అంది మల్లిక కాస్త మొండిగా. ప్రతిదీ వాళ్ళు చెప్పినట్లే వినాలా ఏమిటి అనిపించింది మొదటిసారిగా.

"మల్లికా! నీ ధోరణి నా కాశ్చర్యంగా వుంది. డబ్బు పంచుకునే వరకూ

జరిగిన కథ–15: భార్గవ్ 'అమెరికాలో ఒక చిన్న ప్రైవేటు కంపెనీలో ఉద్యోగం చేస్తున్నాడు. భార్గవ్‌కి మల్లిక పరిచయం అయ్యింది. ఆమె ఉద్యోగంలో చేరినాక వారిద్దరు పెళ్ళి చేసుకున్నారు. వారి జీవితం సాఫీగా సాగిపోతున్నా పిల్లలు మాత్రం కలుగలేదు. అందుకై ఆ దంపతులు డాక్టర్ల చుట్టూ తిరగటం ప్రారంభించారు. వారికి పిల్లలు పుట్టక పోవడానికి కారణాన్ని ఏ డాక్టరూ చెప్పలేక పోయాడు. కానీ భార్గవ్‌కి మాత్రం తమకి తప్పక పిల్లలు పుడుతారని నమ్మకం. ఒంటరి తనంతో బాధపడుతున్న మల్లికకి చిన్ననాటి స్నేహితురాలు అంజలి తారస పడటం ఆనందాన్ని కలుగ చేసింది. పిల్లల్ని పెంపకం తీసుకునే విషయంలో తమకి ఆసక్తి లేదని డాక్టరుతో చెపుతాడు భార్గవ్ డాక్టరు మాటలు విన్న భార్గవ్‌కి తనింట్లో చిన్నప్పుడు పాలేరుగా ఉన్న చిట్టిగాడు, వాడి పిల్లలు జ్ఞప్తికి వస్తారు. చిట్టిగాడి పిల్లలకి ఏదో ఒకదారి చూపించాలను కుంటాడు. చిట్టిగాడి భార్య చనిపోయిందని, వాడు క్షయతో బాధపడుతున్నాడని తండ్రి ఉత్తరం ద్వారా తెలుసుకున్న భార్గవ్ ఆవేదన చెందుతాడు. డేవిడ్ తన ఇంట్లో కంపెనీ తరపున ఇచ్చే "క్రిస్‌మస్" పార్టీకి మల్లిక, భార్గవ్ వెళతారు. భార్గవ్ ఇదివరకటిలా ఉండటం లేదని స్నేహితురాలు అంజలికి చెప్పి బాధ పడుతుంది మల్లిక. మల్లిక, భార్గవ్ సపోర్ట్ గ్రూపు మీటింగ్‌కి వెళతారు. లావు తగ్గడానికేగాక, లావు పెరగకుండా ఉండటానికి "హెల్త్‌స్పా"కి వెళ్లాలను కుంటుంది మల్లిక. మల్లిక, అంజలి కూడా "హెల్త్‌స్పా"కి వెళ్లి వస్తున్నారు. భార్గవ్ ప్రవర్తన మల్లికకు తీరని బాధని కలుగ చేస్తోంది. వెడ్డింగ్ యానివర్సిరి నాడు భార్గవ్ తప్పతాగి ఇంటికి రాకుండా జిమ్ అపార్ట్‌మెంటులో పడి ఉండటంతో మల్లికకు మనస్సంతా శూన్యంగా అయ్యింది. పిల్లలు లేకపోవడమే దీనికంతా కారణం అనుకుంటుందామె. భార్గవ్ కంపెనీ స్టాకులు కొంటానంటే మల్లిక వద్దనిందని ఆమె మనస్సుని గాయపరిచే మాటంటాడు భార్గవ్.

అందరం కట్టుబాటుగా వుంటే బాగుంటుంది కదా? ఆఫ్టరాల్, వెరానికా మూలంగానే కదా మనకింత డబ్బు వస్తున్నది? తన దగ్గర దాచటానికి నీకభ్యంతర మేమిటి?" నిలదీస్తున్నట్లడిగింది గ్లోరియా.

చిరాకనిపించింది మల్లికకు. ఏమిటి వీళ్ళిద్దరి పెత్తనమూను? తన డబ్బు తన దగ్గరుంచుకుంటానంటే వీళ్ళకెందుకు కోపం?

వెరానికా అంది "అసలు నా మీద నీకింత అపనమ్మకం వుందనుకుంటే నా డబ్బులో వాటా పెట్టేదాన్ని కాదు. ఇట్లాంటి పరిస్థితంటే మహా చిరాకు నాకు!"

వాళ్ళ మాటలేవీ లక్ష్యపెట్టకుండా మల్లిక డబ్బు తన దగ్గరే పెట్టుకున్నార్చుంది. ఇంతవరకూ మెత్తగా మాట్లాడిన వాళ్ళు ఇప్పుడేమిటి ఇట్లా మారారు? డబ్బు మైకంలో పడి పరిస్థితిని ఇంతవరకూ తీసుకొచ్చింది తను. అసలు ఇదంతా నిజమేనా? డబ్బు దొరికిందనటం, తనకు వాటా ఇస్తాననటం – అంతా మోసం కాదు కదా? అసలు దొరికిన డబ్బు ఇతరులకు పంచాల్సిన అవసరమేముంది? మరి గ్లోరియా, జేమ్స్ – వీళ్ళ మాటేమిటి? వీళ్ళంతా ఒక ముఠావాళ్ళు కాదు కదా? ఆలోచించిన కొద్దీ ఇదంతా డబ్బు కాజేయటానికి అందంగా పన్నిన వలలా కనిపించసాగింది. ఆ అనుమానం రావటంతోనే మల్లిక గుండెలు దడదడా కొట్టుకున్నాయి.

ఇప్పుడెట్లా వీళ్ళ నుండి తప్పించుకోవటం?

ఇంతలో కారు బాంక్ దగ్గరకొచ్చి ఆగింది.

"సరే అయితే, నీ ఇష్టం వచ్చినట్లే కానివ్వు. ఈ బాంక్‌లో కూడా వెళ్ళి జేమ్స్ చెప్పినట్లుగా నాలుగు వేలూ తీసుకురా." ఈ సారి మృదువుగా అంది గ్లోరియా.

కారు దిగి గబగబా బాంక్ వైపు అడుగులు వేసింది మల్లిక.

ఇదే అదను వీళ్ళ నుండి తప్పించుకోవటానికి! మెదడు వేగంగా పని చెయ్యసాగింది.

ప్రక్కనే, టాక్సీ అతను టాక్సీ పక్కగా నిలబడి ఇటే చూస్తున్నాడు. ఆ టాక్సీలో వెళ్ళిపోదామా అనిపించింది. కాని అతను కూడా ఆ ముఠాలోని వాడే అయితే? అనుమానం రానంతవరకూ వాళ్ళాడించినట్లుగా ఆడింది. ఇప్పుడు అనుమానం అంటూ వచ్చినాక కూడా ఇంకా ఛాన్స్ తీసుకోవటం అవివేకం!

ఇక్కడికి తమ అపార్ట్‌మెంట్ ఎంతో దూరం లేదు. ఇంత మంది జనం



మల్లిక

వుండగా రోడ్డు మీద తనని వాళ్ళేం చెయ్యగలరు? వేగంగా నడవసాగింది మల్లిక.

పరిగెడుతున్నట్టుగా నడిచి మూడు వీధులు దాటింది. ఇంకొక వీధి దాటితే తమ బిల్డింగ్ వచ్చేస్తుంది.

అంతలో వాళ్ళ కారొచ్చి రోడ్డు ప్రక్కగా ఆగింది. అందులో నుండి వెరానికా దిగి గబగబా మల్లిక వైపు వచ్చింది. వెరానికా రావటం గమనించి మల్లిక పరిగెత్తింది.

ఆమె వెనుకే వెరానికా పరిగెత్తి మల్లిక చెయ్యి పట్టుకుంది.

"యూ బిచ్! నా బాయ్‌ఫ్రెండ్‌ని నా నుండి లాక్కుంటావా? అంతకంతకూ అనుభవిస్తావు! దెయ్యంలాగా పట్టి పీడిస్తాను. మిమ్మల్నిద్దర్నీ అంత తేలిగ్గా వదులుతాననుకున్నావా?" మహాకాళిలా అరుస్తూ మల్లిక బాగ్ పట్టుకుని లాగసాగింది.

దారిని పోయే జనం తమకు పట్టనట్లే, అటు చూడకుండానే వెళ్ళిపోయారు. మల్లిక హెల్ప్ అని అరుస్తున్నా ఒక్కళ్ళూ విన్పించుకోలేదు.

అర్థంలేని వెరానికా మాటలకు బిత్తరపోతూ, బలంగా లాక్కుంటున్న బాగ్‌ని గట్టిగా పట్టుకుంటూ, ఆమెతో పెనుగులాడింది మల్లిక. ఆ పెనుగులాటలో వెరానికా పట్టు కాస్త సడలటంతో వెనక్కిపడింది మల్లిక. చేతిలో బాగ్ అలాగే వుంది.

రోడ్డు మీద రద్దీ ఎక్కువయ్యింది. ఇంకా ఎక్కువసేపుంటే ప్రమాదమని గ్రహించిందేమో గ్లోరియా వెరానికాను రమ్మని గట్టిగా అరిచింది.

ఏదో తిట్టుకుంటూ అయిష్టంగానే కదిలి వెళ్ళి కారెక్కింది వెరానికా.

అదురుతున్న గుండెల్ని, వణుకుతున్న శరీరాన్ని అదుపులోకి తెచ్చుకుంటూ లేచి నిలబడింది మల్లిక. బాగ్ గట్టిగా పట్టుకుని గబగబా వెళ్ళిపోయింది.

అపార్ట్‌మెంటులోకి వెళ్ళి, జాగ్రత్తగా తలుపు తాళం వేసి, డోర్ చెయిన్ తగిలించినాక గాని కాస్త అదురు తగ్గలేదు.

బాగ్ అలాగే పట్టుకుని వెళ్ళి సోఫాలో కూర్చుంది. జరిగింది తలుచుకుంటుంటే సినిమాలో లాగా అనిపించసాగింది. తనెంత నయీవ్‌గా వాళ్ళ పన్నాగంలో చిక్కుకుంది! ఇప్పుడింత క్లియర్‌గా తెలుస్తున్నది అప్పుడెందుకు తెలియలేదు? నయం, మధ్యలోనైనా మేలుకుంది!

టైం చూస్తే నాలుగయ్యింది. ప్రొద్దున్న పది గంటల నుండి ఇప్పటి వరకూ – అంటే ఆరు గంటలు దొంగల చేతుల్లో వుందన్నమాట. చిత్రమేమిటంటే, ఇంతకుముందు వరకూ వాళ్ళు దొంగలని తెలియదు! శరీరం గగుర్పొడిచింది.

ప్రొద్దుటి నుండీ ఏమీ తినకపోవడంతో నీరసంగా వుంది. క్రింద పడటం వల్లనో చేతులు కొట్టుకుపోయి మంట పెడుతున్నాయి.

రెఫ్రిజరేటర్ నుండి ఆరంజ్ జ్యూస్ తెచ్చుకుంది. రెండు గుక్కలు వేసేంతలో డోర్‌బెల్ మ్రోగింది.

"ఎవరై వుంటారిప్పుడు? మళ్ళీ ఆ దొంగలే కాదు కదా?" భయంభయంగా పీప్‌హోల్ నుండి చూసింది.

పొడుగ్గా, భారీగా వున్న మనిషి పోలీసు యూనిఫాంలో నిలబడి వున్నాడు.

"హు ఈజ్ ఇట్?" గట్టిగా అడిగింది.

"స్పెషల్ పోలీస్ ఆఫీసర్!" అంటూ బాడ్జి తెరిచి చూపించాడు.

ఇప్పుడతను ఎందుకు వచ్చాడా అనుకుంటూ డోర్ చెయిన్ తీసి, తలుపు తెరిచింది.

పోలీస్ ఆఫీసర్ లోపలికొచ్చాడు. కూర్చోమని సోఫా చూపించింది. కూర్చున్నాక అన్నాడు "ఇద్దరమ్మాయిలు మిమ్మల్ని కాన్‌గేమ్‌లో ఇరికించి డబ్బు కాజేయబోవటం నేను గమనిస్తూనే వున్నాను. వాళ్ళిద్దరే నిన్న ఇంకొకావిణ్ణి మోసం చేసి డబ్బు కాజేశారు. నిన్నటి నుండీ పోలీసులు వాళ్ళ కోసం వెదుకుతున్నారు. ఈ రోజు వాళ్ళిద్దరూ మిమ్మల్ని బాంక్‌కి తీసికెళ్ళటం, మీరు తప్పించుకుని పారిపోయి రావటం, అంతా వాళ్ళని వెంబడిస్తున్న నేను చూస్తూనే వున్నాను. మీరు వచ్చేసినాక వాళ్ళని అరెస్ట్ చేశాను. వాళ్ళిప్పుడు పోలీస్ స్టేషన్లో వున్నారు. వాళ్ళు చెప్పిన దాని ప్రకారం – డబ్బు మీ దగ్గరే వుండిపోయింది. నిజమేనా?"

"అవును. అదృష్టవశాత్తూ మధ్యలోనే వాళ్ళ పన్నాగం తెలుసుకున్నాను. డబ్బు నా దగ్గరే వుంది."

"మీరు చాలా లక్కీ! వీళ్ళ వలలో పడి డబ్బు పోగొట్టుకోకుండా బయటపడిన వాళ్ళు ఎవ్వరూ లేరింతవరకూ. వాళ్ళ మాట వినకపోతే ఏమి చెయ్యటానికీ వెనకాడరు క్రూక్స్! మీకే హానీ జరక్కుండా బైటపడినందుకు చాలా సంతోషంగా వుంది. మీ దగ్గరి డబ్బు చూపించండి. రిపోర్ట్ వ్రాయాలి." అన్నాడతను.

ఇంకా పర్స్‌లోనే వున్న డబ్బు తీసి చూపించింది. కవరు తెరిచి నోట్లు పరీక్షగా చూడసాగాడు. అంతలో ఫోన్ మ్రోగింది.

ఫోన్ ఆన్సర్ చెయ్యటానికి మల్లిక బెడ్‌రూంలోకి వెళ్ళింది. మల్లిక ఫోన్ ఎత్తగానే, అవతలి వాళ్ళెవరో గాని 'రాంగ్ నంబర్' అని పెట్టేశారు.

లివింగ్‌రూంలోకి తిరిగి వచ్చింది మల్లిక. చేతిలో వున్న కవరుకి రబ్బర్ బాండ్ కట్టాడు పోలీస్ ఆఫీసర్.

"దీన్ని బాంక్‌లో వేసే వరకూ జాగ్రత్తగా దాచాలి" అని తనే స్వయంగా ఇల్లంతా తిరిగి చూసి, బెడ్‌రూంలో ఎవ్వరూ చూడరనుకున్న ప్రదేశంలో దాచాడు.

"వాళ్ళరెస్టయ్యారు కదా? మీకింకేమీ భయం లేదు. కాకపోతే మీరు చెయ్యాల్సిందింకొకటి వుంది. రేపు పోలీస్ స్టేషన్‌కి వచ్చి వాళ్ళని గుర్తుపట్టాలి."

సరేనంది మల్లిక. పోలీస్ ఆఫీసర్ వెళ్ళిపోయాడు.

మనస్సు కుదుటపడింది మల్లికకు. ఇంక తనకేమీ ఫరవాలేదు. జరిగిన నష్టంలేదు. ఇక భార్గవ్‌కి జరిగింది చెప్పటం ఒక్కటే! కాని అదే భయంగా వుంది.

ఎలాగో అన్యమనస్కంగానే వంట పూర్తి చేసింది. భార్గవ్ వచ్చాడు. వెంటనే చెబితే మనస్సులో బరువైనా తగ్గుతుందని నెమ్మదిగా, బెదురుతూ, జరిగిందంతా చెప్పింది.

"ముందు ఆ డబ్బున్న కవరు తీసుకురా" అంతా విని అన్నాడు భార్గవ్.

అతను మంచి మూడ్‌లోనే వున్నాడని సంతోషపడి లోపల దాచిన కవరు తీసుకొచ్చింది.

రబ్బరు బాండ్ తీసి చూసి, గుండె గుభిల్లుమనగా అలాగే నిలబడిపోయింది. నోట మాట రాలేదు. జరిగింది అర్థం కాలేదు.

ఆమె చేతిలోని చిత్తు కాగితాలు చూసి భార్గవ్ అన్నాడు, "నువ్వు చెప్పింది విని ఇలా అయివుంటుందని ముందే వూహించాను. ఆ వచ్చినవాడు పోలీస్ ఆఫీసర్ కాదు. ఆ గాంగ్‌లోని వాడే! నువ్వు ఫోన్ ఆన్సర్ చెయ్యటానికి వెళ్ళినప్పుడు కవరు మార్చాడు. ఫోన్ చేసింది కూడా వాళ్ళవాళ్ళే."

ఇది ఏ విధంగానూ వూహించని దెబ్బ!

మల్లికకు భార్గవ్ మాటలు వినిపించటం లేదు. ఎంత పని జరిగింది? ఇంకా, డబ్బు పదిలంగా వుందని ఇంతవరకూ మురిసిపోయింది. డబ్బు పోయిందన్న బాధ కంటే ఇంత తెలివితక్కువ దద్దమ్మలాగా భార్గవ్ ముందు నిలబడాల్సి రావటం – తల తీసేసినట్టుగా వుంది.


"ఇట్లాంటి కాన్‌గేమ్స్ జరుగుతున్నట్లు పేపర్లలో పడుతూనే వుంటాయి. అయినా, మీ గోల్డ్ మెడలిస్టులకు పుస్తక జ్ఞానమే తప్ప లోకజ్ఞానం శూన్యం గదా?" అంటూ ఇంకేదో అనబోయి, మల్లిక ముఖం చూసి ఆగిపోయాడు.

ఆమె ముఖంలో కత్తివాటుకి నెత్తురు చుక్కలేదు!


"సరే, డబ్బు పోతే పోయింది. ప్రాణహాని జరగలేదు. అంతే చాలు. జరిగింది మరిచిపోవటానికి ప్రయత్నించు." అంటూ అనునయించాడు.

మాట్లాడకుండా అలాగే కూర్చుంది మల్లిక. ఎవరైనా పరీక్షగా చూస్తే ఈ

జీవితం చాలా అపురూపమైనది జీవించండి దర్జాగా




బ్రిల్‌క్రీమ్, మీ వ్యక్తిత్వానికి కొత్త అందం
తెచ్చేందుకు ప్రత్యేకంగా తయారు చేయబడింది.
జిడ్డుగా ఉండని ఈ క్రీమ్, మీ జుట్టుకి కొత్త
రూపు సమకూర్చి రోజంతా పొందికగా
ఉండేలా చేస్తుంది.



బ్రిల్‌క్రీమ్ హెయిర్ డ్రెసింగ్ మీ జీవనశైలికి వన్నె తెస్తుంది.

OBM/9856/Tel



మల్లిక

మనిషిలో జీవుడు ఎగిరిపోలేదు కదా అనిపించేలా వుంది ఆమె స్థితి.

"పోలీస్ రిపోర్ట్ ఇద్దామా?" చాలా సేపటి తర్వాత గొంతు పెగిలించుకుని అడిగింది.

"ఇచ్చినా ఏమీ ప్రయోజనం వుంటుందనుకోను వాళ్ళని పట్టుకున్నా డబ్బు అయిపోయే వుంటుంది. మన డబ్బు మనకి రాదు." అన్నాడు భార్గవ్

ఇది జరిగినాక ఎంతో కాలానికి గాని మామూలు మనిషి కాలేకపోయింది మల్లిక షాపింగ్‌కి వెళ్ళడమంటే భయంగా వుండేది. ఎప్పుడైనా బైటికెళితే అందరి ముఖాలూ పరిశీలనగా చూసేది ఇంట్లో ఒంటరిగా వున్నప్పుడు డోర్ బెల్ మోగితే ఎగిరిపడేది. వాళ్ళకి తమ అడ్రసేగాక ఇంట్లో వున్న ప్రతిదీ తెలుసు. ఎప్పుడైనా తేలిగ్గా ఇంట్లో జొరబడవచ్చు.

మల్లిక అవస్థను చూడలేక త్వరలోనే అపార్ట్‌మెంట్ మార్చాడు భార్గవ్.

హిప్నోటిజం నుండి లేచినదాన్లా మల్లిక కళ్ళు తెరిచింది మనస్సంతా అవ్యక్తమైన భావనలతో నిండిపోయింది. ఒళ్ళంతా నీర్సంగా, తేలిపోతున్నట్లుగా వుంది.

తెలివిహీనురాల్లాగా, డబ్బుమీది వ్యామోహంతో ప్రాణాలమీదకు తెచ్చుకుంది ఆ రోజు తననే మైకం కమ్మింది? తన బుద్ధి, వివేకం ఏమైనాయి? తనంత మంచబుద్ధి కలదా?

నువ్వు దొంగవనో,- హంతకివనో నలుగురూ వేలెత్తి చూపినా అంత సిగ్గుచేటుగా వుండదేమో!

ఆ సంఘటన, ఆమె అలమారులో దాచిపెట్టిన స్కెలిటన్ లాంటిది! అవతల్కేదే పుంచలేదు దాన్ని బైటికి తియ్యనూ లేదు అది గుర్తుకువస్తే మల్లిక సిగ్గుతో, అవమానంతో కుంచించుకు పోతుంది

బైట డెక్‌లో కూర్చున్న భార్గవ్ మనస్సు కూడా అమావాశ్య నాటి రాత్రి మహాసముద్రంలా అల్లకల్లోలంగా వుంది. ఈ మధ్య ప్రతి విషయమూ ఏదో ఒక వాదన, పోట్లాటలేనిదే ముగియటం లేదు. అతి చిన్న విషయం కూడా! ఒకళ్ళమీద ఒకళ్ళు చికాకు పడటం, విసుక్కోవటం, కసిగా తిట్టుకోవటం– ఆ తర్వాత ఇలా బాధపడటం! ఎందువల్ల ఈ మార్పు?

చల్లటి ఈదురు గాలిలో, ముఖం మొద్దుబారేవరకూ, అలాగే కూర్చున్నాడు ఎప్పటికో లేచి లోపలి కొచ్చాడు మల్లిక అప్పటికే పడుకుంది ఆమె పడుకున్న తీరు నిద్రపోతున్నట్లుగా వుంది. బట్టలు తీసేసి నైట్ డ్రెస్ వేసుకుని తనూ పడుకున్నాడు ఎప్పటిలా మల్లిక నడుంమీద చెయ్యి వెయ్యలేదు మంచం మీద అటువైపుకి ఒరిగి పడుకున్నాడు.

భార్గవ్ అనుకున్నట్టు మల్లిక నిద్రపోవటం లేదు. అతను అటువైపు తిరగ్గానే కళ్ళు విప్పింది ఇంట్లో నిశ్శబ్దంలాగే ఆమె మనస్సూ నిశ్శబ్దంగా, ఒంటరిగా వుంది భార్గవ్ పక్కనే వున్నా లేనట్లే . అంతకు ముందెన్నడూ ఎరగని భయంకరమైన ఒంటరితనం! ఆమె మనస్సు ఏడుస్తోంది కాని ఆమె కంట్లో ఒక్క నీటి చుక్కయినా లేదు!

ఎందుకిలా జరుగుతోంది? అసలేం జరిగింది?

ఇంతకు క్రితం జరిగిన సంభాషణంతా గుర్తుకు తెచ్చుకుంది. ఒక్క అక్షరం కూడా పొల్లు పోకుండా!

అతను ఇంటిమీద, కార్లమీద, క్రెడిట్ కార్డుల మీద అప్పుచేసి స్టాకులు కొంటానన్నాడు. తను అంత రిస్కు తీసుకోవటం మంచిది కాదంది. అయినా అతను వినకపోతే తను కోపంలో ఏదో అంది. ఏమంది? ఈ డబ్బు వ్యామోహం ఎందుకు పట్టుకుందో, ఎలా పట్టుకుందో అర్థం కావటం లేదంది. మన తర్వాత అనుభవించేవాళ్ళు ఎవరున్నారని ఈ ఆరాటం అంది. ఆ వచ్చే మిలియన్లు మన చితులు పేర్చుకోవటానికా అని కూడా అంది. ఇందులో ఏమాట అతనికి అంతగా కోపం తెప్పించింది?

మన తర్వాత అనుభవించేవాళ్ళు ఎవరున్నారని అన్నందుకా? పిల్లలు లేరనే విషయం అతనికింకా గొడ్డలిపెట్టులాగే తగులుతోందా? అతనెంతో బాధపడితేగాని తననామాట అని బాధపెట్టడు. ఎందుకతను మనస్సులోని బాధ చెప్పడు? ఇలా ఎంత కాలం? ఎంతలేదన్నా ఇంకా పాతిక ముప్పై ఏళ్ళ బ్రతుకు తమ ముందుంది. ఇంట్లో ఇద్దరున్నా ఒకళ్ళ కొకళ్ళు లేనట్లే, ఏదంటే ఏదవుతుందోనని భయపడుతూ, తూచి తూచి మాట్లాడుతూ ఒంటరి బ్రతుకులు బ్రతకవల్సిందేనా?

గ్రూప్ థెరపీ సెషన్‌లో మేడలిన్ అన్నమాట గుర్తొచ్చింది. "జీవితంలో ఒక నష్టం ఏర్పడినప్పుడు దాన్ని ఎలాగోలా పూడ్చుకోవాలే గాని దానికారణంగా మిగతా జీవితాన్ని కూడా నేలపాలు చేసుకోరాదు". ఇప్పుడు తాము చేస్తున్నది అదేనా?

భార్గవ్‌తో జరిగిన ఒక సంభాషణ కూడా గుర్తొచ్చింది." ఆకలితో అలమటించే వాళ్ళూ, ఎంగిలాకుల్లో నుండి అన్నం ఏరుకుని తినేవాళ్ళూ మనదేశంలో లేకుండా చెయ్యాలి మల్లీ! దానికెంతో డబ్బు కావాలి. ఈ ప్రాడక్ట్ రిసర్చి దానికి మంచి అవకాశం." జీవితంలో ఏర్పడిన నష్టాన్ని ఆ విధంగా పూడ్చుకోవాలని చూస్తున్నాడా? కాని అది విషాదంలో నుండి పుట్టుకొచ్చిన ఒక అద్భుతరాగం మాత్రమే! తమ సమస్యకు అది నిజమైన జవాబు కాదు ఆ విధంగా అతను లోకానికి మేలు చెయ్యగలడేమో గాని తమ జీవితానికి మాత్రం కాదు.

తనకి తమ జీవితం ముఖ్యం ముఖ్యంగా భార్గవ్ సంతోషంగా వుండాలి. దానికి తనేదో చెయ్యాలి. ఏం చెయ్యాలి? మల్లిక తల పగిలిపోతోంది

చటుక్కున ఒక విషయం గుర్తొచ్చింది!

ఒకసారి భార్గవ్ అన్నాడు. నవ్వుతూనే అయినా అన్నాడు."పిల్లలు పుట్టనివాళ్ళు మరోపెళ్ళి చేసుకునే చట్టం వుంటే బావుణ్ణు!" అని.

"చట్టం వున్నా లేకపోయినా చాలా మంది చేస్తూనే వున్నారుగా? నువ్వూ చెయ్యి. ఎవరొద్దన్నారు?" టీజింగ్‌గా అంది తను.

"ఇండియాలో అయితే ఎలాగోలా చెయ్యొచ్చు. ఇక్కడ డివోర్సు, గివోర్సు అంటూ గొడవలు కదా?"

"అయితే డివోర్సే తీసుకో " బింకంగా అంది తను.

"పిల్లలు లేరు అనే పాయింట్ కోర్టులో నిలవదు. జ్యూయిష్‌లా అయితే తప్ప!" విచారంగా అన్నాడు.

"పోనీ జ్యూయిష్ మతం పుచ్చుకో."

"అసలు పిల్లలు లేకపోవటం వల్ల డివోర్సు తీసుకున్న వాళ్ళు వున్నారో, లేదో? తనలో తనే అనుకుంటున్నట్లు అన్నాడు.

"వున్నా లేకపోయినా ఆ ట్రెండ్ తమరు స్టార్ట్ చెయ్యొచ్చు!" ఎగతాళిగా అంది తను.

ఆ విషయం అప్పుడు తను నవ్వులాటగా తీసుకుంది. కానీ భార్గవ్ సీరియస్‌గానే అన్నాడేమో!

అంతే! మల్లికకు తను చెయ్యాల్సిందేమిటో తెలిసి పోయింది

(ఇంకా ఉంది)


BRIEFS
VESTS
CASUALS
KIDSWEAR
new you PANTIES
అమరిక, సుఖం, ఆకర్షణలలో సాటిలేనిది...
టాన్‌టెక్స్®
తయారీ
Imageads M-1944 Tel

విముక్తి

చందక రాజారామ మోహనరావు

అమావాస్య లాంటి గ్రామంలో కొడిగట్టిన దీపంలా ఓ గుడిసె. గుడిసె బయట కాలు గాలిన పిల్లిలా సింహాచలం. లోపల పైడి తల్లి మూలుగులు. మధ్య మధ్య "అమ్మో చత్తున్నాన్రాయ్, దేవుడా రచ్చించరోయ్" అనే ఆర్తనాదాలు కూడా వినిపిస్తున్నాయి. ఏమీ చెయ్యలేని సింహాచలం. ఆర్తనాదాల స్థాయి హెచ్చుతోంది ధర్మామీటరులోని పాదరసంలా. సింహాచలానికేమీ తోచలేదు. ఇరుగుపొరుగు ఆడాళ్లను పిల్చుకొచ్చేడు

"పైడితల్లికి కాన్పు కట్టంగా వుందిరా! ఇక్కడుంటే ఏవీ లాబం నేదు పట్నం ఎల్లి పెద్దాసుపత్రిలో చూపించాలి బీగా ఎల్లరా" వెంకమ్మ ఉచిత సలహా.

"ఎలా అత్త! చేతిలో దమ్మిడీ నేదు పట్టణమంటే మాటలా! మందులు, డాకటేర్లు, కరుసు పని"

"అలాగని నిండు పేనాలు తీసుకుంటామా! మునసబుగారి బండి కట్టికెల్లి సర్కారాసుపత్రిలో జేర్పించు. పైసలక్కర్లేదు. అన్నీ ఆల్లే చూసుకుంటారు' పాలూ, రొట్టి ఆల్లే యిత్తారు. సన్నబియ్యం అన్నం కూడా ఎడ్తారు. ధైర్యం చెప్పింది. అవూర్లో సన్నబియ్యం ప్రెసిడెంటు, మున్సబుగారూ తప్ప ఎవ్వరూ తినరు. తినరు అంటే సహించక కాదు భరించలేక. అరక్కకాదు. దొరక్క

క్షణాల మీద బండి సిద్ధమైంది. ఇరుగుపొరుగు తలో కొంత పోగు జేసి వంద రూపాయల దాకా సింహాచలం చేతిలో పెట్టేరు. డబ్బులు బొడ్లో దోపుకున్నాడు చీకట్లను చీల్చుకుంటూ– వెల్తురును వెదుక్కుంటూ బండి పట్నం బయల్దేరింది.

గవర్నమెంటు వారి ఆసుపత్రి. అంటే ప్రజల ఆసుపత్రి ఆవణంతా చిన్నకార్లు, స్కూటర్లు – సైకిళ్లు – రిక్షాలతో నిండిపోయింది. స్టెతస్కోపులు విలాసంగా పచార్లు చేస్తున్నాయ్ ఇస్త్రీ గౌనులు మాసిపోకుండా జాగ్రత్తపడుతున్నారు నర్సమ్మలు. బీడీలు కాల్చుకుంటూ వార్డ్‌బాయ్‌లు.

యీ హడావిడి చూస్తే సింహాచలానికి భయం పుట్టింది. స్వేచ్ఛగా అడవిలో తిరిగే పెద్దపులిని బోనులో పెట్టి సర్కసు చేయిస్తున్నట్లుంది అతని పరిస్థితి.

"భయంకరమైన బాస్ ముందు కొత్తగా ఉద్యోగంలో చేరిన ఎల్డీసీలా

"బిర్లా కంపెనీ మేనేజరు ముందు బీడీ కొట్టు బాబులా

"ముఖ్యమంత్రి ముందర పంచాయతీబోర్డు ప్రెసిడెంటులా

"అధిష్టాన వర్గం ముందు సామాన్య కార్యకర్తలా – వుంది అతని పరిస్థితి. అంతలోనే తమాయించుకున్నాడు. ఇంత మంది పెద్దోళ్ళుండగా తన పెళ్ళాని కొచ్చిన భయం లేదన్న ధీమా అతని భయాన్ని కొంచెం పక్కకు నెట్టింది కాని అంత పెద్ద ఆసుపత్రిలో పైడి తల్లిని ఎక్కడకు తీసుకెళ్ళాలో తెలీడం లేదు ఎవర్ని పంకరించాలన్నా బెరుకుగా వుంది. అంతా తనెదుట నుంచే కదిలిపోతున్నా ఎవర్ని అడిగే ధైర్యం లేదు నిముషాలు గడిచిపోతున్నాయ్.

పైడి తల్లి మూలుగులు క్షణక్షణానికి పెరిగిపోతున్నాయ్. మధ్యతరగతి వాడి అప్పుల్లా.

తెగించక తప్పదనుకున్నాడు. ఒక తెల్ల గౌను నాపేడు

"అమ్మగారూ! మా ఇంటిది పురిటి నొప్పులొత్త బాధ పడ్తంది. డాకటేరు బాబు ఎక్కడుంటారు. అమాయకంగా అడిగేడు బెదురుతూనే.

ఖూనీ రాగాలు తీసుకుంటూ వెళ్తున్న తెల్లగౌను నల్లపాప ఒక క్షణం ఆగింది. అతన్ని ఎగాదిగా చూసింది.

నొప్పులు తన పెళ్ళానికైతే తనను చూడ్డం ఎందుకో అతని కర్థం కాలేదు. అయినా ఆ ముక్క తను పైకి అనలేదు. గౌను పాప కూడా ఏమీ అనలేదు. చేత్తో ఒక వైపు చూపిస్తూ మళ్లీ రాగం (రాగం పేరు కాదు, పాత రాగం) తీసుకుంటూ తన భారీ శరీరాన్ని ముందుకు తోసుకుంటూ వెళ్లిపోయింది.

* * *

అది పురుళ్ల వార్డు. బయట బల్లలున్నాయ్ బల్లలనిండా నల్లులు బల్లలపై కాబోయే పిల్లల తల్లులూ వున్నారు సింహాచలం నెమ్మదిగా లోపలకు వెళ్లబోయేడు.

"ఏయ్ ఆగు. ఏంటా హడావిడి. బుద్ధిలేదూ. వార్డులో పేషెంట్లున్నారు" ఒక చిర తల్లి చెయ్యి అడ్డం పెట్టి మరీ ఘీంకరించింది. వార్డులో పేషెంట్లు కాక పెళ్లికొడుకులుండరని ఆవిడకూ తెలుసు.

"డాకటేరుగారు కావాలమ్మా! పైడితల్లి నొప్పులు బరించనేకపోతా వుంది.

"అయితే. ఎప్పుడు బడితే అప్పుడు వెళ్లడవేనా? డాక్టరుగారు లోపల పేషెంట్లను చూస్తున్నారు. కాస్సేపు నిలబడు. సాధ్యమైనంత చికాకు ప్రదర్శించింది చీరెతల్లి చేసేదిలేక ఆగిపోయేడు. ఎంత సేపైనా డాక్టరు బయటకు రాడు చీరెతల్లి తనని లోపలకు వెళ్లనీయదు. పైడితల్లి మూలుగులు పై స్థాయికి వెళుతున్నాయ్. ఏవీ తోచక బిక్కచచ్చిపోయి నిలబడిపోయేడు.

పక్కనున్న ఆసామీ సింహాచలాన్ని కనిపెడ్తూనే వున్నాడు. నెమ్మదిగా దగ్గర కొచ్చి భుజం మీద చెయ్యేసేడు.

"నీకు బొత్తిగా ఆసుపత్రిలో అనుభవం లేనట్లుంది. ఇలా దిగాలుగా నిలబడితే ఎలా? యిక్కడ పనులు జరగాలంటే డబ్బులు కావాలి. లేదా పలుకుబడైనా కావాలి. ఆ రెండూ లేకపోతే యిక్కడ పలికే దిక్కుండదు. అవి వుంటే యిక్కడ డాక్టర్లే కాదు, కుర్చీలు, బల్లలు కూడా పలుకుతాయ్. ఆ గుమ్మం దగ్గర "హిడింబి" ముక్కు ఆమె "ఆయా" ఆ చేతిలో అయిదు రూపాయలు పెట్టు నీకు ప్రవేశం దొరుకుతుంది" శ్రీకృష్ణ పరమాత్ముడిలా గీతోపదేశం చేసాడు.

"ఈ యిసయాలన్నీ మీకెలా తెలుసు? అదేదో రోదసి రహస్యంలా వుంది అతనికి. సమాధానంగా పెద్ద వేదాంతిలా చిన్న చిరునవ్వు నవ్వేడు. పిచ్చోడా! యీ ఆసుపత్రిలో నాలుగు నెలల అనుభవం నాది.

నెమ్మదిగా చీరతల్లి దగ్గరకెళ్లేడు సింహాచలం.

"ఎన్నిసార్లు చెప్పాలయ్యా నీకు. బయట నిలబడమంటే మాటి మాటికి వస్తావేం". చిరాకు వ్యాల్యూమ్ యింకాస్త పెంచింది.

సింహాచలం బదులు చెప్పలేదు. బొడ్లో చెయ్యి పెట్టేడు. చేత్తో తీసి చీర తల్లికందించేడు. పూనకం ఒచ్చినట్లయిందావిడగారికి. నువ్వు మనిషివా? గొడ్డువా? నేనెవర్ననుకున్నావ్? ఎంగిలి చుట్టిస్తావా? అగ్గి మీద గుగ్గిలమైంది

అప్పటికి గాని తన పొరపాటు అర్థంకాలేదు. రాత్రి సగం కాల్చి దాచుకున్న చుట్టపీక పొరపాటున చేతికొచ్చింది.

'సెమించడమ్మా! తప్పయి పోయింది.' చుట్టపీకను తిరిగి భద్రంగా దాచుకున్నాడు. ఈసారి ఒళ్ళు దగ్గర పెట్టుకున్నాడు అయిదు రూపాయల

నోటు తీసి చేతికిచ్చేడు. దాంతో పిరతల్లి అమావాస్య మొగంలో మతాబులు వెలిగై. పూనకం తగ్గి, చుట్టూ ఒకసారి చూసింది నోటుకేసి మూడు సార్లు చూసింది జాగ్రత్తగా జాకెట్టులో తుల్లో దోపుకుంది. అప్పుడే సింహాచలం జాకెట్టులోకి చూచేడు. పది పైసల నాణెం దగ్గర్నుంచి పది రూపాయల నోటు వరకూ వున్నాయి కష్టబ్యాంకులావుంది నెమ్మదిగా పిరెతల్లి దారి తొలిగింది

"జాగ్రత్తగా లోపలికెళ్లు హడావిడి చెయ్యకు డాక్టరుగారు పనితొందర్లో వుంటె పలకరించకు. పక్కనే నిలబడు. ఆయన ఎలిస్తేనే పలుకు. వినయంగా మాట్లాడు. కొత్తగా కాపురానికి వెళుతున్న కూతురికి చెప్పినట్టు అన్ని జాగ్రత్తలూ చెప్పింది.

ఎవర్నయినా అడుగు ఏం మనుష్యులో ఏంటో బొత్తిగాయింగితం వుండదు.

బుర్ర గోక్కుంటూ బయటి కొచ్చేడు సింహాచలం ఇంతలో అక్కడికి ఒకతను హడావిడిగా వచ్చేడు. కాకి నిక్కరు, తెల్ల చొక్కా వేసుకున్నాడు. నల్లగా తుమ్మమొద్దులా వున్నాడు. తలదువ్వుకోలేదు. వెంట్రుకలు చిందర వందరగా వున్నాయి. వచ్చి రాగానే –

"ఏంబాబూ! కేసేంటి? సర్జికలా? మెడికలా? సర్జికల్ అయితె కృష్ణమూర్తిగారు మెడికల్ అయితే రామమూర్తిగారు. అన్ని విషయాలూ నాకొదిలెయ్యండి నాకు ఇరవై రూపాయలు. డాక్టరుగారి కెంత యిచ్చు కుంటారో – ఆయనా– మీరూ మాట్లాడుకొండి అయిదవ తరగతి విద్యార్థిలా పాఠం గడగడా వప్ప జెప్పేసాడు

సింహాచలానికి ఒక్క ముక్క కూడా అర్థంకాక పిచ్చి చూపులు చూశేడు. ఇంతలో మళ్లీ మొదటి ఆసామి వచ్చేడు.

'కంగారు పడకు తమ్ముడు! ఇక్కడ డాక్టర్లందరికి యిలాంటి బ్రోకర్లుంటారు వీళ్లు కేసులు అప్పజెప్పి డబ్బులు ముట్ట జెప్పిస్తారు. యీ బ్రోకర్లు అవసరం యిక్కడ వైద్యానికి చాలా వుంది. పేషెంట్లకూ– డాక్టర్లకూ మధ్య యీ బ్రోకర్లు ఆనకట్ట లాంటి వారు." చెప్పడం పూర్తిజేసి చిన్న నవ్వు నవ్వేడు.

సింహాచలానికి దంతా అయోమయంగా వుంది. తను పని జేసే మురాలో నో– సంతలో గొడ్ల అమ్మేదగ్గరో – పక్కఊర్లో "నూకాలమ్మ కంపెనీ లోనో బ్రోకర్లుంటారని తెలుసుగాని యీ డాక్టర్లకు బ్రోకర్లే విటో చచ్చినా తనకు అర్థంకాలేదు యీనాటికి చచ్చినా అర్థంకాని విషయాలు అతనికి చాలా వున్నాయి–

'మద్రాసులో వుండే సినిమా వాళ్లు తడికెల హాల్లో ఎలాకనిపిస్తారో'

కాపుసారా అమ్ముకొనే ఎంకడు ఎమ్మెల్యే అయిపోయి తడుపరి వెంకటేశ్వర రావుగారు"గా మారిపోయి– పదెకరాల నిమ్మతొటకూ– పట్నం నుంచి తెచ్చిన చిన్నదానికి ఎలా యజమానై పోయాడో

ఊళ్లో ఎవడో కన్నయ్యకు ఓటేస్తే థిల్లీలో

"ఏమయ్యా! ఏకు బుద్దుందా" పైడితల్లిని పరీక్షించగానే డాక్టరుగారి మొదటి ప్రశ్న తనకు బుద్ధి లేక పోవడానికి కారణం పైడితల్లికి కడుపు రావడమో– ఆసుపత్రికి తీసుకురావడమో



అర్థంకాలేదు సింహాచలానికి

"యీవిడ పరిస్థితి బాగా ముదిరి పోయింది ఎప్పుడో తీసుకు రావాల్సింది. ఆలశ్యం చేసావ్! ఊరికే చికాకుపడ్డం తప్ప ఏంచెయ్యాలో చెప్పడం లేదు

ఐదొణ్ణా రచ్చించాలి. పరమ పెబువులు.

సరెలే ఓ పి లోకి వెళ్లి చీటి రాయించుకురా

సిటీ ఎక్కడ రాత్తారండి"

నాతలకాయ దగ్గఱ. వెళ్లవయ్యా వెళ్లి

ఇందిరమ్మ గద్దెక్కేడ వేంటో" సింహాచలానికి యీనాటికి తెలీదు. తెలీని వాటి గురించి తలబద్దలు కొట్టుకోవడం తనకిష్టం లేదు "ఇంతకి యిప్పుడేం చెయ్యడం " అన్నట్టుగా చూసెడు ఆ ఆసామికేసి సమాధానంగా చిన్ననవ్వు విసిరేసాడు. నేనున్నానని అభయమిచ్చేడు తన పేరు ·కొటేశ్వర్రావన్నాడు, ఊరు ఏలేశ్వరం అన్నాడు. పెళ్ళానిక "క్షయ' అట. యిక్కడ జేర్చి నాలుగు నెలలైందట సూపర్నెంటు దగ్గర్నుంచి గేటు జవాను వరకూ అంతా మనం ఎంత చెప్తే అంత అన్నాడు 'నాతోరా" చక్రం తిప్పేస్తానన్నాడు. బ్రోకరు కేసి ఉరిమి చూసెడు యీకేసు లాభం లేదనుకొని బ్రోకరుపక్కకు జారుకున్నాడు.

కొటేశ్వర్రావు చూపులకే బ్రోకరు పారిపోవడం సింహాచలానికి ఆశ్చర్యం వేసింది.·ఆ సమయంలో కొటేశ్వర్రావు విశ్వరూపంతో శ్రీకృష్ణుడిలా కనిపించేడు మౌనంగా కొటేశ్వర్రావుని అనుసరించెడు.

. . .

చీట్లు రాసే దగ్గఱ ఒక డాక్టరు– నర్సు ఉన్నారు డాక్టరు నెమ్మదిగా ఏదో గొణుగుతున్నాడు. నర్సు ఒయ్యారంగా– మెలికలు తిరిగి పోతోంది కిలకిల నవ్వుకుంటూ కువకువలాడుతోంది

"వీళ్లిద్దరూ మొగుడూ–పెళ్లాలా?

"నీమొగం . ఏవీకారు. డాక్టరు–నర్సు– ఆడమగ– అంతే"

"మరి అంత యిదిగా ఉన్నారేంటి? సింహాచెలం కఠంలో అమాయకత.

"అలావుండాలి మరి. అలాంటి అవగాహన వుంటుంది ఉండాలి. అది వృత్తి ధర్మం.

'కలిసి–మెలిసి– ఆడుతూ– పాడుతూ తుళ్ళుతూ కేరింతలు కొడూ్త మధ్య మధ్యలో రోగులకు సేవచెయ్యాలి" అదికత. మెత్త మెత్తగా మందలించేడు కొటేశ్వర్రావు తనకు తెలీని వాటి లిస్టులో దీన్ని కూడా చేర్చుకున్నాడు.

కొటేశ్వర్రావు చొఱవగా లోపలికెళ్లి– రెండు నిముషాలు మాట్లాడి తిరిగొచ్చెడు

"పది రూపాయలియ్యి" చెయ్యి జాపేడు

"ఎందుకు? మంచానికి అదా? సింహాచలానికనుమాన మొచ్చింది.

'అద్దె కాదు నీ తలకాయ. ఇది లాడ్జింగనుకున్నావా మంచాలు అద్దెకివ్వడానికి. ఇక్కడ అద్దెలుండవు మామూళ్ళుంటాయి."

"మామూళ్ళు యివ్వక పోతే పైడితల్లిని జేర్చుకోరా?"

'చచ్చు ప్రశ్నలు వెయ్యకు ప్రతిపక్ష సభ్యుడిలా– ఆయన సీమ చదువులు చదివిన పెద్ద డాక్టరు గారు. పది హెనొందలు జీతం నీ ముష్టి పదిరూపాయలు లెక్కా?'

అంత డాకటేరుగార్కి తన ముష్టి పది ఎందుకో తెలీక పోయినా . పది రూపాయలూ చేతిలో పెట్టేడు.

డాక్టరు గారిచ్చిన చీటి చేతిలో పట్టుకొని, శల్యూట్ కొట్టి కొటేశ్వర్రావు పులి లాగ నడుచుకుంటూ వచ్చేడు.

పిల్లిలాగ సింహాచలం వెంట నడిచెడు.

"సిస్టర్' యీవిడకు ఆపరేషను జేసి బిడ్డను తియ్యాలి. రేపు ఉదయమే ఆపరేషను . అన్నీ సిద్దం జెయ్యడం" పైడితల్లిని పరీక్షించిన డాక్టరు నర్సుతో చెప్ప కోటు సర్దుకుంటూ వెళ్లిపోయెడు.

తెల్ల గౌనులో ములక్కాడ"లా వేళ్లాడుతున్న నర్సు దగ్గఱకొచ్చింది. "ఆపరేషను చేసే డాక్టరు గార్కి ఏభైరూపాయలు, ఇతర ఖర్చులు ఇరవై సిద్ధంగా వుండు. నర్సు చిలక పలుకులు సింహాచెలానికి మాత్రం కర్ణ కఠోరంగా వున్నాయి–

"అన్నీ సిద్ధమే ఏర్పాట్లు కానీండమ్మా" కొటేశ్వర్రావే బదులు చెప్పేథు.

"తొందఱపడకు, నాదగ్గఱ డబ్బులేదు" సింహాచలం అడ్డమొచ్చేడు.

సింహాచెలాన్ని దూరంగా లాక్కెళ్లేడు. 'పిచ్చి సన్నాసి! డబ్బు లివ్వక పోతే ఆపరేషను చెయ్యరు. నీ పెళ్లాం దక్కదు' ఇది ఆసుపత్రి. అన్నసత్రం కాదు తెలిసిందా?

"సర్కారోల్లు జీతాలిత్తారు. యిది దరమాసుపత్రి మామూళ్లిందుకివ్వాలి?"

కొటేశ్వర్రావు తెరలు తెరలుగా నవ్వేడు. ఆనవ్వులో నువ్వీ యుగానికి చెందిన మనిషివేనా అనే అర్థం ధ్వనించింది.

"ఇది కలియుగం కాదు. మామూళ్ల యుగం. వసూళ్ల యుగం. నువ్వు యిల్లు అమ్ముకొని పెళ్ళిచేసుకోవచ్చు. ఒళ్ళు గుల్ల జేసుకొని పెళ్లాన్ని పోషించవచ్చు. అయితేనేం – కొత్త చీర తెచ్చిరోజు నీ పెళ్లాం జయమాలినై పోతది. లేకపోతే శ్రీరంజని అవతారమే. పై ఆదాయం మహిమ అలాంటిది. పాలు తెల్లగా వుండటం – నీరు పల్లంలో కేవెళ్లడం ఎంత మామూలో – మామూళ్ళు కూడా అంత మామూలు." నా మాటలు బుర్రకెక్కుతున్నాయా? అన్నట్టు ఒక్క క్షణం ఆగి సింహాచలం కేసి చూసేడు.

అర్థమైంది అని నోటితో చెప్పకుండానే బొడ్లో కాగితాలు తీసి అందించేడు – ఆ కాగితాలు నర్సుకందించి "సరిపోయిందా" అన్నాడు.

లెక్కదేముంది లెండి అంటూనే రెండుసార్లు లెక్కెట్టుకుంది నర్సమ్మ.

"యీ పేషెంటును 24వ వార్డు జేర్చండి. పదిహేనో బెడ్. వార్డు బోయ్‌కి హుకుం జారి జేసి తన పనిలో తాను మునిగిపోయింది.

స్ట్రెక్చర్ కదుల్తోంది.

కొత్త కవిగారి కలంలా – దున్నడం చేతకాని వాడి హలంలా. గతుకుల రోడ్డుపై కొత్త కారులా – ట్యూబు పంచరైన సైకిల్లా – నెలాఖరు రోజుల్లో బడికి నడిచే పంతుల్లా – నెలలు నిండిన గర్భిణిలా – తద్దినం భోజనం చేసిన బొక్తలా – నత్త నడక నడుస్తోంది. నడిచి – నడిచి – యిక లాభం లేదు అన్నట్టు ఆగిపోయింది.

"ఎందుకాగినట్టో" సింహాచలానికనుమాన వొచ్చింది.

కొటేశ్వర్రావుకు తెలుసు ఎందుకాగిందో. అతను ఆశ్చర్యపోలేదు. అతని ఆశ్చర్యమల్లా యిప్పటిదాకా ఎందుకు ఆగలేదా అనే –

"మాకు మామూలండి" వార్డ్ బాయ్ జెయ్యి జాపేడు.

పరిస్థితి అర్థం అయిన సింహాచలం వాదించలేదు మౌనంగా కర్మ చేసే బ్రాహ్మణుడిలా విధి నిర్వర్తించేడు. నడక మళ్లీ మొదలైంది. పైడితల్లి గండం గట్టెక్కి – మనిషి మంచమెక్కింది.

"మనం కాస్త ఎంగిలిపడి, పైడితల్లికి టీ నీళ్లు పట్టుకొద్దాం, చిల్లరుందా? వార్డులో నుంచి సింహాచలాన్ని బైటకు లాక్కొచ్చేడు కొటేశ్వరరావు.

బొడ్డుకేసి దీనంగా చూపించేడు సింహాచలం.

"బయటకెళ్లి ఒక చుక్కేసుకొద్దాం. మనసు తేలికవుతాది. నిషా లేకపోతే ఆసుపత్రి వాతావరణంలో నిద్రపట్టదు."

కొటేశ్వరరావు హితవు కాదనే ధైర్యం తనకు లేదు. అందులోనూ చుక్క విషయంలో. పీకల వరకూ తాగేరు. కడుపునిండా మెక్కేరు.

"రెండో ఆటకు వెళ్దాం. వస్తావా?"

"పైడితల్లిని వదిలి నేనుండలేను. నేను రాను. నువ్వెళ్ళు."

"సర్లే. ఓ రూపాయ్ పడేయ్ ... నిన్నెవరేమన్నా మన పేరు చెప్పు. నీకేం భయంలేదు." సినిమాకెళూ్త అభయమిచ్చేడు కొటేశ్వర్రావు.

.....

ఆగు ఎక్కడికి జోరుగా పోతున్నావ్? ఆసుపత్రి గేటు కాపలావాడు చెయ్యి అడ్డం పెట్టేడు. బయటకెళ్లేటప్పుడు లేడు వీడు. యిప్పుడెక్కడ్నుంచి ఊడిపడ్డాడో అనుకుంటూ –

"మా పైడితల్లి లోపలుంది. ఎల్లాలి." వెళ్లబోయేడు.

"ఆడవాళ్ల వార్డా: పాసుందా?" చెయ్యి అడ్డం తియ్యలేదు.

"పేసా? అంటే?" ఆ మాట తొలిసారిగా విన్నట్టుంది తనకు.

"యీ టైములో పాసు లేకపోతే వెళ్లనీయరు, తెలిసిందా?" తెలియనిదాన్నే మళ్లీ చేప్పేడు.

"కొటేశ్వర్రావుగారు నాకు తెలుసు ఆయన మీతో చెప్పమన్నాడు." కంఠంలో ధీమా వుంది. కొటేశ్వర్రావు అంటే ఆరోగ్యశాఖా మంత్రో –

ఆసుపత్రి సూపర్నెంటో అన్నంత నమ్మకం వుంది అతనికి.

"కోటేశ్వర్రావా? కోటేశ్వర్రావా? పాసులేంది కుదరదు. తప్పుకో." యీసారి కాపలా మనిషి గదమాయించేడు.

"కోటేశ్వర్రావుతో చెప్పి వీడి పని చూడాలి." సింహాచలానికింకా భ్రమలు తొలగలేదు. ప్రక్కకు తప్పుకున్నాడే గాని లోపకెళ్లడం ఎలా? అతని మనసంతా పైడితల్లి మీదే - స్కూటర్లూ - చిన్న కార్లూ ప్రక్కనుంచే వెళ్లిపోతున్నాయ్. కాపలావాడు శల్యూట్ కొట్టి మరీ దారి యిస్తున్నాడు. "పాసు"లంటే చిన్నకార్లూ - స్కూటర్లూ అనుకున్నాడు. తన ఎడ్ల బండిని దూరంగా విప్పేసినందుకు చాలా బాధపడ్డాడు. ఏదో ఒకటి ఎక్కితేనే గాని లోపలకు వెళ్లనివ్వరని తన అభిప్రాయం.

యీ లోపు ఒక బుష్‌కోటు బాబు" లోపలికెళ్లబోయేడు. గేటు మనిషి మామూలుగానే అడ్డం పెట్టేడు. బుష్‌కోటుబాబు జేబులో చెయ్యి పెట్టి చిల్లర తీశేడు. కాపలా మనిషి చిల్లర తీసుకొని జేబులో వేసుకున్నాడు. శల్యూట్ కొట్టి దారి తొలిగేడు.

పాస్ అంటే యిప్పుడర్థమైంది సింహాచెలానికి. తెర తొలిగింది. బొడ్డు తడిమితే అర్ధరూపాయ బిళ్ల తగిలింది. దాన్నందుకొని గేటు మనిషి ముసి ముసిగా నవ్వేడు. పాస్ అంటే యిప్పటికైనా అర్థమైనందుకు ... పద్మవ్యూహంలో సింహాచెలం జొరబడ్డాడు.

సింహాచలానికి నిద్ర రావడం లేదు. ఆసుపత్రుల్లో మందులు లేకపోయినా - పేషెంట్లకు మంచాలు లేకపోయినా, దుప్పట్లు శుభ్రంగా లేకపోయినా, ఆ ప్రాంతాల్లో మానవత్వం, దయాదాక్షిణ్యాలకు చోటు లేకపోయినా, దోమలకు మాత్రం లోటుండదు. యీ దేశంలో ఏం లేకపోయినా ఆకలికి లోటు లేనట్లు వరండాలో కొంతమంది దోమల్ని తోలుకుంటూ చప్పుళ్లు చేస్తూ వచ్చే నిద్ర కూడా పారిపోతోంది. కొంతమందికి మాత్రం ఆ శబ్దాలు రేడియో సంగీతంలా పనిచేస్తోంది. సింహాచలం కప్పుకేసి చూస్తూ జాగరణ చేస్తున్నాడు.

నైట్ డ్యూటీ "స్టాఫ్" నర్సు డ్యూటీకి వచ్చింది. కాస్సేపటికి "రాయల్ నర్సు వచ్చింది. ట్రయినీ నర్సులను "రాయల్" నర్సులంటారు. వాళ్లను స్టాఫ్ నర్సుల క్రింద వేస్తారు ట్రయినింగుకు.

"గుడ్‌నైట్ స్టాఫ్" రాయల్ నర్సు విష్ చేసింది.

సమాధానంగా చిరునవ్వొకటి విసిరేసింది స్టాఫ్ నర్సు. నర్సులు కూడా నవ్వుతారా? అంటే నవ్వుతారు అప్పుడప్పుడు అవసరంకొద్దీ. ఆ నవ్వు దేవతా వస్త్రాల్లా అందరికీ కనిపించకపోవచ్చు, వినిపించకపోవచ్చు అంత మాత్రాన నవ్వరంటే అన్యాయం ... "డాక్టర్ల రాతలు మందుల కొట్టోడికే

విముక్తి

ఎరుక" అన్నట్లు నర్సుల నవ్వులు కూడా కొందరికే తెలుస్తాయి. గుంటూరులో ఆ మధ్య ఒక రెడ్డిగారు తనకు పాముల భాష "తెలుసన్నాడు. ఆ భాషలో పాముల్తో మాట్లాడి వాటిని చెప్పు చేతల్తో వుంచుకోవచ్చు" అన్నాడు. అలాగే నర్సులకుకూడా ఒక భాష వుంది. వాళ్లలో నవ్వడమే చేతకాని వాళ్లూ వుండొచ్చుకూడా. వాళ్లు ధృతరాష్ట్రుడు పుట్టుకతోనే కళ్లు లేకుండా పుట్టినట్లు - పుట్టుకతోనే నవ్వు లేకుండా పుట్టేరని కాదు. వృత్తిని బట్టే కొందఱు అలా మారిపోతారు. వాళ్లకు నవ్వు - లవ్వు తెలీదని కాదు. రోగుల మధ్య - శవాల మధ్య - ఏడుపుల మధ్య వాళ్లు బండబారిపోతారు.

అంతేకాదు. నర్సులమ్మలు మాటిమాటికి నవ్వకూడదు. పబ్లిక్‌లో యిధైపోతారు. అందుకే నవ్వుల్ని కూడా వాళ్లు దాచుకుంటారు బంగారంలా.

అందులోనూ - రిక్షావోణ్ణి చూసి పోలీసోడు నవ్వకూడదు. నవ్వితే "యివాళ చిలక కొట్టుడెంత గురూ" అంటాడు.

భక్తుణ్ణి చూసి పూజారి నవ్వకూడదు. నవ్వితే "అయ్యగారూ, పచ్చడి చేసుకుంటాను కొబ్బరి చిప్ప యిప్పించండి" అంటాడు. కొంతమందిని చూసి కొంతమంది నవ్వకూడదు. అది వృత్తి రహస్యం.

"అమితాబచ్చన్ ఆరోగ్యం ఎలా వుంది?" స్టాఫ్ అడిగింది.

"ఈ రోజే కళ్లు తెరిచేడట స్టాఫ్!" రాయల్ నర్సు సమాధానంలో వినయంతో బాటు స్టాఫ్‌కు తెలియంది తనకు తెలుసు అనే గర్వం కూడా తొంగి చూచింది, ఒంట్లో వంపుల్తోపాటు

"అమితాబ్ గురించి, దేవాలయాలు. మశీదులూ, చర్చిల్లో కూడా ప్రార్థనలు చేయిస్తున్నారట. తమ హీరో ఆసుపత్రిపాలైనందుకు యిద్దరమ్మాయిలకు గుండె ఆగిపోయిందట. ఒక కుర్రాడికి పిచ్చెక్కిందట. అతనికి మా రక్తం యిస్తాం - ప్రాణం యిస్తాం అని పోటీలు పడుతున్నారట. అతని భార్యకూ - బంధువులకూ కూడా ఛాన్సు యివ్వకుండా వాళ్ల వంతు కూడా వీళ్లే ఎడతెరపి లేకుండా ఏడుస్తున్నారట ..." యిలా తనకు తెలిసినవీ - తెలియనివీ ఊహించినవీ కలిపి చెప్పుకుపోతోంది హుషారుగా.

"అమ్మా! మా ఆడది నిద్దరోవడంలేదు. శానా బాధపడిపోతన్నాది. తవరు ఒక్కసారి రాండమ్మా -" సింహాచలం బెరుకుగానే పిలిచేడు.


"వీడెవడు పానకంలో పుడకలా?' అని అర్థం వచ్చేటట్లు తీక్షణంగా చూసింది

"అమితాబ్ చావుబ్రతుకుల్లో వుంటే వీడి గొడవేంటి?" స్టాఫ్ చూపుల్లో అసహనం తప్ప తీక్షణత లేదు.

"ఇంతకీ అమితాబ్ కోలుకుంటాడా!"

ఆమెకు అమితాబ్ అంటే చచ్చేంత క్రేజ్. చదువుకొనేటప్పుడు తను హేమమాలినిలా భావించేది తనకు కాబోయే భర్త ధర్మేంద్రలా వుండి చిన్న కారూ - షోకైన యిల్లూ - ఘూర్కా - కుక్క పిల్లా - యిలా పంచరంగుల కలలు కనేది. కాని యిప్పుడు యీవిడ భర్తకు అవేమి లేవు ఒక్క సైకిలు షాపు తప్ప. యీమెను కార్లో ఎక్కించుకుని షికార్లు తిప్పడు. కాస్త మందెక్కువైనప్పుడు వీపు విమానం మోత మోగిస్తాడు. అందుకే ఆవిడగార్కి మొగుడిలో సినిమా హీరో కనిపించక సినిమా హీరోల్లో మొగుణ్ణి వెతుక్కుంటుంది.

"ఏమో స్టాఫ్! ఆయన త్వరగా కోలుకోవాలి. ఆయన మనాసుపత్రిలో చేరినా బాగుణ్ను. అతనికి సేవలు చేసుకొనే అదృష్టం మనకు దక్కేది ఉత్తర భారతంలో పుట్టకపోవడం మన దురదృష్టం". రాయల్ నర్సు ప్రస్తుతం కలల స్టేజిలోనే వుంది.



అప్పుడప్పుడు బాయ్ ఫ్రెండ్స్‌లో ఆవిడ సినిమా హీరోల్ని దర్శిస్తుందని చెప్పకూడదు. కారణం ఆమె యింకా "మిస్సే" కాబట్టి.

"ఒకమారొచ్చి సూడండమ్మా! నా పెళ్లాం గిల గిలలాడిపోతాంది". సింహాచలం రిమైండర్.

"చంపేస్తున్నావయ్యా! ఛీ ... వెధవ ఉద్యోగం. కష్టంలేదు సుఖంలేదు. విసుక్కుంటూ లేచింది స్టాఫ్. సుఖం అంటే ఆమె భాషలో అమితాబ్ గురించి కలలు గనడం. కష్టం – అంటే అతనికి జబ్బు చేయడం ...

....

పైడితల్లికి ఆపరేషన్ చేసి బిడ్డను తియ్యాలి. రక్తం ఎక్కించాలి. పైడితల్లిని పరీక్షించి డాక్టరుగారు తీర్పు చేప్పేరు.

"తప్పకుండా ఎక్కించండి బాబయ్యా! ఎలాగైనా దాన్ని కాపాడండి."

"రక్తం కొనుక్కోవాలి. వెంటనే పట్రా!"

రక్తం కొనడవా? ఇదేంటి? అదేవన్నా బియ్యమా బట్టలా కొనుక్కోడానికి పొలం– పుట్ర – నగ - నట్ర కొనుక్కుంటారు. ఎవరైనా మందులు కొనుక్కుంటారు గాని రక్తం – మాంసం – కొనుక్కోవమేంటి? రక్తం ఏ కొట్లో అమ్ముతారు. అమ్ముకోడానికి అదేవన్నా, కోడా – ఆవా – మేకా? సింహాచలం మెదడులో ఆలోచనలు కందిరిగల్లా

ఉపమానాలు

మట్టిబొమ్మలు మాట్లాడవు
మందారాలూ మాట్లాడవు
మమతల మందాకినిలో మునిగిన
మనసు లెప్పుడూ మాట్లాడవు
మౌనం తృప్తికి ఉపమానం
మాట అసంతృప్తికి కొలమానం.

–డా. నెల్లుట్ల

విముక్తి

ముసిరాయి.

"బాబయ్యా! పోనీ నా పెళ్లానికి నా రక్తం ఎక్కించండి"

వెంటనే పరీక్షలు జరిగెయి. మీ గ్రూపులు వెరు. నీ రక్తం పనికిరాదు. ఆపరేషన్ వెంటనే చెయ్యాలి. లేకపోతే బ్రతకదు. తర్వాత నీ యిష్టం. డాక్టరు మరో పేషెంటు దగ్గఱకి జరిగేరు.

ఉన్న ఆశ కాస్త ఉడిగిపోవడంతో ఏం తోచక తల పట్టుకుని ఉండిపోయేడు సింహాచలం. అతని బుర్రలో కోటేశ్వర్రావు మెరిసాడు.

"ఏ గ్రూపు రక్తం కావాలన్నా "బ్లడ్ బ్యాంకు"లో దొరుకుతుంది. కొనుక్కోవాలి. నీ దగ్గర డబ్బుందా?"

"లేదు. ఉన్నదంతా నిన్ననే అయిపోనాది. సేతిలో సిల్లి గవ్వ నేదు".

"చిల్లి గవ్వకు రక్తం అమ్మరు. సేకోడిలు కూడా యివ్వరు. ఒక పని చెయ్యి. నీ రక్తం అమ్మి ఆ డబ్బుల్తో నీ పెళ్లానికి రక్తం కొందాం."

గొడ్డు అమ్మకంలా – యీ రక్తం అమ్మడం – కొనడం ఏవిటో తెలీకపోయినా అతణ్ణనుసరించక తప్పలేదు.

పైడితల్లికి రక్తం కొని వగర్చుకుంటూ వచ్చేడు. మంచం మీద పైడితల్లిని తట్టి లేపాడు. కాని ఎంత తట్టినా లేవడంలేదు.

పైడితల్లి లేవదనీ – ఏ మందులూ అక్కర్లేని – మరో లోకాలకు వెళ్లిపోయిందని గ్రహించడానికతనికెంతో సేపు పట్టలేదు కళ్లల్లోంచి నీళ్లు రాలేదు.

యీసారి సింహాచలం ఏడవలేదు. విరక్తిగా నవ్వుకున్నాడు పైడితల్లికి యీ ఆసుపత్రి నుంచి 'విముక్తి" కలిగిందని. □

అంకితం

స్నేహంలోని తియ్యదనాన్ని పూర్తిగా రుచి చూపించిన మా చిట్టంశెట్టి వీర్రాజుకు –

రచయిత

కూర్చుంటూ అన్నాడు.

"పది క్లర్క్ ఖాళీలు భర్తీ చేయడానికి పాఠ్యమినాడు ఇంటర్వ్యూ కండక్టు చేశాను. మెరిట్‌పై నిన్ను సెలక్టు చేశాను. అది నా దానగుణానికి చిహ్నం. మా బావమరిది కొడుకు లిద్దరికి ఉద్యోగాలు ఖాయం చేశాను. తాను మాలిన ధర్మం ఈ ధరణిలో లేదుకదా? నలుగురంటే నలుగురిదగ్గర లంచం తీసుకున్నాను. వారికి ఉద్యోగాలివ్వడం న్యాయమేకదా. యిక మిగిలిన మూడు పోస్టులు రికమండెడ్ కాండి డేట్స్‌కియివ్వాలి. యిది ట్రూత్. సత్యం. యివ్వకపోతే నా మనుగడ శూన్యమవుతుంది. యిది సత్యం. ఈ నాటి మంత్రి రేపు అపోజిషన్‌గ్రూప్‌లో వుంటాడు. రేపటి మంత్రి ఈ నాడు అపోజిషన్ అంతా తికమక. నిజమైన మన పాలకుల సిఫార్సులకి విలువిచ్చి ఉద్యోగాలివ్వాలి. ఇవాళో రేపో, లేక నాలుగైదు నెలలకో మంత్రివర్గంలో మార్పులు వస్తాయని దినపత్రికలు రాస్తున్నాయి. ఆ మార్పులు రాగానే నీకు అపాయింట్‌మెంట్ ఆర్డరు అందరితో బాటు పంపుతాను."

అధికారపు పొన్ను కర్రగాని, బరువైన రూపాయల కట్టగాని మాదుపై పడగానే అపాయింట్‌మెంట్ ఆర్డర్లు యిస్తానని పబ్లిక్‌గానే చెప్పేశాడు ఆఫీసర్.

అతనిద్వ్యోపదేశం విన్న అమ్మడికి తల తిరిగింది. ఆఫీసులోంచి బయట పడింది. తాబేలు నడకతో ముందుకు సాగింది. ఎం.ఎల్.ఏ. క్వార్టర్స్ రోడ్డు మీదకి రాగానే 'మంత్రి వర్గం మారగానే కొండెక్కి దర్శనం చేసుకుంటానని, బిర్లా మందిరంలో శ్రీ వేంకటేశ్వరస్వామిని ఎటువంటి ఆర్భాటాలు లేకుండా రెండు చేతులు జోడించి మొక్కింది.

ఆమె దణ్ణాన్ని అపార్థం చేసుకున్నాడు కారులో పోతున్న రాజకీయ నాయకుడు. ప్రజల్లో తన పలుకుబడి ప్రబలిందని మురిసిపోయి ఆమె నమస్కారాన్ని ముకుళిత హస్తాలతో తలని వొంచి అందుకున్నాడు. రాజకీయ నాయకుడు.

సరిగ్గా అదేటైంలో బిర్లా మందిరమున్న కొండకి పునః పునః నమస్కారాలు చేస్తూ తలని వంచేశాడు అబ్బాయి.

అతన్ని చూడగానే యిది ఇంద్రజాలమా? నా మతి భ్రమణమా? లేక పెనుమాయా? అబ్బాయి యిక్కడికెలా వచ్చాడని తర్కించుకుంది అమ్మడు. వేగంగా అతన్ని సమీపించింది.

"అబ్బీ... నువ్వా... ఏమని మొక్కుకుంటున్నావ్?" అంటూ ప్రశ్నించిందామె.


"నా ఎం.ఏ. డిగ్రీని ముడుపు గట్టాను. జాబ్ రాగానే ఎం.ఏ. పట్టాని హుండీలో వేస్తానని శ్రీ వేంకటేశ్వర స్వామిని మొక్కుకున్నాను" అన్నాడతను సీరియస్‌గా ఆమె కేసి చూస్తూ. నడుస్తూ.

"ఎంత అపచారం. ఎం. ఏ. ని ముడుపు గట్టావా? నీకు పిచ్చెక్కలేదు కదా? భక్తి కూడా పిచ్చిలాంటిదే. నీ కి భక్తి ఎలా అంటుకుంది అబ్బీ. కర్మ... కర్మ... ఈ కరువు రోజుల్లో ఉద్యోగాలు దొరకడమే అంతంత మాత్రంగా వుంది. కనీసం ఎం. ఏ. అయినా లేకపోతే ఎలా? యింతకీ నువ్వు హైస్కూల్‌కి వెళ్ళావా? లేదా?" అంటూ వడివడిగా నడుస్తూ గడగడా అంది అమ్మడు.

వారి నడక వేగానికి వెనక్కి పరిగెత్తాయి ఇన్‌కమ్ టాక్స్ ఆఫీసు, సరోవర్ హోటల్, ఎల్లైసి బిల్డింగ్, సచివాలయం, అకౌంటెంట్ జనరల్ కార్యాలయం, రిజర్వు బాంక్, ఫారెస్టు డిపార్టుమెంట్, రవీంద్ర భారతి.

"వెళ్ళాను. కరస్పాండెంట్ కమ్ ప్రిన్సిపాల్ కంపార్టుమెంటల్ బి.ఏ. గారు. నాలాంటి ఎం.ఏ.కి ఉద్యోగ మివ్వనన్నాడు. తనకన్నా ఎక్కువ చదువుకున్న వారికి తన స్వంత స్కూల్లో ఉద్యోగ మివ్వడానికి నామోషిపడ్డాడు. ఎం.ఏ. డిగ్రీ కాగితంతో నేను గాలిపటం చేస్తే లెక్కల టీచర్‌గా అపాయింట్ చేస్తానన్నాడు. జీతపురాళ్ళని లెక్కబెట్టకుండా అక్విటెన్స్ రిజిష్టర్‌లో తాను చూపిన అంకె దగ్గర సంతకం పెట్టాలన్నాడు. మళ్ళీ ఎల్లుండి రమ్మన్నాడు. అతని షరతులకి డూ డూ బసవన్నలా తలవూపి ఎం.ఏ. పట్టాని ముడుపు గట్టాను. నాకు నిజంగా పిచ్చెక్కుతోంది. పబ్లిక్‌గార్డెన్స్‌కి వెళ్దాం అమ్మీ" అన్నాడు ఆవేదనగా అబ్బాయి.

యిద్దరూ కలిసి ఆకాశవాణి బస్‌స్టాప్ వరకు వచ్చారు. పబ్లిక్‌గార్డెన్ వెళ్ళడానికి ఏ నెంబర్ బస్సెక్కాలని అబ్బాయి అనాలోచితంగా అడుగుతున్నాడు ఎవరినో. "బోల్ నేకే వాస్తే ఏక్ రూపాయ్ హో తాహై" అని హైదరాబాద్ భాషలో



జిగిబిగి

సమాధానం వచ్చింది. జేబులు తడుముకుంటున్నాడు అబ్బాయి.

యిక తటపటాయించలేదు అమ్మడు. నీకు నిజంగా పిచ్చెక్కింది అబ్బీ అని రాగాలు తీయలేదు. అతని చొక్కా పట్టుకుని ముందుకు లాగి "బ్రతకడానికి సవాలక్ష మార్గాలున్నాయి. ఎదురుగా కనబడే పబ్లిక్‌గార్డెన్ వెళ్ళడానికి ఏ బస్ ఎక్కక్కర్లే లేదు. బస్ నెంబర్ చెప్పినవాడికి ఒక రూపాయి యివ్వక్కర లేదు" అంటూ సరసంగానే మందలించింది.

ఆమె చేయి పట్టుకుని రోడ్ క్రాసు చేశాడు అబ్బాయి. యిద్దరూ కలిసి పబ్లిక్‌గార్డెన్‌లోకి వెళ్ళారు. లాన్‌లో కూర్చున్నారు. వాళ్ళిద్దరికీ మాటలే కరువైనాయి. వారికి చేరువలో కూర్చున్న ఒక వ్యక్తి పేపరు చదువుతున్నాడు. సాటి తెలుగువాడు అక్షరజ్ఞానంతో వెలిగిపోతూంటే, చేతులు ముడుచుకుని చూస్తూ కూర్చోలేని అబ్బాయి, తన తలని పక్కవాడి పేపరులోకి దూర్చేశాడు.

"ప్రజాపతి అరెస్టు. అవినీతి ఆరోపణలు, పంచాయితి బోర్డు మెంబర్ల ఫిర్యాదు" అని మాత్రమే చదివాడు అబ్బాయి. అంతకన్నా ఎక్కువ చదవలేకపోయాడు. పేపరు వోనర్ పేపరుని రూళ్ళ కర్రలా చుట్టేసి గాండ్రించాడు.

"పేపరు చదవాలని అంతగా మోజుంటే యాభై పైసలు తగలేసి కొనుక్కోకూడదూ."

అబ్బాయి నోరు పారేసుకోబోయాడు. అమ్మడు అతిత్వరగా యాభైపైసలిచ్చి పేపరు స్వంతం చేసుకుంది. అర్ధ రూపాయిని జేబులో వేసుకుని ఈల పాటపాడుతూ అక్కడనుంచి వుడాయించాడు పేపరు వోనర్. తిరిగ్గా పేపరు చదవసాగారు అబ్బాయీ, అమ్మాయి.

ప్రజాపతి అరెస్టు.

అవినీతి ఆరోపణలు: పంచాయితిబోర్డు మెంబర్ల ఫిర్యాదు.

బక్కపాలెం:

బుధవారం:

25 జనవరి '84

(మా విలేఖరి)

స్థానిక పంచాయితి బోర్డు సర్పంచ్ శ్రీ ప్రజాపతిని నిన్న పోలీసులు అరెస్టు చేశారు. పంచాయితి మెంబర్ల ఫిర్యాదుపై పై అరెస్టు జరిగినట్లు తెలుస్తున్నది. పంచాయితి సొమ్మును దుర్వినియోగపరుస్తున్నట్లు అభియోగం–

అబ్బాయి కళ్ళు ముందుకు సాగలేదు. బిగ్గరగా అరుపులు వినబడినాయి.

"మేడం అండ్ సార్... పేపరిస్తారా? నేనిక వెళ్ళాలి. యిప్పటికే చాలా ఆలస్యమయింది."

తమ పేపరు రీడింగ్‌ని భంగపరిచిన అతని వంక క్రూరంగా చూశాడు అబ్బాయి. అమ్మడు మాత్రం గట్టిగా అంది–

"ఈ పేపరు మీదా?"


"ఏం? అనుమానంగా వుందా? చివరి పేజీలో పబ్లిష్డ్ అండ్ ఎడిటిడ్ బై... అనే ప్రింటింగ్ మేటర్ క్రింద పేపరు వోన్డ్ బై శ్రీమతి అలివేలు అని రాసింది మా ఆవిడ. కావాలంటే చూడండి" అంటూ దెబ్బలాటకి దిగాడు అలివేలు మొగుడు.

అమ్మడు చివరి పేజీ చూడసాగింది.

"యిప్పటివరకు యిక్కడ కూర్చున్న వ్యక్తి దగ్గర మేమీ పేపరుని అర్ధ రూపాయి తగలేసి కొన్నాం" అంటూ వాదనకి దిగాడు అబ్బాయి.

"నేనే అతనికి పేపరిచ్చి, మా పక్కింటావిడ కనబడితే ప్రవేటుగా మాట్లాడడానికి దూరంగా వెళ్ళాను. మా సంభాషణకి అంతరాయం కలిగిస్తూ ఈ పేపరు మీ కిచ్చినట్లు అతను యిప్పుడే చెప్పాడు" అంటూ అలివేలు మొగుడు ప్రతివాదన చేస్తున్నాడు.

"మేం మీ పేపరు నిజంగా కొన్నాం. మాకి పేపరు అమ్మిన వ్యక్తి పత్తా





లేకుండా పారిపోయాడు. ఈ పేపరు మీదేని సాక్ష్యం వుంది. యిప్పుడేం చేద్దాం" అంటూ రాజీ బేరాలు చేయసాగింది అమ్మడు.

"నా పేపరు నాకివ్వండి. అర్థ రూపాయి నష్టపోయినందుకు అర నిముషం మౌనంగా నిల్చోండి. లేదా పోలీస్‌స్టేషన్‌లో రిపోర్టు చేయండి."

"అయిందేదో అయింది. మేమొక ముఖ్య వార్తని చదవాలి. అయిదు నిమిషాలు వోపికపడితే ఆ వార్తని చదివి యిచ్చేస్తాం."

"సారీ. నేను వెంటనే వెళ్ళాలి. మా పక్కింటి ఆవిడ నాకిప్పుడే అపాయింట్‌మెంట్ యిచ్చింది. అర్జంట్‌గా ఆటోలో వెళ్ళాలి." అంటూ గభాల్న పేపరు లాక్కుని పరిగెత్తాడు అలివేలు మొగుడు.

"ఎంత దారుణం. ఎంత మోసం" అంటూ గుండెలు బాదుకోలేదుగాని జాలిగా అబ్బాయి వంక చూసింది అమ్మడు. పేపరు గురించికాదు, ప్రజాపతి గురించి.

"యిందులో దగా లేదు. ఘోరం లేదు. యిది రాజకీయం. నిమ్మకి నీరెత్తినట్టు ఎటువంటి పొర పొచ్చులు లేకుండా, మా నాన్నతో చేతులు కలిపి ప్రజా ధనం దోచేశారు. పంచాయితి మెంబర్లే గాక యితరత్రా అధికార అనధికారులు. మన కౌసెట్ బూచికి దడిచి మా నాన్న నాకు దూరం కాలేక నిస్వార్థంగా జీవించాలనుకున్నారు. అవినీతికి, అన్యాయానికి తల వొగ్గనని మొండికేసి వుంటారు. మా నాన్న పోకడ మిగతా దోపిడీదారులకి నచ్చివుండదు. అభిప్రాయబేధాలు వొచ్చివుంటాయి. మా నాన్న వునికి పంచాయితి రాజకీయాల మనుగడకి ముప్పు తెస్తుందని ఆయన బ్రతుకునిలా ఎండబెట్టారు. దీన్నే రాజకీయమంటారు.

ఈ వార్త చదివి మనం బాధ పడవలసిన పని లేదు. మా నాన్న కీమాత్రం శాస్తి జరగవలసినదే. మా నాన్న అలివిగాని అన్యాయాలు అవిరామంగా చేశారు. ఆయనికి విశ్రాంతి అవసరం." అంటూ తండ్రి శిక్షని సమర్థించాడు అబ్బాయి.

యిద్దరూ అయిదారు నిమిషాలు మౌనంగా కూర్చున్నారు. ఆ నిశబ్దాన్ని భరించలేక "అబ్బ కాఫీ తాగుదామా" అంది అమ్మడు. అతను అనాసక్తంగా లేచాడు.

28

యిద్దరూ హొటల్లోకెళ్ళి కూర్చున్నారు.

"ఏమున్నాయ్" అంటూ సర్వర్‌ని పలుకరించింది అమ్మడు.

"ముందు మంచి నీళ్ళు తీసుకురా" అబ్బాయి అర్డర్.

"టిఫెన్ తిన్నవాళ్ళకే మంచినీళ్ళు యిస్తాంసార్" వినయంగా సర్వర్ సమాధానం.

"మంచి నీళ్ళ కరువు ఈ హోటల్‌కి పాకిందా? అయితే రెండు దోశలు తీసుకురా

"స్వీట్‌వద్దా సార్" ముచ్చటగా సర్వర్ ప్రశ్న. భోజనం వడ్డించడంలో తల్లీ, ఫలహారాలు తినిపించడంలో సర్వర్ చేయి తిరిగినవారని నానుడి.

"ఫ్రీగా లభించే పురిటిడు మంచినీళ్ళకోసం ఖరీదైన స్వీట్స్ తినాలా" అన్నాడు అబ్బాయి అవగింజంత కోపంగా.

"యిక్కడ మీల్స్ చేసేవారికి స్వీట్స్ ఫ్రీగా యిస్తాంసార్. మీల్స్ తెమ్మంటారా" సర్వర్ తొందర.

కాఫీ, టిఫెన్ల ఖర్చు కన్నా మీల్స్ రేటు తక్కువని, నోటిలెక్క చేసిన అమ్మడు హుషారుగా ఆర్డర్ చేసింది "టు మీల్స్"

"ఈ హోటల్లో బస చేసే వారికే మేం మీల్స్ సప్లయి చేస్తాం సార్. యిది రూల్" సర్వర్ సంభాషణ సాగదీస్తున్నాడు.

"అయితే... డబల్ రూం విత్ సింగిల్‌కాట్ బుక్ చేయ్... ఈరోజు మీ హోటలు అంతం చూస్తాను" అంటూ అనపకాయంత ఆవేశంతో పర్సు తీశాడు అబ్బాయి.

"లీగలైజ్డ్ కపుల్స్‌కే రూం యిస్తున్నాడు.... మా హోటల్ ప్రొప్రయిటర్. మరి మీరు...." అంటూ మాటలు నానుస్తూ ఆసక్తిగా అమ్మడిని తేరిపార చూడసాగాడు సర్వర్.

"షటప్" అంటూ లేచాడు అబ్బాయి.

పెద్దగా రగడ జరగకుండా అతన్ని అతి లౌక్యంగా రోడ్డుమీదికి లాక్కొళ్ళింది అమ్మడు.

టిఫెన్లు మెక్కుతూ ఈ సంఘటన చూసిన బడుద్ధాయి మెదడు గబగబా పని చేసింది. బిల్లు చెల్లించకుండానే హోటల్‌నుంచి బయటపడి ఆబగా వాళ్ళ వెంట పడ్డాడు.

"అయామ్ బడుద్ధాయ్...మీ బస్ ఫ్రెండ్‌ని. మన స్నేహానికి చిహ్నం నా చేతిపై వుంది" అంటూ అబ్బాయిని, అమ్మాయిని ఢీకొన్నాడు బడుద్ధాయి.

హఠాత్తుగా తగిలిన ఆ దెబ్బకి క్షణకాలం దిమ్మెరపోయారు యిద్దరూ.

"హోటల్లో మీ కష్టం చూశాకా నా మనసు కరిగి కాలువలా ప్రవహించింది. మీకు హెల్ప్ చేయాలనే దుగ్ధతో యిలా కొట్టుకు వచ్చేశాను. రండి మా యింటికి వెళ్దాం. అక్కడ హాయిగా రెస్టు తీసుకోవచ్చును. మీ యిద్దరి జోలికి ఎవరూ రారు" అంటూ మాటలు పెంచాడు బడుద్ధాయి, అమ్మాయి అందాన్ని అడపా దడపా ఆస్వాదిస్తూ.

"అత్తగారింటికేనా" పరాచికం ఆడుతూ పోలీసువంక చూశాడు అబ్బాయి.

"మీరు వస్తానంటే అక్కడకే వెళ్దాం" ఎదురుదెబ్బ కొట్టాడు బడుద్ధాయి.

బస్‌లో జరిగిన పరాభవం మరవలేక తమ కేదో కీడు తలపెట్టి మాటా మాటాకలిపి ఆహ్వానిస్తున్నాడు బడుద్ధాయి. వీడొక పయోముఖ విషకుంభం. వీడి మాటలు నమ్మకూడదు. ఈ రౌడీకి బుద్ధి చెప్పాలంటే మంది, మార్బలం

జిగిబిగి

హంగూ, హంగమా కావాలి. తొందరపడి వీడి గుహలోకి వెళ్ళి ఆపదలు కొనితెచ్చుకోకూడదు. అమ్మడు యిబ్బందిలోపడితే పదిమంది రౌడీలని తన్నడానికి తానేం సినిమా హీరో కాదు. వీడి మోసాన్ని మోసంతోనే ఎదుర్కోవాలని ఆలోచిస్తూ అన్యాలోచితంగా అన్నాడు అబ్బాయి.

అత్తగారిటికి రావడానికి ఈ రోజు తిథి మంచిదికాదు. షష్టి కలహం. పైగా నిండుగావుంది వర్జం. మంచి ముహూర్తంలో అయిదారు రోజుల్లో మీ అత్తగారింటికి వస్తాం"

"అయిదారు రోజుల వరకు మా ఇంటిని పావనం చేయరా? మీ కసలు తీరిక వుండదా? మీరెక్కడ పనిచేస్తున్నారో తెలుసుకోవచ్చా" అసలు వాళ్ల వునికి, అడ్రస్ తెలుసుకోవాలని కుతూహలపడుతున్నాడు బడుద్ధాయి.

"మేం నాటకాల కంపెనీలో పనిచేస్తున్నాం. రెగ్యులర్‌గా రోజు నాటకాలు వేస్తూనే వున్నాం. హాబీగా అప్పుడప్పుడు ఉద్యోగాల వేటకై వెళ్తూ వుంటాం" అంటూ తాము ఆడబోయే నాటకానికి నాందిప్రస్తావన చేశాడు అబ్బాయి.

"ఏం నాటకాలో ... వొళ్లంతా హూనం అయిపోతున్నది. ప్రతి రాత్రి నిద్ర లేదంటే నమ్మండి. అయినా కష్టానికి తగ్గ ప్రతిఫలం లభించడంలేదు. ఈ కూలీ పనే సినిమాలో చేస్తే ఈపాటికి టాప్ స్టార్‌గా వెలిగేదాన్ని. ఎంత ప్రయత్నించినా సినిమా ఛాన్స్ తగలడంలేదు. దేనికైనా అదృష్టం వుండాలి. తలరాత వుండాలి" తానేం తక్కువ తినలేదన్నట్లు అబ్బాయి పాడిన పల్లవికి చరణం అందుకుంది అమ్మడు.

ఆ పాటకి పడగవిప్పి ఆడుతున్న పాములా మారాడు బడుద్ధాయి. అమ్మాయిని కాటియ్యడానికి అవకాశం లభించిందని ఆనందిస్తున్నాడు.

"యాక్టర్లంటే నాకు యమ యిష్టం. మీరు కళాకారులైతే నేను కళాపోషకుడిని. సినిమా తీయాలనే ఉబలాటంతో మా యింట్లోనే సినిమా కంపెనీ వోపెన్ చేశాను. కొత్త యాక్టర్లు కావాలని బభా ప్రొడక్షన్స్ వారి అడ్వర్‌టైజ్‌మెంట్స్ మీరు పేపరులో చూడలేదా?"

"బభా ప్రొడక్షన్స్ –" అంటూ సాలోచనగా బుర్ర గోక్కున్నాడు అబ్బాయి నడుస్తూనే.

"బ భా ... అంటే బడుద్ధాయి భార్య అని అర్థం. మా ఆవిడ నిర్మాత. కవి, కెమెరా, మ్యూజిక్, ఎడిటర్ అండ్ డైరెక్టర్ నేను. అంతా రెడీగా వుంది. పేపరులో ప్రకటించినా హీరోయిన్ మాకింతవరకు దొరకలేదు. చూపుడు వేలు లేకుంటే గారెలు చేయలేం కదా? అందుకే మా సినిమా ఆగిపోయింది. హీరోయిన్ కోసం వెతుకుతున్నాను. నేడు మీతో పరిచయం ఏర్పడింది. నాకెంతో ఆనందంగా వుంది"

"మాకూ ఆనందంగా వుంది. పోషణ వుంటేనే కళ రాణిస్తుంది. అన్నట్లు మరిచాను ...మమ్మల్ని పరిచయం చేసుకోలేదు కదూ. నా పేరు అబ్బాయి. యిక నా ఫ్రెండ్ పేరు అమ్మడు. నాటకాలు వేయడంలో పండిపోయాం. పండిన జుట్టుకి బ్లాక్ కలర్ వేసి పోషణ చేస్తేనే నల్లగా నిగనిగలాడుతూ ఆకర్షణీయంగా వుంటుంది. దేనికైనా పోషణ అవసరం. ఏమంటారు."

"అవునంటాను" అంటూ అబ్బాయి గరల్ ఫ్రెండే అమ్మడని ఆదరాబాదరా ఆనందించాడు బడుద్ధాయి.

–కళలు, కళాకారులు, పోషణా వగైరాలను గురించి చర్చిస్తూ ముగ్గురూ నడుస్తున్నారు.

"అబ్బ దాహం వేస్తున్నది. కలర్ సోడా యిప్పించవా? కనీసం బాదం పాలైనా సరే" అంటూ గారాలు బోతూ కూల్‌డ్రింక్ షాపు వంక చూడసాగింది అమ్మడు.

"వన్‌బైటు సోడా తాగడానికి ఇరవై పైసలు లేవుగాని, బాదం పాలు కావాలా? యింకెంత అయిదు మైళ్ళు నడిస్తే చాలు కార్పొరేషన్ కుళాయి వస్తుంది" అంటూ ఆమెని ముద్దు ముద్దు మాటలతో బుజ్జగించసాగాడు అబ్బాయి.

"పంపు నీళ్ళు తాగించడానికేనా నన్నీ వూరికి తీసుకువచ్చావ్. యింటి పట్టున వుంటే నాకీపాటికి పెళ్ళి పేరంటం జరిగి వుండేది. హీరోయిన్ ఆశ చూపించి నన్నీ వూరికి లేపుకొచ్చి చిల్లర నాటకాలు వేయిస్తావా? నిన్ను నమ్ముకున్నందుకు నన్నిలా నల్లా (పంపు) నీళ్ళలో ముంచేస్తావా" అంది రోషంగా అమ్మడు కళ్ళు తుడుచుకుంటూ.

మాటలకోసం వెతుక్కుంటున్నాడు అబ్బాయి. అంతలో అందుకున్నాడు బడుద్ధాయి.

"అడగకపోయినా అందమైన అతివల కోర్కె తీర్చాలన్నారు పెద్దలు."


"యిలాంటి పెద్ద మాటలతో మభ్యపెట్టే నన్నీ స్థితికి తీసుకు వచ్చాడు అబ్బాయి. అటు యింటికి యిటు సినిమా హీరోయిన్‌కి దూరం చేశాడు" అంటూ అమ్మడు ఉక్రోషంగా చిదేసింది.


ఆమెనటనకి వచ్చే నవ్వుని ఆపుకోలేక పోతున్నాడు అబ్బాయి. తన పొందుకై ఆమె పెర పెరలాడుతోందని అపార్థం చేసుకున్నాడు బడుద్ధాయి. యిక ఆపుకోలేక తన నోట్లో నానుతున్న మాటని వాంతి చేసుకున్నాడు.

"నా సినిమాలో హీరోయిన్ మీరే"

"నిజంగానా ... థాంక్స్" అంటూ నంగనాచి సిగ్గు నటించి చిరు మందహాసం అతనిపై చిలకరించి గభాల్న అద్దాల తలుపు తోసుకుని ఎయిర్‌కూల్డ్ కూల్‌డ్రింక్ హౌస్‌లోకి చొరబడింది అమ్మడు.

ఆమెకేసి ఆబగా చూస్తూ అడుగు ముందుకేశాడు బడుద్ధాయి. అతని





భుజంపై చేయి వేసి వెనక్కి లాగుతూ నెమ్మదిగా అన్నాడు అబ్బాయి.

ఈ అమ్మాయి ఈ రోజు కడుపు నిండా కలర్ సోడాలు తాగి రేపు బ్రాంది బుడ్లు తెమ్మంటుంది. దీంతో వేగలేక చస్తున్నాను. నటిని నమ్మి నట్టేట మునిగిన నిర్మాతలు గోచి లేకుండా బజార్ల వెంట తిరుగుతున్నారు. మన జాగ్రత్తలో మనం వుండాలి. ఎంతకీ ఏమాత్రం వుంది మన దగ్గర బ్లాక్ మనీ"

లౌ పాయింటుగా అడిగిన ప్రశ్నకి సమాధానం చెబుతున్న బడుద్ధాయి బుద్ధి బురదలో పొర్లాడుతున్న పందిలా వుంది!

"నాదగ్గరేముంది బూడిద. అంతా మా మావగాడి దగ్గరే వుంది. అంతకి సినిమా కంపెనీ పేరు మా ఆవిడ పేరే పెట్టాను. ఆయన నన్ను నమ్మడంలేదు. నా భార్య ఏడ్చినా కరగడంలేదు. నయాన్నా, భయాన్నా అడిగితే యివ్వడంలేదు. యిది పని కాదని ఆయన ఆస్తిపాస్తుల వివరాలు సేకరించాను. ఎ. స. బి. కి పంపిస్తాను. నాకు ఉపయోగపడని డబ్బు ఆయన దగ్గర మూలగడానికి వీల్లేదు"

"అమ్మడి గాలి నీపై మళ్ళింది. నీ అదృష్టం పండింది. ... ఏమాత్రం వుంటుందేమిటి మీ మావ బ్లాక్ మనీ"

"చాలా చాలా వుంది ..." అంటూ జేబులోంచి కాగితాలు తీసి అబ్బాయికిచ్చాడు బడుద్ధాయి.

అతను అంత చురుగ్గా ఆ కాగితాలు పరిశీలిస్తూ "మీ మావకి ఎక్కడెక్కడ పొలాలూ, యిళ్ళూ వున్నాయో, సేఫ్టీ లాకర్స్‌లో ఎంత బ్లాక్ మనీ అండ్ బంగారం వుందో చాలా వివరాలు సేకరించావు. ఈ ఆస్తిపాస్తుల తాలూకు రిజిస్టర్డ్ డాక్యుమెంట్స్, లాకర్స్ కీలు, వగైరాలు ఏ బంధుమిత్రుల యింట్లో కాపురం చేస్తున్నాయో ... కూపీ లాగావు. సాక్ష్యాలు సేకరించావు. నీ కృషి అభినందనీయమైనది. అయినా ఈ కాగితాలు ఎ. స. బి. కి అందితే నీకేం ఒరుగుతుంది? మీ మావకి తోడుగా నీకూ బొచ్చె చేతికి వస్తుంది. నీ సినిమా కలలన్నీ కల్లలవుతాయి. అమ్మడు నీకు దూరమవుతుంది. అందువల్ల నువ్వు నాతో చేతులు కలిపితే మీ మావ చేత పది లక్షలు యిప్పిస్తాను" అన్నాడు అబ్బాయి అతి సీరియస్‌గా, రహస్యంగా.

"ఎలా? ఎలా?" తల గోక్కున్నాడు బడుద్ధాయి.

"వెరీ సింపుల్. మేము అవినీతి నిరోధకశాఖ ఉద్యోగుల వేషాలు వేసుకొని మీ మావ యింటిపై దండయాత్ర జరుపుతాం. ఈ కాగితాలు ఆయనకి చూపిస్తాం. జైలుకి ఆహ్వానిస్తాం. మీ మావ మా కాళ్ళావేళ్ళా పడి బ్రతిమాలి పది లక్షలు లంచమిస్తానంటాడు. మేం డబ్బు తీసుకుని నీకిస్తాం. నువ్వు దాంతో యిమ్మంటూ సినిమా తీస్తావు. అమ్మడు హీరోయిన్. నువ్వు డైరెక్టర్ కం హీరో". అంటూ వూదరకొడుతూ అతి చాకచక్యంగా ఆ కాగితాన్ని తన జేబులో కుక్కేశాడు అబ్బాయి.

అబ్బాయి ప్లాన్ సబబుగానే తోచింది బడుద్ధాయికి. చెడ్డ వారికి చెడ్డ ఆలోచనలు ఎల్లవేళలా మంచిగానే తోస్తాయి.

అంతలో కూల్‌డ్రింక్ షాపులోంచి వచ్చింది అమ్మడు. ఆమెని చూస్తూనే అబ్బాయి చెవి కొరికాడు బడుద్ధాయి.

"ఈ రోజు నుంచి బ భా కంపెనీకి వర్కింగ్ పార్ట్‌నర్‌వి నువ్వు. అన్నింటిని మనిద్దరం చెరి సమానంగా పంచుకోవాలి. సరేనా"

"ఏ పంపకాలైనా నాలుగు గోడల మధ్యనే జరగాలి. మేం మీ మావ యింటికి వర్షం లేని రోజు వస్తాంగా" బడుద్ధాయి చెవిని తడి చేశాడు అబ్బాయి.

"ఏమిటో ఆ రహస్యాలు" అమ్మాయి ప్రశ్న.

"అమ్మడూ బిల్లెవరిచ్చారు" అబ్బాయి ప్రశ్న.


"బిల్ యిచ్చి డబ్బు యివ్వకుండా కన్నుగొట్టాను. ప్రొప్రైటర్ పీనుగ మూర్ఛపోయాడు."

ఆమె సమాధానానికి బడుద్ధాయికి రెక్కలు మొలిచాయి. అంతే. అతను వారి దగ్గర శెలవు తీసుకుని ఎగురుకుంటూ బార్‌కెళ్ళి బట్టలిప్పి నాట్యం చేయసాగాడు.

(ఇంకా ఉంది)

సుభాషితాలు

న చోరహార్యం న చ రాజహార్యం
న భ్రాతృభాజ్యం న చ భారకారి
వ్యయే కృతే వర్ధత ఏవ నిత్యం
విద్యాధనం సర్వధనాత్ ప్రధానమ్



విద్యాధనాన్ని దొంగలెత్తుకు పోలేరు. రాజులెత్తుకు పోలేరు. అన్నదమ్ములూ పంచుకోలేరు. విద్యాభారం భారమనిపించదు. విద్యాధనం ఖర్చు చేసే కొద్దీ దినదినం పెరుగుతూనే యుంటుంది. సర్వవిధ ధనములలో విద్యాధనమే ప్రధానమైంది.

అజ్ఞః సుఖమారాధ్యః
సుఖతరమారాధ్యతే విశేషజ్ఞః
జ్ఞానలవ దుర్విదగ్ధం
బ్రహ్మాపి నరం న రంజయతి



తెలియని వానికి తేలికగా నచ్చజెప్పవచ్చును, విశేషంగా తెలిసిన వానికి మరీ తేలికగా నచ్చజెప్పవచ్చును, కొద్దిపాటి తెలివిగల వానికి (తెలిసీ తెలియని వానికి) బ్రహ్మదేవుడు గూడా నచ్చజెప్పలేడు.

—ఆయుర్వేద శిరోమణి రాజరాజేశ్వరశర్మ


అమ్మలగన్న అమ్మ....
సుధాకళ్యాణి
అమ్మగారు.. ఈనవల అర్జెంట్‌గా కాపీ చేసి.. ఇవ్వమన్నారు.... ఇది చెయ్యనా? ఫైల్సు చూడనా? మీ యిష్టం.....
URGENT
URGENT
అమ్మగారు రికమండేషన్ చేసిన కుర్రాడండి.... బంధువుట....
URGENT
URGENT
అడ్వాన్స్.. అమ్మగారు ఇవ్వమన్నారండీ... త్వరగా సంతకం చేస్తే.. ఇంటికి వెళ్ళాలి...
అయ్యగారు.. చాలా స్ట్రిక్టు! మీరు తిన్నగా.. ఇంటికెళ్ళి.. అమ్మగారిని బ్రతిమాలండి.... ముడుపు చెల్లించి లెటర్ తెచ్చుకోండి....


వచ్చేసిందిక! భారతదేశపు మొట్టమొదటి
'మాయిశ్చర్ బ్యాలన్స్‌డ్' సబ్బు
క్లియర్-టోన్
చర్మ సంరక్షణ సబ్బు
అరబెట్టకుండా శుభ్రపరుస్తుంది. జిడ్డులేకుండా మృదువుగా చేస్తుంది
దీనికేగల ప్రత్యేకమైన ఫ్రెంచి సుగంధంతో
Clear-tone skin care soap
క్లియర్-టోన్
చర్మ సంరక్షణ సబ్బు
లండన్ • పారిస్ • న్యూయార్క్


మొదలెట్టండి యివాళే-
6 వారాల్లో చూడండిక-
ఛాయను మెరుగుపరిచే క్రీమ్
క్లియర్-టోన్
మీ రంగురూపాల్ని కొత్తదనంతో రూపొందిస్తుందిక
1వ వారం
కోమలమైన చర్మం కేవలం మూడు రోజుల్లో!
2వ వారం
మొటిమల గుర్తులు పోతున్నాయి... అబ్బ ఎంత హాయి!
3వ వారం
చూసావా, మోచేతులు నిగనిగలాడుతున్నాయి అప్పుడే.
4వ వారం
"నీ ముఖానికి ఛాయవచ్చి మెరుస్తోంది." అంది ఓ మిత్రురాలు.
5వ వారం
ఎండలోకెళ్ళినా, వాడదిక చర్మం.
6వ వారం
ఇప్పుడు నేనున్నా క్లియర్-టోన్ అందంతో!
క్లియర్-టోన్‌లోని అద్వితీయ సూత్రీకరణ. మీ చర్మానికి మరింత మెరుపునిస్తూ మరింత మెరుగైన ఛాయతో రూపొందిస్తుంది. సున్నితంగా. అంతేకాదు. క్లియర్-టోన్‌లో గల ఒక ప్రత్యేకమైన పదార్థం, అసహ్యమైన ఆ మచ్చల్ని పోగొడుతుంది. దీనిలోగల ప్రధానమైన 'మాయిశ్చరైజర్' మీ ఛాయను యితరులు మెచ్చుకునేటంతగా మెరుపునూ, మృదుత్వాన్నీ యిస్తుంది.
ఇదంతా కేవలం 6 వారాల్లో!
చక్కని ఆ ఫలితాలు అలాగే వుండటానికోసం క్లియర్-టోన్‌ని రోజుకు రెండుసార్లు రాసుకుంటూ వుండండి. యింట్లోనూ, ఎండలో బయిటికి వెళ్ళినప్పుడూను.
Clear-tone the perfect fairness cream
క్లియర్-టోన్
లండన్ • పారిస్ • న్యూయార్క్

కంచికి చేరిన కథ

"స్వాతి, స్వాతి ఎక్కడున్నావే. ఇలారా" గట్టిగా హాల్లోంచి కేక వేసింది వరలక్ష్మి.

డాబా మీద కూర్చుని నవల చదువుతున్న స్వాతి కథ మంచి సస్పెన్స్‌లో వుండటంవల్ల విసుగ్గా "ఏమిటమ్మా ఎందుకు" అంది అక్కడ నుంచే ఇంకాస్త గట్టిగా.

"బాగుంది నీ పుస్తకాల పిచ్చి. ఇరవై నాలుగ్గంటలూ అలాగే చదువుతూ ఉంటావ్ ఏముంటాయే వాటిల్లో! కాస్త ఆ నవల అలా పడేసి కిందికిరా పనుంది. అవి చదివితే కడుపు కూడా నిండిపోతుంది. ఇంక తిండికూడా అక్కర్లేదు. ఆ మాయదారి పుస్తకాలు తెప్పించకండి అంటే వినరు ఈయన."

"అబ్బ ఏమిటమ్మా నీ గోల. ఏమిటి పిలిచావ్ చెప్పు త్వరగా" మొక్కబడికి నించున్నట్లుగా ఉంది ముఖం.

కూతురి వంక ఎగాదిగా చూసి మొదలుపెట్టింది. "అమ్మమ్మ ఉత్తరం రాసింది. ఫణికి స్వాతినిస్తారా లేక ఇంకో సంబంధం చూసుకోమంటారా? ఎన్నాళ్ళు ఇలాగ ఇష్టం లేకపోతే చెప్పేయండి అని. నిజమే ఎందుకు తండ్రీ కూతుళ్ళిద్దరికి ముసుగులో



గుండవరపు రమా చంద్రశేఖర్

గుచ్చులాట ఎన్నాళ్ళు? మి నాన్న రానీ ఇవాళ అటో ఇటో తేల్చేస్తాను. ఇప్పటికి మూడేళ్ళ నుంచి వాయిదా వేస్తూనే ఉన్నారు. వాడు దూరంగా హోటల్ కూడు తినలేక అవస్థలు పడుతున్నాడు. త్వరగా ఏదో ఒకటి చెప్పకపోతే ఎన్నాళ్ళు ఆగుతాడు వాడు మాత్రం." భర్త మిద కోపం కూడా స్వాతి మిదే చూపిస్తోంది ఆవిడ.

"కరెక్ట్ ... సరిగ్గా... యిదే నేనిప్పుడు చదువుతున్న నవల్లో ఘట్టం కూడా ఇదేనమ్మా. సస్పెన్స్ చదనీయకుండా కొంపలు అంటుకున్నట్టు పిల్చేసావ్ ఇందుకేనా? పాపం నవల్లో నాయకి రేవతి ఏం చెప్పేసిందో ఏమిటో కాస్త ఆగి పిలువకూడదూ?" బుంగమూతి పెట్టింది.

"నోరు ముయ్యవే పిచ్చి మొద్దూ. నీ పుస్తకాల గోల నీది. చూడమ్మా నీకు మామయ్యను చేసుకోవాలని లేదూ? చక్కగా మంచి ఉద్యోగం. బుద్ధిమంతుడూ. అందగాడు, ఇంతకంటే ఏం కావాలి చెప్పు పైగా చిన్నప్పటి నుంచి నువ్వు అంటే ఎంతో ప్రేమ. వాడి గుణం మనమంతా ఎరిగున్నదే. అలాంటివాడ్ని వదిలేసి మి నాన్న నీకు వేరే ఇంజనీరునో, డాక్టరునో లేక బిజినెస్ వాడినో చేస్తానంటారు. వీడు మాత్రం ఉద్యోగంలో పైకి రాలేదా? అదిగాక ఈ రోజుల్లో పై అంతస్థులో ఉన్నవాళ్ళకి చెడు అలవాట్లు కూడా ఉంటున్నాయి. అన్ని వ్యసనాలు ఉన్న వాడితో ఆడది కాపురం చేయడం కష్టం. నా మాట విని ఫణిని చేసుకో. నిన్ను ప్రేమించే వాడ్ని చేసుకుంటే సుఖపడతావు. చెప్పు వాడంటే నీకు ఇష్టమే కదూ". అంది వరలక్ష్మి స్వాతి గడ్డం పట్టుకుంటూ.

"అబ్బ నాకేం తెలుసమ్మా. నాన్నగారిష్టం. నా మంచి చెడ్డలు. మనిద్దరికంటే నాన్నకే ఎక్కువ తెలుసు. నాన్నకు మాత్రం నాకు మంచి వరుడ్ని తేవాలని ఉండదా? నే పోతున్నా ఇప్పుడే నన్ను పిలవకు. నాన్న వచ్చాక నేనే వస్తాను". ఇంకో మాటకు అవకాశం ఇవ్వకుండా డాబా పైకి పరుగుతీసింది చిన్నపిల్లలాగ.

"ఏమిటో ఇరవై యేళ్ళు నిండుతున్నా ఇంకా చిన్నపిల్లలా ప్రవర్తిస్తుంది. బి. ఏ. చదివినా సరే తన జీవితం గురించి స్వంతంగా ఆలోచించదు. అసలు మూడేళ్ళ క్రితమే పెళ్ళి చేస్తే ఈపాటికి తల్లి అయ్యేది. నేనేదో తెలివి తక్కువదాన్నని కొట్టిపారేస్తారు గానీ, ఫణికి ఏం లోటు?" నీ తమ్ముడు కదా అని సపోర్టు చేస్తావ్. నీ తండ్రి కూడా మొదట్లో బుద్ధిమంతుడే. రాను రాను తాగి తందనాలాడి మి అమ్మను ఎన్ని బాధలు పెట్టాడు. మొన్న మొన్నటి వరకూ మి నాన్న బ్రతికినన్నాళ్ళూ మి అమ్మ ఒక్క రోజు సుఖపడిందా? ఆ పోలికే నీ తమ్ముడికి వస్తే నా బంగారు తల్లి జీవితం ఏమైపోవాలి?" అంటారు. తండ్రి తాగుబోతు అయినంత మాత్రాన కొడుక్కూడా అవ్వాలని ఎక్కడుంది? స్వాతి పుట్టినప్పటినుంచి ఈ ఆలోచన తన మనసులో చేరింది. చక్కగా ఒక్కగానొక్క తమ్ముడు. ఫణి చిన్నతనంలో తను స్వాతిని కడుపుతో ఉన్నప్పుడు –

"ఒరే ఫణీ నాకు కాళ్ళు పట్టరా నీకు పెళ్ళానిస్తాను." అనగానే అదేదో తాయిలం అనుకొని గబగబా కాళ్ళు పట్టేవాడు బుద్ధిగా. అంత చిన్న వయసులోనే వాడి మనసులో ఆశ రేకెత్తించింది తను. భర్తతో ఆ మాటే అంటే నవ్వి వూరుకునేవారు.

సరదాగా ఫణిని 'ఒరే అల్లుడూ' అని పిలిచేవారు. తానెంతో మురిసిపోయింది. అలాంటిది తన తండ్రి తాగుబోతు అయి పేకాట మరిగి అమ్మని నానా హింసలు పెడుతుంటే కళ్ళారా చూసిన ఆయన మనసు మారిపోయింది. అప్పటినుంచి ఫణి పెళ్ళి విషయంలో ఉదాసీనంగా మారిపోయారు. ఫణికి ఉద్యోగం వచ్చినప్పుడు మొదటి నెల జీతంలో అక్కాబావలకు బట్టలు తీసుకువచ్చి ఇద్దరి ఆశీర్వాదం పొందాడు. అప్పుడు స్వాతిని చేసుకుంటానని అమ్మ పెళ్ళికోసం తొందర పెడుతోందని చెప్పాడు. వరలక్ష్మి భర్తతో చెపితే స్వాతికి బి. ఏ. అవుతే కాని చెయ్యను అన్నారు. ఇప్పుడు ఏ వంక పెడతారు? భగవంతుడా ఏం చేస్తావో నీదే భారం స్వాతిని తన భార్యగా వూహించుకుంటున్న ఫణి స్వాతికి వేరే సంబంధాలు చూస్తున్నామని తెలిస్తే ఏమైపోతాడు. వరలక్ష్మికి కళ్ళలో నీళ్ళు గిర్రున తిరిగాయి.

"ఏమిటోయ్ లక్ష్మి అంత దీర్ఘంగా ఆలోచిస్తున్నావ్?" గోపాలరావుగారి గంభీర స్వరంతో ఈ లోకంలో కొచ్చిన వరలక్ష్మి మౌనంగా ఇన్‌లాండ్ కవరు ఆయన చేతిలో పెట్టింది.

ఉత్తరం పూర్తిగా చదివిన గోపాలరావ్ ముఖం సీరియస్‌గా అయింది. "ఏదో ఒకటి చెప్పెయ్యండి. మికిష్టం లేకుండా ఎన్నాళ్ళు దాగుడు మూతలు" వచ్చే దుఃఖాన్ని ఆపుకుంటూ అంది.

"చూడు లక్ష్మి. నీ, నా ఇష్టాలతో కాదు ఈ పెళ్ళి చేసుకొనేది స్వాతి. ముందు దాని ఇష్టం కావాలి. తెల్సిందా!"

"అవును మొదటి నుంచి మిరు దాన్ని భయపెడుతుంటే ఎలా చేసుకుంటుంది. తాగుబోతు, జూదగాడు అవుతాడని అస్తమానూ దాని దగ్గర అనడమే. వాడేమి అంత మూర్ఖుడు కాదు. జీవితం పాడుచేసుకోడానికి. మనం పిల్లనివ్వకపోతే వాడికేం పెళ్ళాం దొరక్కపోదు. అంతే కాని మి అమ్మాయి కోసం పెళ్ళి మానుకుంటాడని మాత్రం అనుకోకండి. చేతులు కాలాక ఆకులు పట్టుకుంటే లాభంలేదు. కాళ్ళ దగ్గరకు వచ్చిన సంబంధం కాలదన్నుకుంటే తర్వాత దాని తలరాత ఎలా వుంటే అలా జరుగుతుంది." విసురుగా నాలుగూ దులిపేసి వంట గదిలో కెళ్ళిపోయింది.


గోపాలరావ్ సన్నగా నవ్వుకున్నాడు. ఈ హడావుడికి స్వాతి క్రిందకు వచ్చింది. "స్వాతీ, ఇదిగో కాఫీ మి నాన్నగార్కి ఇవ్వు". గట్టిగా అరిచింది వంట ఇంట్లోంచి వరలక్ష్మి.

"చూడమ్మా, మి అమ్మ నా మిద కారాలు మిరియాలు నూరుతోంది" తమాషాగా అన్నారాయన.

స్వాతి వంటగదిలో కొచ్చింది. "ఏమే... నీకు వాడ్ని చేసుకోడం ఇష్టంలేదా చెప్పు. ఇవాళే ఉత్తరం వ్రాసి పడేస్తాను." కోపంగా అంది వరలక్ష్మి.

"నాన్నగారిష్టం అమ్మా" అనేసి గ్లాసు తీసుకుని హాల్లోకి వచ్చేసింది.

తండ్రి కూతుళ్ళిద్దరూ నవ్వుకుంటూ పేకాట ఆడుకుంటున్నారు. మధ్య మధ్య జోక్స్ వేసుకుంటూ నవ్వుకుంటూ. చిన్న పిల్లవాడిలా కేరింతాలు కొడుతూ ఆడుకొంటున్న భర్తను చూస్తే ఒళ్ళు మండిపోయింది. వారిద్దరి వంక కోపంగా చూస్తూ



చరచరా డాబా మీదకు వెళ్ళిపోయింది.

* * *

సంధ్యా సమయం. పిల్లగాలి ప్రియుని చేరే ప్రియురాలిలా ఉత్సాహంగా ఆనందంగా, హాయిగా వీస్తోంది. గాలికి తలలూపుతున్న చెట్లు ప్రేయసీ ప్రియులకు స్వాగతం చెప్తున్నట్లు ఉన్నాయి.
పక్షుల కిలకిలా రావాలు పెళ్ళింట్లో సన్నాయి మేళంలా ఉంది. అస్తమిస్తున్న సూర్యకాంతి శోభనపు పెళ్ళికూతురిలా సిగ్గుపడుతూ మెల్ల మెల్లగా పడమటి దిక్కుకు మరలిపోతోంది. ఎఱ్ఱ బార్డరు చీర ధరించిన కన్నెపిల్లలా ఆకాశం కళకళలాడుతోంది. ఆ చల్లగాలికి పరవశిస్తూ ఎయిర్ బాగ్ భుజం మీద వేలాడుతుండగా ఉత్సాహంగా, ఆనందంగా చురుగ్గా అడుగులు వేస్తున్నాడు ఫణి. స్వాతిని చూసి రెండేళ్ళయింది. స్వాతి పేరు తలుచుకోగానే అతని ఒళ్ళంతా పులకరించింది. ఇంక స్వాతి నా సొంతం కాబోతోంది అన్న అనుభూతికి అతని మనసు పరవళ్ళు తొక్కుతూంది. తను సడన్‌గా వెళ్తున్నాడు. అక్కా, బావ ఆశ్చర్యపోతారు. ఈసారి ఎలాగైనా సరే స్వాతిని పెళ్ళి చేసుకుని గానీ తను భోపాల్ వెళ్ళడు.

ఫ్రెండ్స్ అంతా వేళాకోళం చేస్తున్నారు. ఏమయ్యా ముదురు బ్రహ్మచారి పెళ్ళెప్పుడు చేసుకుంటావ్ అని. ఇంక బావ ఎన్ని అడ్డంకులు పెట్టినా స్వాతిని తన దాన్నిగా చేసుకోవాలి. యింకెన్నాళ్ళు? స్వాతిని ఒక్క క్షణం విడవకుండా ఆమెని వెంట పెట్టుకుని ఉండాలి. స్వాతితో ఈసారి చెప్పెయ్యాలి. మై స్వీట్ స్వాతీ ఇక నేను ఆగలేను. నిన్ను విడిచి వెళ్ళాలంటే బాధగా ఉంటోంది. నువ్వయినా మన పెళ్ళికి మీ నాన్నని తొందరపెట్టు అని. అయినా బావకు మాత్రం ఇష్టంలేక కాదు. స్వాతి ఒక్కగానొక్క కూతురు. పెళ్ళయితే స్వాతి దూరం అవుతుందని వాళ్ళ బాధ. అంతకన్నా ఏంలేదు. అందుకే పెళ్ళికి ఇన్నిసార్లు వాయిదా వేస్తున్నారు బావ అనుకుంటూ ఇల్లు చేరాడు.

"ఏవోయ్ ఫణి ఎప్పుడు రాక? ఇంత హఠాత్తుగా ఊడిపడ్డావ్". గోపాలరావ్ పిలుపుకు ఉలిక్కి పడ్డాడు. రెండేళ్ళ క్రితం కూడా అల్లుడూ అనే పిల్చిన బావ ఫణీ అంటున్నారేమిటి ... ఛీ ... అన్నీ తన వెధవ అనుమానాలు. వెంటనే సర్దుకుని

"ఏం లేదు బావా పని మీద ఈ వూరు వచ్చాను. చూసి పోదామని ఇటొచ్చాను". అంటూ అక్కడే కుర్చీలో కూర్చున్నాడు.

"ఇదిగో లక్ష్మి మీ తమ్ముడు వచ్చాడు. కిందకు రావోయ్." భార్య నుద్దేశించి కేకపెట్టారు.

వరలక్ష్మి గుండెలు ఝల్లుమన్నాయి. ఫణి వచ్చాడా? ఇంకేముంది ఈసారి తేల్చి చెప్పేస్తారు కాబోలు దేవుడా? అమాయకమైన ఫణి ముఖం కళ్ళ ముందు కదలాడగా కళ్ళు తుడుచుకుంటూ కిందకు వచ్చింది.

కంచికి చేరిన కథ

"ఏరా ఫణీ అమ్మ బాగుందా? ఎప్పుడు బయల్దేరావ్? కాళ్ళు కడుక్కో కాఫీ ఇస్తాను". తన ముఖ కవళికలు తమ్ముడు చూడకుండా గబగబా వంట గదిలోకెళ్ళిపోయింది.

గోపాలరావ్‌గారు పేక ఆడుతూనే ఒకటి అరా ప్రశ్నలు వేస్తున్నారు. తెల్లని చీరా జాకెట్‌తో తెల్లగా అందంగా పాలరాతి బొమ్మలా ఉంది స్వాతి. కోమలమైన సన్నని నడుముపై అందమైన నల్లని బారు జడ అటూ ఇటూ భారంగా కదుల్తోంది. వెనక నుంచి మలిచిన శిల్పంలా ముగ్ధలా కుందనపు బొమ్మలా ఉంది. ఈసారి ఫణి మరింత గట్టిగా నిర్ణయించుకున్నాడు. స్వాతిని ఈసారి ఎలాగైనా పెళ్ళాడాలి ధృఢంగా అనుకొంటూ బాత్ రూమ్ వైపు వెళ్ళిపోయాడు. ఆ రోజు రాత్రి గోపాలరావ్‌గార్కి అర్జంట్ పని తగిలి ఊరెళ్ళిపోయారు. రాత్రి భోజనాలు అయ్యాక డాబా మీద పక్కలు ఏర్పాటు చేసింది వరలక్ష్మి. వంటిల్లు సర్దుకుంటున్న అక్క దగ్గరే తచ్చాడుతున్న ఫణిని చూసి

"పైకి వెళ్ళరా స్వాతి కూడా అక్కడే ఉంది" అంది ఈ విధంగా అయినా స్వాతిని వీడే అడిగితే స్వాతి కాదనలేదేమో అన్న భ్రమతో.

చెప్పిందే తడవుగా ఒక్కసారి గదిలోకి వచ్చి అద్దంలో ముఖం చూసుకొని దువ్వెనతో తల దువ్వుకుంటూ హుషారుగా ఈల పాట పాడసాగాడు. చల్లని వెన్నెల పిండారబోసినట్లుంది. ప్రశాంతంగా ఉన్న వాతావరణంలో టేబుల్ లైట్ కాంతిలో నవల చదవటంలో నిమగ్నమై ఉన్న స్వాతి. ఒక ప్రక్క నుంచి చూస్తే స్వాతి ముఖం ఇంకా అందంగా ఉంటుంది. కోటేరులాంటి ముక్కు మరి సన్నగా ఉంది. నల్లని కనురెప్పలు హరివిల్లులా వంగి ఉన్నాయి. సన్నని లేత తమలపాకుల వంటి చెంపలు చిలిపిగా కవ్వించే అందమైన ఎఱ్ఱని పెదవులు చుట్టి న్నాయి. స్వాతి పెద్ద పిల్లయినప్పటి నుంచి ఒంటరిగా మాట్లాడాలంటేనే బెరుగ్గా ఉంటుంది. అటువంటిది ఈ పెళ్ళి విషయం ఎలా చెప్పాలి?

"మామయ్యా నువ్వా? ఎంతసేపయింది వచ్చి? భోజనం అయిందా? నేను నవల చదువుతూ భోజనమే చెయ్యలేదు. అమ్మ తిడుతోందో ఏమో?" అంది స్వాతి.

"ఏం నవల అది" యధాలాపంగా అడిగాడు ఫణి.

"కంచికి చేరని కథ. చాలా బాగుంది మామయ్యా. నువ్వు చదువుతావా?"

"ఛీ ఇదేం పేరు. అపశకునంలా' మనసులో అనుకన్నాడు. గొంతు సవరించుకుని మెల్లగా అసలు విషయం అడగాలనుకుంటూ స్వాతి వంక చూశాడు. సరిగ్గా స్వాతి కూడా ఫణి వంక నిశ్చలంగా చూస్తోంది. ఇద్దరి చూపులూ ఒక్కసారిగా కలుసుకున్నాయి. ఫణి చూపులో చిక్కుకున్న చూపును ఛటుక్కున మరల్చుకుంది స్వాతి.

"స్వాతీ ... నేను ... నేనంటే నీకెలాంటి అభిప్రాయం ఉంది. నన్ను పెళ్ళి చేసుకోటానికి నీకేమైనా అభ్యంతరమా? అలాంటివేమీ ఉండవనుకో. కానీ ఒక్కసారి నిన్ను అడిగేస్తే ముహూర్తాలు పెట్టించేయచ్చు అంటోంది మా అమ్మ" అన్నాడు నెమ్మదిగా.

స్వాతి గుండె ఒక్కసారి లయ తప్పింది. అప్రయత్నంగా అతని వంక చూసింది. విశాలమైన ఆ కళ్ళనిండా విపరీతమైన ఆరాధనా, ప్రేమా నిండి ఉన్నాయి. పట్టుదలను సూచించే ఆ ముక్కు ఉంగరాలు తిరిగి అందంగా ఉన్న జుత్తు, కొద్దిగా లావుగా ఉన్నా అందమైన పెదవులు బెంగాలీ నవల్లో హీరోలా ఉన్నాడు. స్వాతి చెప్పబోయే జవాబులో తన జీవితం ఇమిడి ఉందని అతని ముఖ కవళికలు చెప్తున్నాయి. జాలిగా ఆర్తిగా ఉన్నాయి ఆ కళ్ళు. అమాయకమైన అతని ముఖంలో ఆ కళ్ళే విపరీతమైన ఆకర్షణ. ఒక్కసారి అతడ్ని దగ్గరకు తీసుకోవాలని నువ్వు నా వాడివే అని చెప్పాలని అనిపించింది. మొదటిసారిగా ఆమెలోని స్త్రీత్వం మేల్కొంది.

"ఏమిటి స్వాతీ మాట్లాడవ్. ఇందాక బానే ఉన్నావ్. సడన్‌గా మూగదానివి అయిపోయావ్ ఏమిటి. నేనంటే సిగ్గా? లేక భయమా? నేనంటే ఇష్టంలేదా? చెప్పు స్వాతీ ప్లీజ్! ... టెల్ మి. నువ్వంటే చిన్నప్పటినుంచి నాలో తెలీకుండానే ప్రేమ పెరిగింది. నా హృదయంలో ఊహ తెలిసినప్పట్నుంచి నీ రూపాన్నే ఆరాధిస్తూ వచ్చాను. యిక ఈ మూగప్రేమ ఎంతకాలం ఈ గుండెల్లో దాచుకోను?" జాలిగా అమాయకంగా అడిగాడు.

తను అతని అర్ధాంగి అయితే జీవితంలో ఇంకేమి అక్కర్లేదు అన్నట్లు ఉన్నాయి అతని చూపులు. ఇంత పిచ్చిగా తనను ప్రేమిస్తున్న ఫణికి భార్యనయితే జీవితమంతా అతని ఆరాధనలో నిశ్చింతంగా గడిచిపోతే? ఠుళ్ళిపడింది వద్దు. వద్దు. తను చదివిన నవల్లోని రేవతి పాత్ర సరిగ్గా ఇలాంటిదే. బావ ప్రేమలో పడి తండ్రి వద్దంటున్నా వినకుండా అతడ్ని పెళ్ళాడి జీవితం నరకం చేసుకుంది. తండ్రి ఆమె భవిష్యత్ నందనవనంగా చెయ్యాలని కలలు కన్నాడు. అవన్నీ కల్లలు అయిపోగా కూతురి నరకంలాంటి జీవితం చూడలేక గుండె ఆగి మరణిస్తాడు. మనసు పడి మనువాడిన బావ తండ్రి గుణాలు పుణికి పుచ్చుకుని రేవతిని నానా హింసలు పెడుతుంటే చివరకు ప్రాణత్యాగం చేసుకుంటుంది.

అది నవల కాబట్టి సరిపోయింది. నిజ జీవితంలో అలా ఐతే తను ఆత్మహత్య చేసుకోగలదా? అచ్చం ఫణి తాతయ్య పోలిక. అదే ముఖం. అవే కళ్ళు. వద్దు నేను ఫణిని చేసుకోను. నాపై ఎన్నో ఆశలు పెట్టుకుని నన్ను గొప్పగా వూహించుకుంటున్న

నాన్న ఆశలు తుంచలేను. చెప్పేస్తాను. ఫణి నన్ను చేసుకోలేను అని. తాతయ్య బ్రతికినన్నాళ్ళు అమ్మమ్మకి రోజూ ఏడుపే. అమ్మమ్మ ఏడుస్తూ అమ్మకి, నాన్నకి తన గోడంతా చెప్పుకుంటుంటే తను భయంతో వణికిపోయేది. ఏ ఆడదానికి అంత ఘోరమైన జీవితం వద్దు భగవంతుడా అనిపించేది.

తాతయ్య కూడా మొదట్లో అమ్మమ్మను ప్రేమగా చూసుకునేవాడు. తర్వాత మారిపోయాడు. అలాగే ఫణికూడా ఉంటే? అమ్మా నాన్న చూడగలరా? చూస్తూ చూస్తూ నిండు ప్రాణాన్ని బలి చేసుకోగలదా తను ... నో ... నాకెంతో ఫ్యూచర్ ఉంది. మంచి భర్త, సంసారం, మూడు పువ్వులు ఆరు కాయలుగా, అణుకువగా మంచి ఇల్లాలుగా పేరు తెచ్చుకోవాలి. అంతేకానీ భర్త పోరు పడలేక ఆత్మహత్య చేసుకొనే భార్యలాగ కాదు. ధృఢంగా, నిశ్చలంగా, నిర్భయంగా ఫణి వంక చూస్తూ

"సారీ మామయ్యా నన్ను క్షమించు. నేను ... నేను నిన్ను పెళ్ళి చేసుకోలేను. నన్ను దయచేసి వివరాలేమీ అడగొద్దు. నువ్వు వేరే మంచిపిల్లను చూసి చేసుకో. నన్ను ... నన్ను ... ఈ దుర్మార్గురాలిని మర్చిపో. మన్నించు. నాకు తెలీకుండా నీలో ఆశలు పెంచి ఉంటే క్షమించు." ఉబికి వస్తున్న కన్నీళ్ళు ఆపుకుంటూ గబగబా మేడ దిగిపోయింది.

ఒక్కసారిగా షాక్ తిన్నట్లు అయిపోయాడు ఫణి. అతడికి భూమి, ఆకాశం ఏకమైనట్లు, లోకం అంతా గాఢాంధకారం అలుముకున్నట్లు నెత్తిన పిడుగులు పడుతున్న అనుభూతితో తల రెండు చేతుల్లో పట్టుకుని కూర్చున్న ఫణి తను కూర్చున్న కుర్చీ కూడా భూమిలోకి కూరుకుపోతున్నట్లయి చటుక్కున లేచి పిట్టగోడ ఆసరాతో నిలబడ్డాడు. తను విన్నది నిజమా? ఇప్పుడు స్వాతి ఏం చెప్పింది. ఈ పెళ్ళి ఇష్టం లేదా? ఇన్నాళ్ళు స్వాతి తనదేనన్న భ్రమతో ఎంత మోసపోయాడు. ఛీ ... తప్పంతా తనదే. స్వాతిని సూటిగా ఏనాడు అడగకపోవటం తనదే పొరపాటు. కలలో కూడా స్వాతి నిరాదరణ ఎరుగని ఫణి అయిదు నిమిషాల్లో పది లంకణాలు చేసినవాడిలా ఉన్నాడు. ఆ క్షణంలో అతడికి రక్త ప్రసరణ ఆగిపోయి ప్రాణం పోతే బాగుండు ననిపించింది. కరువుతీరా ఏడవలేని తన బలహీనతకు తన మీద తనకే జాలేసింది.

క్రిందకు వచ్చి బాగ్ సర్దుకుంటున్న తమ్ముడ్ని చూసి విషయం గ్రహించింది వరలక్ష్మి. ఏమనాలో తెలియక కొయ్యబొమ్మలా నిలబడిపోయింది. స్వాతి గది తలుపులు జార్లేసి ఉన్నాయి. లోపల లైటు వెలుగుతోంది. బహుశా ఏ నవలో చదువుకుంటోంది కాబోలు. వరలక్ష్మి మనసు సిగ్గుతో అవమానంతో చితికిపోయింది. గబగబా ఫణి దగ్గరకు వెళ్ళి

"ఏమిట్రా బట్టలు ఎందుకు సర్దుకుంటున్నావ్". గాభరాగా ప్రశ్నించింది. ఆవిడ కళ్ళు వర్షించడానికి సిద్ధంగా ఉన్నాయ్.

"నేను వచ్చిన పని అయిపోయిందక్కా. బహుశా నారాక ఇదే ఆఖరిసారి కావచ్చు. ఇంకేమీ చెప్పలేక పోతున్నందుకు క్షమించు."

తలొంచుకొని అతి కష్టంగా అంటున్న తమ్ముడికేసి చూస్తే ఆవిడ ప్రాణంవిలవిల్లాడింది. ఆమెలో సోదర ప్రేమ ఒక్కసారిగా వెల్లువలా పొంగింది. "ఒరే ఫణి ఎందుకురా నన్ను అంత చిత్రహింస పెడతావ్, నాకు అంతా తెలిసింది. నాలుగు రోజులు ఆగు. ఈలోగా స్వాతి మనసు మారుతుంది. అదింకా చిన్నపిల్ల. తెలివితేటలు లేవు. నా మాట విను. స్వాతిని ఒప్పించే పూచీ నాది." ఏడుస్తూ అంది.

"హు ... అవునక్కా స్వాతి చిన్నపిల్లే. అస్సలు ఏం తెలీదు. ఎదుటి వారి మనసును మాటలతో చిత్రవధ చెయ్యడం తప్ప ఇంకేం తెలియదు. ఇంకేమిటి అన్నావ్? తెలివితేటలు లేవని కదూ! అందుకే గ్రాడ్యుయేట్ అయింది. తన జీవితాన్ని స్వతంత్ర్యంగా నిర్ణయించుకోగలిగింది. ఇంకా ఏమిటి అన్నావ్? నాల్గు రోజు లాగితే స్వాతిని చెప్పిస్తావా? ఎంత పిచ్చి దానివక్కా? స్వాతికి అసలే నేనంటే ఇష్టంలేదు. 'నువ్వు మాత్రం ఏం చేయగలవు. నా అదృష్టం యింతవరకే రాసిపెట్టి ఉంది. అయినా సిఫార్స్ చేసి ఈ పెళ్ళి అంత బలవంతంగా జరిపించడం ఎందుకులే అక్కా? నన్ను పోనియ్. బావగారి ఉద్దేశ్యం కూడా నాకు ఇందాక అర్థం అయ్యింది. నాకు స్వాతినివ్వడం లేదని నేను రాగానే నన్ను పిలిచిన పిలుపులోనే అర్థం చేసుకున్నానక్కా. నేనంత తెలివి హీనుడ్ని కాను. ఆ తండ్రీ కూతుళ్ళ భావాలు అర్థం చేసుకోకపోవటానికి. కాకపోతే ఈ పిచ్చి మనసును అదుపులో పెట్టుకోలేక, మనసులో పీకుతున్న ఆశ చంపుకోలేక స్వాతిని అడిగి లేదనిపించుకున్నాను. నువ్వేం బాధపడకక్కా. చిన్నప్పట్నుంచి నన్ను నీ దగ్గరే ఉంచుకోవాలని కలలు కన్నావ్ కదూ! నీ కలలు నెరవేర్చలేకపోయిన దౌర్భాగ్యుడ్ని క్షమించక్కా". కళ్ళలోంచి కారుతున్న కన్నీళ్ళు తుడుచుకోకుండానే, అక్కా పిలుస్తున్నా వినిపించుకోకుండానే బాగ్ భుజానికి తగిలించుకుని వడివడిగా చీకట్లో కలిసిపోయాడు ఫణీంద్ర.

వెక్కి వెక్కి ఏడుస్తూ సోఫాలో కూలబడింది వరలక్ష్మి. ఇంక వాడు చచ్చినా తిరిగి రాడు. వాడి పట్టుదల, అభిమానం చిన్నపట్నుంచి తను ఎరిగింది కదూ. దౌర్భాగ్యురాలిని నేనే వాడికి ఆశలు కల్పించాను. భగవంతుడా! నేనేం పాపం చేశానని నాకీ శిక్ష విధించావ్. ఉన్న ఒక్కగానొక్క తమ్ముడు, అక్కయ్యకు ఏ ప్రమాదం జరిగినా భరించలేని వెర్రి వెధవ. అక్కయ్య మీద ఈగ వాలినా భరించలేని తమ్ముడు ఇంక నాకు లేడు. ఈ కొంపలో నేను చచ్చిపోయినా సరే ఇంక అడుగుపెట్టడు వాడు.

తన గదిలో కూర్చుని అప్పటి వరకూ జరిగినదంతా వింటూ వచ్చే దుఃఖాన్ని ఆపుకుంటూ నానా ప్రయాసపడుతోంది స్వాతి. "నా కసలు ఒకే మామయ్యను ఎందుకిచ్చావ్? దేవుడా!పోనీ మామయ్యనిచ్చినా అతన్ని ఇంత అమాయకంగా, మంచివాడుగా ఎందుకు పుట్టించావ్. నాకు ... నాకు ... మామయ్యను ప్రేమించే హృదయం ఎందుకు ఇవ్వలేదు. భగవంతుడా! మామయ్య ... యింత మంచి మనస్సున్న మామయ్యకు అన్యాయం చేయకు. అతడి జీవితం మరొకరితో బాగుపడేలా చెయ్యి స్వామీ". మనసులోనే దేముడ్ని ప్రార్థించింది. ఇంకా తన గదిలోకి వస్తాడని, 'ఎందుకు నేనంటే ఇష్టంలేదు' అని నిలదీస్తాడని, కోపంతో శపిస్తాడని అనుకున్న స్వాతి మనసు తేలిగ్గా నిట్టూర్చింది. క్షణంలో తన ప్రాబ్లమ్ సాల్వ్ అయ్యేసరికి ఒక్క

క్షణం రిలీఫ్‌గా ఫీలయ్యింది. కానీ మరుక్షణంలోనే ఏదో తెలీని ఆవేశంతో, బాధతో గుండెల్లో మంట రగిలి తనకు తెలీకుండానే మంచం మీద పడి పిచ్చిగా, కరువుతీరా వెక్కి వెక్కి ఏడ్చి సొమ్మసిల్లి పడిపోయింది.

*　　　*　　　*

కాలం ఎవరి కోసం ఆగదు. గిర్రున నాలుగు సంవత్సరాలు కాలప్రవాహంలో తిరిగిపోయాయి. ఫణి పెళ్ళికోసం కలవరించిన ఫణి తల్లి కోరిక తీరకుండానే కాలం చేసింది. స్వాతిని గొప్ప బిజినెస్ మాగ్నెట్‌కిచ్చి పెళ్ళి చేశారు గోపాలరావ్. ఫణి భోపాల్ వెళ్ళిపోయాడు. ఆనందంగా, ప్రశాంతంగా సాగిపోతున్న స్వాతి జీవన వీణపై రాను రాను నెమ్మదిగా అపశ్రుతులు పలుకసాగాయి. సుధాకర్‌కి తాగుడు అలవాటు ఉందని తెలిసిన మొదటి రోజు తండ్రితో , చెప్పి బావురుమంది స్వాతి. "ఫరవాలేదమ్మా అతడు పెద్ద పొజిషన్‌లో ఉన్నవాడు కంపెనీ కోసం తాగుతాడు. అది అలవాటుగా మారకుండా చూసుకో" అని ఓదార్చాడు.

అతను క్లబ్బుల్లో పేకాట, రేసులకి వెళ్తాడని తెల్సిన రోజు గుండె బ్రద్దలు అయ్యేలా ఏడ్చింది. 'భగవంతుడా నేను ఏది వద్దనుకుని ఫణిని కాలదన్నుకున్నానో అదే నా పాలిట శాపమై నన్ను వెంటాడుతోంది. సుధాకర్‌కి గాళ్ ఫ్రెండ్స్ కూడా ఉన్నారని తెలిసేసరికి ఆమె గుండె బండబారిపోయింది. యిక ఏడవటానికి ఆమె కళ్ళలో నీరుకూడా ఇంకిపోయింది. తనను గురించి బంగారు కలలు కన్న తండ్రి ఆ కలలు నిజం కాకుండానే సడన్‌గా ఆఫీసులోనే గుండె ఆగి మరణించినపుడు కుమిలి కుమిలి ఏడ్చింది. ఆ రోజు ఎంత దయనీయంగా అడిగాడు ఫణి తనను చేసుకొమ్మని తను నిర్దాక్షిణ్యంగా ఫణిలాంటి మంచివాడ్ని ఎట్లా కాలదన్నుకుంది. తనకి శాస్తి జరగాల్సిందే ... తనీ నరకం అనుభవించాల్సిందే. తన జీవితాన్ని చేతులారా నరకం చేసుకుంది తనే. ఈ శిక్షతో తను చస్తూ, బ్రతుకుతూ జీవచ్ఛవంలా బ్రతుకంతా ఏడవాలి కేవలం పుస్తకాల భ్రమతో, నవలలోని పాత్రతో తనను పోల్చుకుని, తనను పిచ్చిగా ఆరాధించిన మామయ్యను, పువ్వుల్లో పెట్టి పూజించ వచ్చిన వ్యక్తిని కాలరాసింది. యిది ... యిది ... ఫణి తనకిచ్చిన భయంకరమైన శాపం.

తను అతనికి చేసిన ద్రోహానికి తగిన ప్రాయశ్చిత్తం. ఫణీ నువ్వు ఆ రోజు మౌనంగా, మరలిపోయావే కానీ, నన్ను నీ యిష్టం వచ్చినట్లు తిట్టి శాపనార్థాలు పెట్టి, ఆఖరికి బలవంతంగానైనా నీ దాన్నిగా ఎందుకు చేసుకోలేకపోయావ్? అప్పుడు నాకీ శాపం తగిలేదా? నా జీవితం ఇలా అయ్యేదా? అమ్మా నీ తమ్ముడి కోసమే కదమ్మా నన్ను కన్నావ్. అయితే బలవంతంగా నా నోరు నొక్కేసి మీ తమ్ముడికే నన్ను పెళ్ళి చేయలేకపోయావా? నన్ను

మర మనుషుల రెస్టారెంట్

పూర్తిగా మరమనుషుల చేత నిర్వహింపబడే రెస్టారెంట్ ఈ సంవత్సరాంతంలోగాని, వచ్చే సంవత్సరం ఆరంభంలోగాని న్యూయార్క్‌లో ప్రారంభం కానున్నది.

'మాడ్యులర్ రోబట్' ను విజయవంతంగా ప్రదర్శించిన తరువాత హ్యాస్ ఇంటర్నేషనల్ సంస్థ దీని నిర్మాణాన్ని తలపెట్టింది. ఈ సంస్థ ప్రధాన కార్యాలయం మేరీలాండులో ఉన్నది.

ఈ రెస్టారెంట్‌లో మనుషుల వలె తలలు, చేతులు గల మరమనుషులు ఉంటారు. ఈ మరమనుషులే ప్రజలనుండి ఆర్డర్లను స్వీకరించి, వండి, వడ్డించి, డబ్బులు తీసుకుని, చిల్లర ఇచ్చి చిరునవ్వుతో ధన్యవాదాలు తెలుపుతారు!

పూర్తిగా యాంత్రికమైన ఈ కొత్త తరహా రెస్టారెంట్ వేలాదిమందిని ఆకట్టుకోగలదని దాని యజమానులు ఆశిస్తున్నారు.

కంచికి చేరిన కథ

పల్లెత్తు మాట అనకుండా గారంగా పెంచావ్. వయసు వచ్చాక స్నేహితురాలిలా ఆదరించావ్. అటువంటిది నీ గుండెల్లో తీరని మంట రగిలించాను. ఒక్కగానొక్క కూతురి జీవితం ఇలా అయిందని ఏడుస్తున్నావా అమ్మా? నా బ్రతుకు నేనే ఇలా చేసుకున్నాను. నా మీద నాకే జాలి, నా మీద నాకే అసహ్యం కలుగుతున్నాయమ్మా.

పాపం నాన్న మాత్రం ఏం చేస్తాడు? కూతురుని ఎంత గొప్ప వాడికిస్తే అంత గొప్పగా సుఖపడుతుందని వెదికి వేసారిపెద్ద బిజినెస్‌వాడిని కొనుక్కొచ్చి నాకిచ్చారు. నా తలరాత ఇలా బద్దలు అవుతుందని నాన్న మాత్రం అనుకున్నారా? ఈ లోకంలో ఉండి ఈ బాధలు చూడకుండా హాయిగా నాన్న వెళ్ళిపోయారు కదూ? 'ఫణీ వచ్చే జన్మ అంటూ ఉంటే నీ భార్యగా జీవించే అదృష్టాన్ని ప్రసాదించు. ఈ జన్మకు ఈ నిర్భాగ్యురాలిని మన్నించు. ఫణీ నీకు చేసిన అన్యాయానికి ఆ దేవుడే నాకి శిక్ష విధించాడు. వచ్చే జన్మలో నీ పాదాలన్ను పూజించే దాసిగానైనా నన్ను ... నన్ను ఉండనిస్తావా? ఫణీ ... మామయ్యా ... ఒక్కసారి కనిపించు. మనసారా నిన్ను క్షమించమని అడగాలి. నా కనీళ్ళతో నీ పాదాలు కడగాలి. నిజంగానే నిన్ను ప్రేమించిన నా మనసును చంపుకుని కేవలం నవలలో పాత్ర నూహించుకుని నిన్ను కాలదన్నాను. అందుకే మామయ్యా! నువ్వంటే నా ప్రాణం అని నిన్ను మనస్ఫూర్తిగా ప్రేమించానని చెప్పాలి. ఎట్లా ... నిన్నెక్కడ కల్సుకోను ఈ నిర్భాగ్యురాలిని క్షమించి ఒక్కసారి కనపడవూ? ఫణీ ... ఫణీ ... మామయ్యా ...

వెర్రి కేకలు పెడుతూ వెక్కి వెక్కి ఏడుస్తున్న స్వాతి ఒక్కసారిగా త్రుళ్ళిపడి ఈ లోకంలోకొచ్చింది.

"ఏమిటి స్వాతీ. ఏమిటలా అరుస్తున్నావ్? కలగన్నావా? ఆమె తలను రెండు చేతుల్లో పట్టుకుని అడుగుతున్న ఫణి వంక నిశ్చలంగా చూసి కళ్ళు గట్టిగా నలుపుకుని.

"మామయ్యా నువ్వు వెళ్ళిపోలేదా, నేను ... నేను ... నాకు పెళ్ళికాలేదా? నాన్న ఏరి" వెర్రిగా అడుగుతూ మెడ తడుముకుంది. "మామయ్యా నన్ను వదిలి వెళ్ళొద్దు. నేనొక ఫూల్‌ని మామయ్యా ... నేను నిన్ను తప్పకుండా పెళ్ళి చేసుకుంటాను. నన్ను వదిలి నువ్వెక్కడికి పోవద్దు ప్లీజ్ మామయ్యా". పిచ్చిదానిలా ఏడుస్తూ ఫణి గుండెల్లో తల దాచుకుంది స్వాతి.

"పిచ్చి స్వాతీ, నువ్వు వద్దన్నంత మాత్రాన నిన్ను వదులుతాననుకున్నావా? చిన్నప్పటి నుంచి ఈ గుండెల్లో దాచుకున్న ఈ ప్రేమను ఎలా మర్చిపోతాను. నేను బస్టాండుకు వెళ్ళేసరికి ఆఖరి బస్సు మిస్సయ్యాను. నీకు నేనంటే ఎందుకిష్టంలేదో? వివరాలు అడగొద్దు అన్నావ్. అందుకే తెలుసుకోవాలని. అదికాక మా అమ్మ ఇంటి కోడలుకు అని దాచుకున్న నగలు పెళ్ళిలో పాతవి చెరిపించి నీ ఇష్టం వచ్చిన రీతిలో చేయించుకోమంది. నన్ను చేసుకోకపోయినా ఇక నాకు భార్య అంటూ ఈ జన్మకు లేదని, నిన్ను మరిచి వేరొకరిని చేసుకోవడం ఈ జన్మకు వీలుకాదని చెప్పి ఆ నగలు నీకే యిచ్చి వెళ్దామని వెనక్కు వచ్చాను. నా అదృష్టం వల్ల బస్సు మిస్సయ్యాను. కానీ జీవితంలో అతి ముఖ్యమైన నిన్ను మాత్రం మిస్సవలేదు. మనిద్దకి భగవంతుడు ఎప్పుడో రాసి పెట్టాడు. నీ మనసే నన్ను వెనక్కు లాక్కు వచ్చింది. ఇంక నీకేం భయంలేదు. అమ్మ కోరిక ప్రకారం ఈ నెల్లోనే నిన్ను నా దాన్ని చేసుకుంటాను."

హుషారుగా చెప్పుకుపోతున్న ఫణి వంక చూస్తూ తన్ను తాను గిల్లి చూసుకుంది. "మామయ్యా ఇది మాత్రం కల కాదు కదా?" అమాయకంగా అడిగిన స్వాతిని చటుక్కున దగ్గరకు లాక్కుని నుదుటిపై చిన్నగా ముద్దుపెట్టాడు ఫణి.

వదిలితే ఈ నిజం కలలా ఎక్కడ కరిగిపోతుందోనని గట్టిగా పెనవేసుకుపోయింది ఫణి.

ఇదంతా విని ఆనందంగా లోపలకు రాబోయిన వరలక్ష్మి ముసి ముసిగా నవ్వుకుంటూ ఇవతలకు వచ్చేసింది. ఆమె మనసు దూది పింజెలా గాల్లో ప్రయాణం చేస్తోంది. హాయిగా నిట్టూర్చి తన గదిలోకి వెళ్ళిపోయింది. ముహూర్తాలు ఎప్పుడు పెట్టించాలా అని ఆలోచిస్తోంది ఆవిడ. □

హైదరాబాద్ నోట్‌బుక్

డాక్టర్ నిర్మల్‌కు మరొక అవార్డు :–

అధికార భాషా కమిషన్ అధ్యక్షుడు డాక్టర్ సి. నారాయణరెడ్డి రచించిన "విశ్వంభర" కావ్యాన్ని ఉస్మానియా విశ్వవిద్యాలయం హిందీ శాఖ అధ్యక్షులు ప్రొఫెసర్ డాక్టర్ భీమ్‌సేన్ నిర్మల్ హిందీకి అనువదించారు. ఈ అనువాదానికి భారత ప్రభుత్వం హిందీతర భాషాభాషి హిందీ రచయితలకిచ్చే పురస్కారం 2500 రూపాయలు, ఒక ప్రశంసా పత్రం ఇటీవల అందజేసింది. డాక్టర్ నిర్మల్‌కు ఇలాటి పురస్కారాలు ఇదివరకే చాల లభించాయి. ఈయన తెలుగు సాహిత్య సౌరభాలను హిందీ వారికి దాదాపు 50 పుస్తకాలు అనువదించి, రచించి అందించారు. వాటిలో రంగనాథ రామాయణ, పోతన భాగవతాల అనువాదం ఉద్గ్రంథాలు.

ప్రస్తుతం ఈయన హైదరాబాద్ స్వాతంత్ర్య చరిత్రను హిందీకి అనువదిస్తున్నారు.

అచ్యుత గీతములు ఆవిష్కరణ :–

శ్రీ వేంకటపార్వతీశ్వర కవుల శతజయంతి సందర్భంగా వారిలో ఒకరైన శ్రీ ఓలేటి పార్వతీశంగారి కుమారులు శ్రీ ఓలేటి అచ్యుత రామచంద్రమూర్తి రచించిన భగవద్గీత – అచ్యుత గీతములు అనె గ్రంథాన్ని వికలాంగ శాఖ డైరెక్టర్ శ్రీ ఎన్. వి. గోపాలశాస్త్రి జులై 15 వ తేదిన శ్రీకృష్ణదేవరాయాంధ్ర భాషా నిలయంలో ఆవిష్కరించారు. అధ్యక్షత వహించిన డాక్టర్ బాలాంత్రపు రజనీకాంతరావు, డాక్టర్ అక్కిరాజు రమాపతిరావు, శ్రీ అక్కిరాజు సుందరరామకృష్ణ అచ్యుత గీతాలను ప్రశంసించారు. వేంకట పార్వతీశ్వర కవులలో ఒకరైన శ్రీ ఓలేటి పార్వతీశంగారి కుమారుడు శ్రీ అచ్యుతరామచంద్రమూర్తి కృత్యావిష్కరణకు ఆ జంటకవులలో ఒకరైన శ్రీ బాలాంత్రపు వేంకటరావు గారి కుమారుడైన తాను అధ్యక్షత వహించడం అదృష్ట విశేషమని డాక్టర్ రజనీకాంతరావు చమత్కరించారు. శ్రీ అచ్యుతరామచంద్రమూర్తి కుమార్తె శ్రీమతి చాగంటి సీతాలక్ష్మి ప్రసంగిస్తూ తాను తండ్రిగారు పద్యాలను ఎలా చెకిలీ పెట్టారో వివరించారు. అమలాపురం కామాక్షీ పీఠం పక్షాన శ్రీ బెహరా వారు కృతికర్తను నూతన వస్త్రాలతో సన్మానించారు. సభ ప్రారంభంలో భాషా నిలయం గౌరవ కార్యదర్శి శ్రీ ఎం. ఎల్. నరసింహారావు స్వాగతం పలుకగా, శ్రీ అక్కిరాజు వెంకట జనార్దనరావు చివరన ధన్యవాదాలు చెప్పారు.

పోతుకూచికి ఘన సన్మానం :–

ప్రముఖ సాహిత్యవేత్త, న్యాయవాది విశ్వరచనాది వివిధ పత్రికల సంపాదకుడు అయిన శ్రీ పోతుకూచి సాంబశివరావు సెన్సార్ సభ్యుడుగా నియమితులయినందుకు, ఆయనను అభినందించడానికి వివిధ సంస్థలు ఇటీవల శ్రీకృష్ణదేవరాయాంధ్ర భాషా నిలయంలో ఏర్పాటు చేసిన సభకు ముఖ్య అతిథిగా వచ్చిన రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శి శ్రీ కె. ఎస్. ఆర్. మూర్తి ప్రసంగిస్తూ, తన కొసం ఏమీ అడగకుండా ప్రజాసేవలో నిమగ్నులైన వారు పోతుకూచి ఒక్కరేనన్నారు. సాహిత్య ప్రజారంగాలలో పోతుకూచి విశిష్ట సెవ చెశారని, తెలుగు చలన చిత్రాలను ఉన్నత స్థాయిలో సెన్సార్ చేయవలసిన అవసరం ఎంతో ఉందని అధ్యక్షత వహించిన శ్రీ కె వి. భాస్కరరావు అన్నారు. పోతుకూచి ప్రఖ్యాత రచయితె కాక, ప్రముఖ న్యాయవాది అని రాష్ట్ర బార్ కౌన్సిల్ చెయిర్మన్ ప్రశంసించారు. ప్రముఖ కవి శ్రీ ఎల్లోరా ప్రసంగిస్తూ, పోతుకూచి యువ రచయితలను ప్రోత్సహించిన ఉదారుడని, ఆయన సక్రమంగా చలన చిత్రాలను సెన్సార్ చెయగలరని ఆశిస్తున్నానని అన్నారు పిదప శ్రీ తుంగతుర్తి విశ్వనాథశాస్త్రి పది సంస్థల ప్రతినిధులతో పోతుకూచికి పూలమాలలు వెశారు. శ్రీ కె. ఎస్ ఆర్. మూర్తి పోతుకూచిని నూతన వస్త్రాలతో సన్మానించారు. భాషా నిలయం కార్యదర్శి శ్రీ ఎం ఎల్. నరసింహారావు పోతుకూచికి మెమెంటో బహూకరించారు. శ్రీ అక్కిరాజు వెంకట జనార్దనరావు వందన సమర్పణ చెశారు.



ఇటీవల విజయవాడలో నటరాజ్ ఆర్ట్స్ అకాడెమి ఆధ్వర్యంలో జరిగిన కూచిపూడి, భరత నాట్య ప్రదర్శనలో పాల్గొన్న కుమారి వసుమర్తి జ్యోతిర్మయి. ఈ ప్రదర్శనకు దక్షిణ మధ్య రైల్వే డివిజినల్ మానేజర్ శ్రీ ఎం. రాజారావు ముఖ్య అతిథిగా విచ్చేశారు.

గీత మేఘదూత పఠనం :–

కేంద్ర రోదసి పరిశోధన సంస్థలో అసిస్టెంట్ డైరెక్టర్‌గా వున్న డాక్టర్ మహీధర నళినిమోహన్ జూలై 12 న శ్రీకృష్ణదేవరాయాంధ్ర భాషా నిలయంలో విద్వాంసుల గోష్ఠిలో తాము ఇటీవల రచించి, ఇంకా ముద్రణ పొందని గీతమేఘదూతం నుంచి మనోజ్ఞ ఘట్టాలు వినిపించారు. అధ్యక్షత వహించిన డాక్టర్ అక్కిరాజు రమాపతిరావు డాక్టర్ నళినిమోహన్‌ను పరిచయం చెస్తూ ఆయన రచనా విశిష్టతను వివరించారు. శ్రీ తిరుమల రామచంద్ర డాక్టర్ నళినిమోహన్‌కు శుభాకాంక్షలు అందచెశారు భాషా నిలయం కార్యదర్శి శ్రీ ఎం. ఎల్ నరసింహారావు కృతజ్ఞతలు తెలిపారు.

ఉపశ్రుతి :–

ఏం సార్? మీరు రోడ్ రవాణా శాఖను అంతగా విమర్శిస్తారె, మనం ముందుకు పోవాలని కోరె వారు వారి కన్నా మరొకరు ఎవరండి? – అని ప్రశ్నించారు నన్నొకరు. ఎలాగా? – అనడిగాను. ఎలాగేమిటి? మీరు బస్సెక్కండి. ముందుకు పోండి సార్, ఆగే బడో సాబ్, వెళ్లవయ్యా ముందుకు? –అని బస్సు కండక్టర్ నిరంతరం హెచ్చరిస్తుంటాడు గదా! – అన్నాడు ఆయన.

-తిరుమల రామచంద్ర

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Gandhinagar, Vijayawada-3, Editor : S. Radhakrishna, Phones : P. B. X. : 61247, 61248 & 75667.



SREE LAKSHMI ADS

Regd. No. H/VJ-41 ANDHRA SACHITRA VARA PATRIKA
16-22, ఆగస్టు, '85